Lalithaa లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ • విజయనగరం
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం
గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి
సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి |
చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్
ఆంధ్రప్రదేశ్ • తెలంగాణ • తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



శ్రావణం మెగా ఆఫర్
బంగారు నగలు
ఇప్పటికే ఉన్న తక్కువ తరుగులో (V.A.) ఇంకా 1% తగ్గింపు
వజ్రాభరణాలు
క్యారెట్‌కు ఇంకా రూ.5000 తగ్గింపు
Lalithaa లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్



విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 200 పేజీలు: 12 వెల: 8.00



# నమస్తే సుచిత్రా సర్కిల్!

55th SHOWROOM

ఈరోజు (18-8-2024) ఉ॥ 10.05 గం.లకు
లలిత జ్యువెలరీ వారి కొత్త షోరూం
బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం,
స్వాగతం.. సుస్వాగతం!

113, ఏ సర్కిల్, గ్రీన్ పార్క్ అవెన్యూ, సుచిత్రా రోడ్, హైదరాబాద్. Ph: 040 - 2703 5555 / 2784 5555, 8925848140 / 41.

షోరూంను ప్రారంభించువారు


శ్రీ. దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు,
ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి.


శ్రీ. ఈటెల రాజేందర్ గారు,
ఎంపీ, మల్కాజ్‌గిరి.


శ్రీ. కె పి వివేకానంద గౌడ్ గారు,
ఎమ్మెల్యే, కుద్బుల్లాపూర్.


శ్రీ. మైనంపల్లి హన్మంతరావు గారు,
మాజీ ఎమ్మెల్యే, మల్కాజ్‌గిరి.


శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు,
మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్.


శ్రీమతి చెరుకుపల్లి తారాచంద్రా రెడ్డి గారు,
132వ డివిజన్ కార్పొరేటర్, జీడిమెట్ల.

## శ్రావణం మెగా ఆఫర్

Extended till Aug 26
in all our showrooms

బంగారు నగలపై
ఇప్పటికే ఉన్న మా తక్కువ
తరుగులో (V.A.) ఇంకా
1% తగ్గింపు

వజ్రాభరణాలు
క్యారెట్‌కు ఇంకా
రూ.5000 తగ్గింపు
~~రూ.62000~~ రూ.57000

0.5% Extra Discount on UPI Payments




### బంగారు నగల కొనుగోలుదారులకు గమనిక!

బంగారు నగలు కొనుగోలు అనేది మరింత విలువైన కొనుగోలు. పక్కదారి పట్టించే ఆఫర్ల ద్వారా నగలు కొంటే అధిక తరుగు భారం మీపై పడుతుంది. నగలు కొనేముందు ఇతర షోరూంలలో ధరలు పోల్చకపోతే, న్యాయమైన ధర కన్నా అధిక డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. మా దగ్గర ఎస్టిమేట్ స్లిప్ మరియు మొబైల్‌లో ఫొటో తీసుకుని ధరలు పోల్చిచూడండి. మీరు కష్టపడి సంపాదించిన డబ్బుకు ఎక్కడ గరిష్ట విలువ దక్కుతుందో అక్కడే నగలు కొనండి.

### వజ్రాభరణాలు కొనుగోలుదారులకు గమనిక!

సరైన క్లారిటీ, కలర్ మరియు తగిన సర్టిఫికెట్ కలిగిన వజ్రాభరణం మార్కెట్‌లోనే అత్యంత తక్కువ ధరకు లభించేటప్పుడు, ఎందుకు ఎక్కువ ధర వెచ్చించి కొనాలి? ఉదాహరణకు చెప్పాలంటే, మీ లలితా జ్యువెల్లరిలో ఓ డైమెండ్ నెక్లెస్ కొంటే, తద్వారా మీరు ఆదా చేసిన డబ్బులతో డైమండ్ చెవిపోగులను ఉచితంగా కొనగలరు.




### ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!



**సోమాజిగూడ**
6-3-883, SBR సాక్,
రాజీవ్‌గాంధీ విగ్రహం
ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్.
ఫోన్: 040 - 6748 6677.


**కూకట్‌పల్లి**
2-22-298, PNR ఎంపైర్,
కళామందిర్ పక్కన,
KPHB మెట్రో స్టేషన్ సమీపం.
ఫోన్: 040 - 2384 2277.


**దిల్‌సుఖ్‌నగర్**
అర్చన కాంప్లెక్స్,
కమలా నగర్ రోడ్, మెట్రో పిల్లర్
1558 కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్.
ఫోన్: 040 29334505.


**చందానగర్**
2-132,
ఇన్ఫినిటి మాల్.
ఫోన్: 040 - 29343501
/ 7799775815.


**నిజామాబాద్**
ద్వారకా నగర్, గోపాల్‌బాగ్,
హైదరాబాద్ రోడ్.
ఫోన్: 08462-233555.

Lalithaa®
లలితా జ్యువెల్లరి
మార్ట్ లిమిటెడ్

# వజ్రాభరణాల వేడుక!



## క్యారెట్‌కు రూ.5000 తగ్గింపు

రూ.62000 రూ.57000

### మా ధరలతో చెక్ చేయండి!

వజ్రాభరణాలు కొనుగోలు చేసేటప్పుడు మరింత నిశితదృష్టి చాలా అవసరం. నాలుగు క్యారెట్ల బరువున్న వజ్రాభరణానికి క్యారెట్‌కు రూ.5000 ఎక్కువగా ఇచ్చినా మీరు దాదాపు రూ.20,000 అధికంగా చెల్లించాల్సి ఉంటుంది. బయట మార్కెట్‌లో రూ.75,000 మరియు రూ.85,000లకు విక్రయిస్తున్న వజ్రాభరణాలను లలితా జ్యువెల్లరిలో రూ.57,000లకే విక్రయిస్తున్నాం. అంతేకాకుండా వజ్రాలను 'క్యారెట్', బంగారాన్ని 'గ్రాముల్లో' లెక్కగట్టి ఇస్తున్నాం. బంగారానికి వజ్రం బరువు ధరను మోపితే మీరు వేలల్లో లేదా లక్షలల్లో నష్టపోవాల్సి వస్తుంది.

ఇతర షోరూం మాదిరిగా తరుగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

**నాణ్యత సర్టిఫికెట్**
షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

**కలర్ & క్లారిటి**
E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటి వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

**ఎక్స్ఛేంజ్ పాలసి**
వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

## FREE & FLEXI
### 11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!
బంగారం ధర పెరిగినా మీకే లాభం, తగ్గినా మీకే లాభం

**100% తరుగు లేదు**
అన్ని బంగారు నగలు, అన్‌కట్ వజ్రాభరణాలు మరియు వెండి వస్తువులకు వర్తిస్తుంది.

చిన్న వాయిదాలు:
రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000
రూ.10000 / రూ.15000 / రూ.20000 / రూ.25000

## JEWELLERY EXCHANGE PLAN
### అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్
ఖర్చు లేకుండా,
ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!

**100% V.A. లేదు!**

5వ నెల ఆఖరు నుంచి, కొనే నగను బట్టి, తరుగు (V.A.) లేకుండా నగలు కొనొచ్చు.
11 నెలల తర్వాత నగలు తీసుకొంటే ఏ బంగారు నగ అయినా కానీ, తరుగు ఛార్జీలు ఇవ్వాల్సిన పనిలేదు.
కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.
పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!








## 99%
## వెండి వస్తువులకు తరుగు లేదు!

Lalithaa®

www.lalithaajewellery.com

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

Customer Care 90 99 999 916 | BIS 916 హాల్‌మార్క్ లక్షలాది డిజైన్లు!

సుచిత్రా సర్కిల్: 113, ఏ సర్కిల్, గ్రీన్ పార్క్ అవెన్యూ, సుచిత్రా రోడ్. ఫోన్: 040 - 2703 5555 / 2784 5555, 8925848140 / 8925848141.
సోమాజిగూడ: SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040-6748 6677.
దిల్‌సుఖ్‌నగర్: అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్, 1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040-29334505.
కూకట్‌పల్లి: 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040-2384 2277 / 2200 / 2299.
చందానగర్: 2-132, ఇన్ఫినిటి మాల్. ఫోన్: 040 - 2934350 / 7799775815.

నిజామాబాద్- ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ • విజయనగరం • రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట
చిత్తూరు • అనకాపల్లి • సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం • తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక

18-8Pg3exHMNWJQEf.qxd:18-8Pg3exHMNWJQEf.qxd 1/1/02 6:41 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 200 పేజీలు: 12 వెల: 8.00

రాష్ట్రాభివృద్ధికి నిధులివ్వండి: సిఎం 4లో

సిద్దరామయ్యపై విచారణకు గవర్నర్ అనుమతి 4లో



శనివారం మంగళగిరి ఎయిమ్స్‌వద్ద క్యాండిల్ ర్యాలీ చేపట్టిన డాక్టర్లు

### కోల్‌కతా లేడీ డాక్టర్ హత్యాచార ఘటనకు నిరసన

# స్తంభించిన 'వైద్యం'

**దేశవ్యాప్తంగా నిలిచిన మెడికల్ సర్వీసులు**

**కమిటీ వేస్తున్నాం, సమ్మె విరమించాలన్న కేంద్రం**

**చికిత్సలు ఆగడంతో రోగులకు తీవ్ర ఇక్కట్లు**

**న్యూఢిల్లీ,ఆగస్టు 17:** కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటనపై భారతీయ వైద్యుల సంఘం ఇచ్చినపిలుపు మేరకు శనివారం 24 గంటల బంద్‌కు పిలుపుతో దేశంలో వైద్యసేవలన్నీ నిలిచిపోయాయి. ముఖ్యంగా ఔట్‌పేషెంట్ సేవలకు అంతరాయం కలిగింది. శనివారం ఉదయం ఆరు గంటలనుంచి ఆదివారం ఉదయం వరకు ఈ అత్యవసర సేవల నిలిపివేత కొనసాగిస్తామని వైద్యులు ప్రకటించడంతో రోగులకు తీరని ఇక్కట్లు కలిగాయి. అత్యవసర కేసులు సైతం వైద్యచికిత్సలు అందక రోగులు అల్లాడిపోయారు. భారతీయ వైద్యుల సంఘం ఇచ్చిన పిలుపు కావడంతో అన్ని రాష్ట్రాల్లోను ఆ సంఘం ఆధ్వర్యంలో ఒకరోజుసమ్మెలో వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా ఈ సమ్మె జరగడంతో రోగులకు వైద్యసేవలు అందక అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. విధినిర్వహణలో తమకు భద్రత >>4

# రాష్ట్రమంతా డాక్టర్ల ఆందోళన

### నిలిచిన వైద్య సేవలతో రోగులు సతమతం




ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనకు నిరసనగా శనివారం ఆందోళన చేస్తున్న వైద్యులు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** కోల్‌కత్తాలో వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటా వైద్యులు ఆందోళనలు కొనసాగుతున్నాయి.శనివారం ఆందోళనను తీవ్రతరం చేసారు.పలు జిల్లాల్లో 24గంటల పాటు అత్యవసర సేవలు తప్పించి వైద్యసేవలు నిర్వహించకూడదని వైద్యులు నిర్ణయించారు.నేడు రాష్ట్రమంతటా వైద్యులు విధులకు దూరంగా ఉన్నారు.వైద్యులు సేవలకు దూరంగా ఉన్నారు. దాంతో రోగులు ఇబ్బందులు పడ్డారు.విజయవాడ ఎన్టీఆర్ వైద్య,ఆరోగ్య విశ్వవిద్యాలయం బోధనాస్పత్రిలో జూనియర్ డాక్టర్లు విధులకు హాజరు కాలేదు.రాష్ట్రమంతటా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఏరియా ఆస్పత్రులు,జిల్లా ఆస్పత్రులు, జీజీహెచ్‌ల్లో వైద్యులు,జూనియర్ డాక్టర్లు విధులకు ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరుగంటల వరకు ఆందోళన కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు.వైద్యసేవలు నిలిచిపోవడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. విశాఖ, కాకినాడ, గుంటూరు. ఏలూరు, మచిలీపట్టణం, కర్నూలు, కడప, అనంతపురం,అమలాపురం వైద్యకళాశాల విద్యార్థులు ఘటనకు వైద్యురాలిపై అత్యాచారం,అనంతరం హత్య ఘటనలను వారు తీవ్రంగా ఖండించారు. వైద్యరంగంలో >>4

# చేయూత ఇవ్వండి

**నిధులు కేటాయించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు వినతి**

**పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయండి**

**వెనుకబడిన 8 జిల్లాలకు నిధులు కేటాయించండి**

**ప్రధానిని కోరిన సిఎం చంద్రబాబు**



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందించాలని భారత ప్రధాని నరేంద్రమోడీని సిఎం చంద్రబాబు నాయుడు అభ్యర్థించారు.రాష్ట్రాన్ని అన్ని విధాలుగా మీరు ఆదుకోవాలి, అందుకు అనుగుణంగా మాకు నిధులు కేటాయించండని ప్రధానిని సిఎం చంద్రబాబు కోరారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం చంద్రబాబునాయుడు శనివారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఏపీకి తాజా ఆర్థిక ప్రణాళికలో రాజధాని అమరావతితోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.15వేల కోట్లు నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించి, సత్కరించారు. జ్ఞాపికను అందించారు. ఆయనతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులు త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి >>4



శనివారం జూపార్క్‌లో మొక్క నాటుతున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

# ప్రతి పంచాయతీలో నర్సరీలు

**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**జూపార్క్‌కు టిటిడి యేటా రూ. 5 కోట్లు ఇచ్చేలా చేస్తా: స్పీకర్ అయ్యన్న పాత్రుడు**

**తిరుపతి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పచ్చదనాన్ని పెంపొందించాలని, దానికోసం రాష్ట్రంలో 14 వేల పంచాయితీలలో నర్సరీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రభుత్వానికి, రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు తెలిపారు. తిరుపతి పర్యటనలో భాగంగా శనివారం శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శన శాలను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా శాసన సభాపతికి జూ పార్క్ క్యూరేటర్ సెల్వం, ఆంధ్రప్రదేశ్ ఆర్అండ్‌బి సర్కిల్ అధికారిని యశోధ బాయ్, జిల్లా సిసిఎఫ్ నాగేశ్వర రావు, డిఎఫ్ఓ సతీష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి జూ పార్క్‌లో సందర్శించి మొక్కలు నాటారు. శాసన సభావతి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గత 24 ఏళ్ల తర్వాత తాను వెంకటేశ్వర జంతుప్రదర్శనశాల సందర్శించానని, సందర్శకులను ఆకర్షించడానికి కొత్త జంతువులను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్‌వి జూపార్కును అభివృద్ధి చేయడానికి టిటిడి నుంచి 5 కోట్ల రూపాయిలు ప్రతి ఎట మంజూరు చేసేలా తాను లేఖ రాస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసే నర్సరీలను డ్వాక్రా సంఘాల పరిరక్షణకు అప్పగించి, సంఘాల మహిళలకు ఆదాయం వచ్చేలా ప్రభుత్వం అవసరమైతే కొంత బడ్జెట్‌ను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పర్యావరణ హితం కోసం ప్రజలు నూతన ఆలోచనలు చేయడం హర్షించదగ్గ విషయమని, మిద్దెతోటల పెంపకంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతో చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా తీసుకొస్తామన్నారు. జగన్ ప్రతిపక్ష హోదా చట్ట పరిధిలో వ్యవహరిస్తామన్నారు. జగన్ అసెంబ్లీకి వచ్చి అవకాశం అడిగితే తప్పక కల్పిస్తానని స్పష్టం చేశారు.

శాసనసభలో కొత్తగా ఎన్నికైన 88 మంది శాసనసభ్యులు ఉన్నారని, వారందరికీ సభలో ఎలా మాట్లాడాలి ఏ అంశాలపై మాట్లాడాలి అనే విషయాలతో పాటు ఎలా ప్రవర్తించాలి అన్నదానిపై కూడా అవగాహన కల్పించడానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే సభ్యులు అనేక అంశాలపై ప్రస్తావించారని, ఒక్కో సభ్యునికి అసెంబ్లీలో మాట్లాడేందుకు గంట సమయమే కేటాయించాల్సిన అవసరం ఉన్నప్పటికీ రెండు గంటల పాటు మాట్లాడారని తెలిపారు. శాసన సభ్యులు తమ ప్రాంత ప్రజల సమస్యను తెలియజేయడానికి ఇది ఎంతో దోహదం చేస్తుందన్నారు. వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు కూడా శాసన సభ సమావేశాలకు వచ్చి ప్రజల సమస్యలను తెలియజేయడానికి ముందుకు వస్తే వారికి కూడా మాట్లాడేందుకు అవకాశం ఇస్తామని శాసన సభ స్పీకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జూ సిబ్బంది పాల్గొన్నారు.




# వైఎస్సార్సీకి ఆళ్లనాని రాజీనామా

**పార్టీ కార్యాలయం కూల్చివేతలో ఆరోపణలు అసత్యం: నాని**

**ఏలూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఏలూరు జిల్లా వైఎస్సార్సీ కీలక నాయకుడు ఆళ్ళ నాని పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసారు. గత వారంలో ఆయన ఏలూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్ష పదవికి ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.కేవలం వ్యక్తగత కారణాలు వల్ల తాను పార్టీ సభ్యత్వం కూడా వదులుతున్నానని ఆయన మీడియాతో చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు తాను వ్యక్తిగా ఎప్పుడు అందుబాటులో ఉంటానని స్పష్టంచేసారు. ఏలూరు పార్టీ కార్యాలయ భవనం కూల్చివేత విషయంపై తనపై వచ్చిన ఆరోపనలు కేవలం అపోహ మాత్రమేనని కొట్టివేసారు. పార్టీ కార్యాలయ విషయంలో స్తల యజమాని స్వాధీనం చేసుకోవడం వల్ల ఈ వ్యవహారంలో ఏలాంటి >>4

# ఉద్యోగ బదలీల మార్గదర్శకాలు జారీ

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.మొత్తం 12శాఖల్లో బదిలీలకు ఆమోదం తెలిపింది. ఆగస్టు19 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేదాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెవెన్యూ,పంచాయతీరాజ్, పురపాలక, గ్రామ వార్డు సచివాలయాలు, గనులు, పౌరసరఫరాలు అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఇంజినీరింగ్ ఉద్యోగులు,దేవాదాయ,అటవీ,రవాణా, పరిశ్రమలు, విద్యుత్తు,వాణిజ్యపన్నులు,స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలోని ఉద్యోగుల బదిలీలకు అనుమతిచ్చింది. మరో వైపు ఉపాధ్యాయులు, వైద్యారోగ్య సిబ్బంది బదిలీలకు దూరంగా ఉన్నారు. ప్రజా సంబంధిత సేవల్లో ఉండే శాఖల్లో మాత్రమే బదిలీలకు అనుమతించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.ఈ నెలాఖరులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్సైజ్ శాఖలో బదిలీలకు సెప్టెంబరు 5 నుంచి 15 వరకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అయిదేళ్లు దాటి ఒకే చోటే వున్న వారికి బదిలీ తప్పనిసరని సమాచారం! ఈ పర్యాయం సుదీర్ఘకాలం ఒకే చోట పనిచేసిన గుర్తింపు పొందినఉద్యోగుల సంఘాలనాయకులకు సిఫార్సులున్నా, బదలీ తప్పనిసరంటున్నారు.

# రాష్ట్రంలో మరో 7 ఎయిర్ పోర్టులు



శనివారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

**సిఎం చంద్రబాబుతో కలిసి విమాన రంగంపై సమీక్ష జరిపిన కేంద్ర మంత్రి**

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మరో ఏడు విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. దీంతో ఏపీలో మొత్తం 14 విమానాశ్రయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా శనివారం కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యాలయాన్ని సందర్శించారు. రాష్ట్రానికి చెందిన ఆ శాఖ కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు ఆహ్వానంపై అక్కడి వెళ్లిన ఆయనకు సాదారంగా స్వాగతం పలికారు.రాష్ట్రంలో అదనపు విమానాశ్రయాల ఏర్పాటు.అంతర్జాతీయ సర్వీసులు అందుబాటులోకి తీసుకుని రావడం వంటి అంశాలపై కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు, అధికారులతో కలిసి సమీక్షను నిర్వహించారు. ఎపిలో విమాన రంగం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుపై ప్రతిపాదనాలపై అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం ఈ సమీక్షాంశాలను కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు మీడియాకు వివరించారు. రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు భూమిని గుర్తిస్తే తమ శాఖ తరపున సహకారం అందిస్తామన్నారు. శ్రీకాకుళం, దగదర్తి, కుప్పం, నాగార్జునసాగర్‌లో >>4



శనివారం విజయనగరం జిల్లాలో భూముల వివరాలను తెలుసుకుంటున్న రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి సిసోడియా

# అమ్మకం ఎంత! కొన్నదెవరు?

**అసైన్డ్ భూముల లావాదేవీలపై సిసోడియా ఆరా**

**భోగాపురం ప్రాంతంలో రెవెన్యూ రికార్డుల తనిఖీ**

**ప్రజల నుంచి 80 వినతుల స్వీకరణ**

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్‌పి. సిసోడియా శనివారం ఉత్తరాంధ్రలో పర్యటించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన విశాఖతోపాటు విజయనగరం జిల్లాలో అధికారులతో కలిసి పర్యటించి భూముల రికార్డుల్లో తేడాలను గుర్తించామని, వాటిపై చర్యలకు దిగాలనే ఆదేశాలు జారీ చేశామని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్‌పి సిసోడియా చెప్పారు.భోగాపురం సమీపంలో ఉన్న 22 ఎ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను ఆయన పరిశీలించారు. విజయనగరం జిల్లాలోభోగాపురం మండలం కొత్త మరడపాలెం సమీపంలో ఉన్న 22ఎ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను ఆర్‌పి సిసోడియా పరిశీలించారు. ఎఫ్‌సిఒ అడంగల్ తదితర భూముల రికార్డుల వివరాలను ఆర్డీఒ సూర్యకళను అడిగి తెల్సుకున్నారు.

రైతులతో మాట్లాడి ఎవరు కోనుగోలుచేశారు? ఎంత భూమి కొనుగోలు చేశారు? అన్న అంశాలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భోగాపురం రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి పలు దస్త్రాల వివరాలను అడిగి వాటిని >>4

# అమరావతిలో జాతీయ న్యాయ వర్సిటీ ఏర్పాటు

**ముందుకొచ్చిన బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా** 4లో

18-8pg7exHMNWJQE.qxdo/p:18-8pg7exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1





శనివారం ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం చంద్రబాబు

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రహోంమంత్రి అమిత్‌షాను ఢిల్లీలో సిఎం చంద్రబాబు నాయుడు శనివారం రాత్రి కలుసుకున్నారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన చంద్రబాబు ప్రధాని నరేంద్రమోడీతో సహా వివిధ శాఖలకు చెందిన కేంద్రమంత్రులను కలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన హోంమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు. రాష్ట్ర సమస్యలపై సిఎం చంద్రబాబు అమిత్‌షాకు వివరించారు. కేంద్రం నుంచి పూర్తి స్థాయి సహకారం రాష్ట్రానికి అందే విధంగా సహకారం కావాలని అభ్యర్థించారు. సిఎం చంద్రబాబు ఈ సందర్భంగా అమిత్‌షాను ఘనంగా సత్కరించారు. ఒక జ్ఞాపికను అందజేసారు.

## అమ్మకం ఎంత! కొన్నదెవరు?

>> పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూముల రికార్డుల్లో తేడాను గుర్తించామని, వాటిని సరిచేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. భూముల రికార్డులను పరిశీలించడానికి, రైతులు,ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రోజుకో జిల్లా చొప్పున పర్యటిస్తున్నట్లు ఆర్పీ సిసోడియా తెలిపారు. దీనిలో భాగంగా విజయనగరం జిల్లాలో భోగాపురం మండలం పోలిపల్లి, బసవపాలెం గ్రామాలను సందర్శించామని, ఎపిసిక, పాత అంగల్, 22ఎ జాబితాలను పరిశీలించారు. పలు రికార్డుల్లో భూముల వర్గీకరణలో గుర్తించిన తేడాలను గుర్తించామని వాటిని సరిచేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. జిల్లాలో సుమారు 5,700 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేయడం జరిగిందని, దానిలో 191 ఎకరాలు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. నిబంధనల ప్రకారం ఫ్రీహోల్డ్ జరిగిందా?,రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగాయా? లేదా అన్నది కూడా పరిశీలన జరుగుతోందని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి సుమారు 80 వినతులను స్వీకరించామని,వాటన్నిటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని సిసోడియా తెలిపారు. అంతకు ముందు తహసీల్దార్ల సమీక్షలో మాట్లాడుతూ పేదలందరికీ ఇల్లు పథకం కింద కేటాయించిన భూముల వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో సమర్పించాలని సిసోడియా ఆదేశించారు. ఈ పథకం కింద మొత్తం ఎంత భూమి కేటాయించారు. అందులో ఎంత ప్రభుత్వ భూమి, ఎంత డి పట్టాభూమి, ఎంత భూమిని కొనుగోలుచేసారు. ఎంత డబ్బు పరిహారంగా ఎంత డబ్బు చెల్లించారు. ఇళ్లకోసం కేటాయించగా ఇంకా ఎంత భూమి మిగిలింది, లబ్ది దారుల అర్హత వివరాలతో సహా నిర్దేశిత ప్రొఫార్మాలో రెవెన్యూ సదస్సుల లోపల సమర్పించాలని సూచించారు. గత 5 ఏళ్లలో 22ఎకింద నోటిఫై చేసిన భూముల వివరాలను, వెబ్‌ల్యాండ్ మ్యుటేషన్ సేవల రిపోర్ట్‌లను మండల వారీగా పరిశీలించారు. రీ సర్వే అంశాలపై తహసీల్దార్లతో చర్చించారు.

## సిద్ధరామయ్యపై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి

**బెంగళూరు, ఆగస్టు 17:** ముడా భూముల కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను విచారించేందుకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ అనుమతించడంతో ఇపుడు కర్ణాటక రాజకీయాల్లో ప్రకంపనలు రేకెత్తాయి. ముగ్గురు కార్యకర్తలు దాఖలుచేసిన పిటిషన్లను పరిశీలించిన గవర్నర్ విచారణకు అనుమతించినట్లు రాజ్‌భవన్ కార్యాలయ వర్గాలు వివరాలు తెలిపాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, హైకమాండ్ వద్ద మంచి పట్టున్న కాంగ్రెస్‌నేతగా పేరున్న సిద్ధరామయ్యకు మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)నుండి భూమి కేటాయింపుల్లో అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. ప్రదీప్‌కుమార్, టిజె అబ్రహాం, స్నేహమయి కృష్ణలు దాఖలుచేసిన పిటిషన్ల ఆధారంగా సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతించారు. గవర్నర్ మార్గదర్శకాలను అనుసరించి అవినీతినిరోధక చట్టం 1988 సెక్షన్ 17 ప్రకారం, భారతీయ నాగరిక సురక్షా సంహిత 2023లోని సెక్షన్ 218 ప్రకారం తాను ఈ అవకతవకలు జరిగాయన్న పిటిషన్లపై విచారణ జరిపించాలని అనుమతించినట్లు గవర్నర్ సంతకంతో కూడిన లేఖ తమకు అందిందని పిటిషన్ దారులు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి రాజ్‌భవన్ నుంచి ఈ సమాచారం అందిందని ధృవీకరించారు. గవర్నర్ నిర్ణయాన్ని బిజెపి స్వాగతించింది. కాంగ్రెస్ ప్రభుత్వ కుంభకోణాలు, అవినీతిపై సాక్ష్యాలు ఆధారాలు, తగినన్ని రికార్డులు ఉన్నాయని, ముఖ్యమంత్రి బంధువులు కుటుంబీకుల అవినీతి కూడా ఎక్కువయిందని అంతేకాకుండా సిద్ధరామయ్యకు కూడా నన్నెవరూ చేయలేరన్న ధైర్యం పెరిగిపోయిందని బిజెపి చీఫ్ బివై విజయేంద్ర సోషల్‌మీడియాలో చేసిన పోస్టులో విమర్శించారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 17/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 258682
2nd Prize Rs.7000/- 56533
3rd Prize Rs.3500/-
02431 03983 38266 43391 47129
50146 51931 52109 61700 70255
4th Prize Rs.200/-
0937 0971 1209 3972 5170
6049 6869 8387 8579 8633
5th Prize Rs.100/-
0413 0968 2201 2473 2608
6603 7961 8430 8454 9857
6th Prize Rs.50/-
0141 1646 2879 4901 7373 8776
0180 1675 2924 4945 7424 8780
0186 1697 2948 5312 7448 8937
0217 1704 3053 5480 7509 8941
0231 1738 3212 5926 7662 9135
0272 1829 3258 6066 7705 9184
0291 1858 3350 6124 7706 9234
0321 1916 3474 6310 7735 9265
0385 2014 3491 6481 7747 9319
0504 2078 3707 6486 8292 9376
0661 2126 3918 6575 8381 9661
0875 2150 4019 6641 8398 9696
0927 2274 4464 6719 8528 9727
1213 2292 4494 6784 8602 9810
1235 2394 4528 6830 8619 9837
1371 2403 4576 7046 8624
1542 2406 4847 7185 8627

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 793877
2nd Prize Rs.7000/- 44551
3rd Prize Rs.3500/-
06556 08474 08898 08999 12964
24050 34354 46445 60937 91403
4th Prize Rs.200/-
0446 2360 2436 4088 4623
4837 6332 7031 7136 8909
5th Prize Rs.100/-
0624 0804 1145 1628 3038
3355 4498 5523 8744 8816
6th Prize Rs.50/-
0188 2578 3567 5214 6836 8686
0286 2593 3661 5297 6957 8746
0430 2619 3701 5475 6970 8837
0438 2631 3786 5480 7051 8960
0844 2821 3878 5584 7074 8981
0896 2864 4082 5613 7107 9032
1104 2881 4271 5867 7130 9035
1114 3051 4544 5987 7179 9109
1163 3185 4625 6032 7251 9416
1562 3195 4686 6299 7336 9600
1681 3294 4700 6315 7392 9640
1739 3314 4896 6335 7453 9688
1822 3319 4959 6344 7786 9707
1845 3322 5027 6640 7842 9736
2233 3373 5032 6685 8295 9903
2478 3451 5099 6700 8331
2560 3566 5196 6829 8592

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 133999
2nd Prize Rs.7000/- 32821
3rd Prize Rs.3500/-
05656 09486 14038 24029 39619
57643 65259 66913 89445 91752
4th Prize Rs.200/-
1378 2690 3210 3862 5738
5850 6485 7869 8435 9174
5th Prize Rs.100/-
0544 2026 2783 3149 4027
6852 7282 8598 9419 9939
6th Prize Rs.50/-
0059 1521 3332 5209 7018 8337
0106 1635 3401 5295 7056 8516
0153 1900 3441 5357 7120 8713
0234 1993 3475 5436 7141 8766
0345 2018 3485 5663 7277 8867
0380 2039 3915 5737 7322 8871
0438 2137 4024 5860 7360 9241
0663 2172 4119 5927 7464 9251
0747 2196 4150 5986 7560 9342
0830 2294 4187 6063 7714 9369
0879 2328 4266 6166 7725 9500
0909 2458 4295 6416 7790 9573
1089 2583 4390 6428 7970 9635
1110 3021 4416 6519 8036 9956
1220 3040 4794 6728 8056 9972
1371 3089 4833 6741 8170
1383 3329 5067 6873 8250

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 451905
2nd Prize Rs.7000/- 03127
3rd Prize Rs.3500/-
06712 15139 27976 31111 32492
58868 60404 64951 75692 92650
4th Prize Rs.200/-
0383 1429 3322 3907 5668
7069 7753 9050 9589 9735
5th Prize Rs.100/-
0658 1447 2092 4168 4382
5024 6986 8016 9463 9909
6th Prize Rs.50/-
0009 2516 3632 4810 6215 7621
0101 2763 3634 4811 6295 7908
0162 2838 3831 4903 6316 7952
0190 3014 3979 4953 6326 8314
0203 3040 3987 4960 6368 8349
0290 3125 3999 4984 6385 8486
0639 3147 4053 5052 6551 8525
0905 3148 4060 5070 6789 8706
0938 3260 4072 5331 7072 9047
1071 3272 4208 5542 7110 9290
1259 3273 4223 5637 7241 9547
1321 3338 4433 5738 7312 9785
1427 3362 4531 5910 7409 9805
1645 3457 4653 5973 7447 9860
1657 3527 4670 5992 7485 9873
1779 3553 4699 6059 7582
2301 3606 4738 6091 7607

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 777447
2nd Prize Rs.7000/- 84155
3rd Prize Rs.3500/-
03061 07820 12428 38518 55050
70412 86366 88770 92928 98932
4th Prize Rs.200/-
0295 3040 4426 4593 5881
6076 6401 7310 8243 9166
5th Prize Rs.100/-
0609 1312 1898 2649 2799
3102 4060 4222 8541 9587
6th Prize Rs.50/-
0199 2302 3852 5550 6711 8484
0365 2339 3938 5629 6787 8554
0419 2376 4122 5634 6822 8652
0523 2430 4231 5722 6836 8656
0557 2469 4477 5764 6919 8743
0596 2573 4561 5776 7189 8844
0619 2599 4564 5840 7320 9301
0759 2709 4900 5880 7363 9326
0817 3254 4964 6089 7425 9360
0866 3299 4985 6129 7478 9438
1313 3309 5007 6209 7514 9495
1330 3311 5020 6309 7749 9521
1482 3326 5145 6397 7975 9842
1602 3355 5332 6429 7976 9862
2101 3593 5353 6554 8116 9982
2120 3636 5371 6656 8410
2128 3810 5460 6685 8455

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 772983
2nd Prize Rs.7000/- 53338
3rd Prize Rs.3500/-
06720 14829 19232 30621 33119
52782 53743 54764 60527 85983
4th Prize Rs.200/-
0323 0751 0759 1055 2020
2808 3035 4783 6573 6710
5th Prize Rs.100/-
0325 1972 2209 2380 4919
6775 8387 8954 9347 9771
6th Prize Rs.50/-
0007 1723 3877 5251 6590 8619
0024 1840 4185 5317 6799 8658
0172 1935 4263 5462 6827 8758
0178 1965 4270 5676 6860 8805
0213 2011 4296 5691 7172 8817
0246 2144 4316 5741 7264 9012
0350 2373 4346 5757 7400 9267
0482 2493 4348 5804 7414 9384
0499 2742 4416 5956 7668 9443
0919 3001 4762 6037 7723 9530
0960 3050 4811 6149 7794 9656
1029 3057 4847 6176 7828 9742
1073 3087 4884 6243 7884 9798
1103 3363 4914 6329 7892 9963
1345 3517 5077 6466 8064 9995
1471 3546 5152 6472 8087
1519 3602 5200 6572 8127

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/08/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 243136
2nd Prize Rs.7000/- 65385
3rd Prize Rs.3500/-
07632 10760 21266 46439 50721
51892 66990 68083 77169 98821
4th Prize Rs.200/-
1575 2084 2607 3597 3605
3693 4252 6025 7528 9539
5th Prize Rs.100/-
0026 0242 0920 2874 4607
5312 6024 6299 9253 9921
6th Prize Rs.50/-
0140 1751 3161 5353 7241 8826
0206 1868 3169 5440 7263 9070
0279 2028 3347 5548 7321 9210
0291 2222 3614 5617 7401 9286
0336 2356 3639 5802 7490 9344
0432 2359 3862 5885 7677 9346
0455 2805 4199 6119 7895 9370
0625 2812 4343 6213 7938 9381
0658 2936 4518 6266 7947 9569
0668 2950 4611 6363 7965 9572
0764 3044 4722 6474 8087 9619
0821 3052 4723 6495 8217 9667
0831 3060 5066 6609 8622 9717
0913 3123 5131 6673 8692 9726
1005 3141 5153 6856 8704 9870
1029 3153 5162 6883 8756
1668 3157 5170 7078 8807

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 824812
2nd Prize Rs.7000/- 74258
3rd Prize Rs.3500/-
18734 20577 21491 30659 55143
66998 76664 91933 95040 99800
4th Prize Rs.200/-
0742 1241 2024 3460 5041
5657 6297 7312 8749 8970
5th Prize Rs.100/-
1763 2185 2347 4549 4683
5943 6911 7209 7804 9697
6th Prize Rs.50/-
0307 2019 4327 5877 7342 8447
0339 2239 4337 5990 7347 8615
0642 2243 4342 6162 7387 8620
0754 2407 4414 6342 7422 8781
0769 2410 4548 6361 7488 8786
0861 2730 4645 6448 7601 8848
0916 2751 4733 6453 7709 9120
1129 2897 4835 6587 7735 9180
1250 3122 4993 6653 7761 9274
1347 3292 5025 6838 7762 9506
1438 3298 5059 6848 7816 9519
1570 3313 5060 6890 7850 9576
1604 3353 5231 7080 7882 9578
1646 3557 5244 7086 8100 9699
1673 3784 5468 7116 8175 9847
1737 4275 5508 7230 8241
1858 4294 5817 7301 8348

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 551826
2nd Prize Rs.7000/- 31197
3rd Prize Rs.3500/-
17723 20113 30449 45879 72591
73408 85768 86661 93385 98004
4th Prize Rs.200/-
0104 0191 0531 0921 3575
5178 8025 9211 9765 9977
5th Prize Rs.100/-
1267 1373 3700 3741 4750
5363 5719 6345 7318 8567
6th Prize Rs.50/-
0037 1311 3374 5362 6704 8601
0065 1629 3397 5442 6742 8610
0089 1655 3435 5508 6911 8654
0097 1808 3461 5609 7149 8790
0103 1885 3636 5661 7151 8848
0169 2004 3920 5724 7188 8992
0215 2154 4046 5831 7224 9050
0385 2313 4067 5846 7250 9104
0460 2375 4071 5923 7352 9334
0489 2379 4096 5978 7382 9397
0556 2586 4192 6049 7402 9479
0685 3074 4202 6129 7474 9623
0711 3174 4463 6263 7518 9833
0818 3249 4655 6432 7713 9840
0979 3259 4777 6464 7800 9845
1237 3298 5008 6582 8136
1292 3323 5140 6659 8416

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 838267
2nd Prize Rs.7000/- 69902
3rd Prize Rs.3500/-
10188 17441 47092 52474 56988
59930 62851 83748 94401 96593
4th Prize Rs.200/-
0183 0184 0247 3544 5390
5419 6563 9151 9446 9991
5th Prize Rs.100/-
0875 0922 1121 1552 2230
2291 3990 7331 9193 9429
6th Prize Rs.50/-
0036 1450 3210 5038 7255 8455
0272 1528 3241 5357 7277 8561
0279 1539 3283 5401 7326 8728
0337 1759 3418 5497 7458 8733
0400 1964 3443 5655 7471 8793
0460 2209 3445 5663 7517 8874
0738 2260 3458 6185 7560 9138
0799 2279 3613 6259 7628 9288
0811 2418 3763 6270 7649 9294
0815 2459 3776 6276 7687 9359
0846 2641 4047 6395 8075 9548
0871 2703 4343 6547 8155 9691
0880 2786 4446 6724 8246 9708
1016 2892 4466 6732 8247 9786
1197 2968 4574 6793 8307 9981
1224 2977 4749 6871 8398
1435 3118 5035 7212 8420

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 347668
2nd Prize Rs.7000/- 93882
3rd Prize Rs.3500/-
14591 25707 36465 36811 47942
58235 58694 69454 71210 93103
4th Prize Rs.200/-
0381 2738 3977 4444 4596
4793 5512 6600 8086 8503
5th Prize Rs.100/-
0922 1387 1647 1670 3439
3590 4298 5277 9444 9722
6th Prize Rs.50/-
0000 1514 3016 4838 6673 8237
0068 1572 3163 4921 6769 8238
0120 1720 3196 5068 6794 8283
0238 1775 3204 5160 6816 8489
0402 2093 3315 5336 6910 8508
0437 2277 3338 5593 7125 8736
0673 2337 3483 5744 7314 8845
0937 2473 3506 5753 7497 8866
0952 2519 3511 5972 7504 9277
1032 2528 3515 6036 7509 9416
1193 2537 3600 6045 7633 9488
1237 2683 3614 6196 7766 9616
1280 2767 3901 6249 7820 9933
1366 2818 4237 6263 7842 9948
1419 2876 4437 6330 7892 9996
1463 2912 4569 6578 8135
1492 3011 4595 6641 8198

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 135800
2nd Prize Rs.7000/- 57630
3rd Prize Rs.3500/-
13386 24852 35419 46205 57376
68406 68749 79836 81880 92843
4th Prize Rs.200/-
0373 0392 1683 1975 4052
5015 5435 6906 7125 8000
5th Prize Rs.100/-
0171 2119 3056 3151 3472
3917 6942 7680 8441 8488
6th Prize Rs.50/-
0034 1451 2581 4223 6433 8203
0053 1622 2600 4268 6464 8241
0201 1729 2730 4309 6513 8392
0297 1746 2753 4565 6653 8424
0529 1796 2788 4566 6739 8709
0546 1838 2824 4711 6880 8846
0632 2006 3007 4967 7167 8886
0693 2010 3009 5030 7182 9161
0702 2126 3198 5121 7358 9194
0843 2140 3244 5404 7401 9267
0849 2141 3398 5699 7554 9296
0854 2182 3528 5985 7676 9599
1019 2183 3746 6013 7933 9877
1052 2243 3908 6074 8026 9882
1142 2312 4061 6151 8032 9946
1180 2386 4068 6357 8180
1215 2523 4161 6407 8190


# చేయూత ఇవ్వండి

>> చేసారు. రాష్ట్రానికి ఆర్థిక సాయంతో సహా, రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని తాము చేసిన విజ్ఞప్తి మేరకు నిధులు కేటాయించినందుకు సంతోషంగా ఉందని, రాష్ట్రానికి వాటితో పాటు అదనపు నిధులు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో వెనుకబడిన 8 జిల్లాలకు నిధులు కేటాయించాలని సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర పునర్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని ప్రధానితో భేటీలో చంద్రబాబు కోరారు.గత ప్రభుత్వం ఒక రకమైన ఉన్మాదంతో రాష్ట్రాన్ని నష్టాల పాలు చేసిందన్నారు.ఆ విధ్వంసంతో రాష్ట్రం పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయంపై ప్రధాన మంత్రికి చంద్రబాబు నాయుడు సమగ్ర సమాచార నివేదికను అందించారు.ఇక్కట్లను ఎదుర్కొంటున్న తమ రాష్ట్రానికి కేంద్రమే అండగా ఉండాలన్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రాజెక్టుకు సంబంధించి విదేశీ నిపుణులు అందించిన నివేదికను అనుసరించి నూతన డయాఫ్రమ్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరారు.ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కేంద్రం,రాష్ట్రం ఉమ్మడి నిర్ణయాలను అమలు చేయాలన్నారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు,కీలక రహదారుల మరమ్మత్తులు,పట్టణ,గ్రామీణ పేదల ఇళ్లు, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచినీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేసారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం,విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు,భోగాపురం ఎయిర్‌పోర్టు ఇతరంశాలపైన ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర సహకారం ఉంటే ఒక నిర్దిష్ట కాలవ్యవధిలోనే రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకుని వెళ్తామని తెలిపారు.రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఒక ఆదర్శమైన, మాదిరికరమైన దిశలో అడుగులు వేయాలనుకుంటుందని ఇందుకు అన్ని అంశాల్లోను కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన ప్రధాని నరేంద్రమోడీని కోరారు.చంద్రబాబు విజ్ఞప్తులపై ప్రధాని నరేంద్రమోడీ సానుకూలరీతిలో స్పందించారని సమాచారం.కచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌కు అండగా ఉంటామని ఆయన చంద్రబాబుతో వ్యాఖ్యానించారంటున్నారు. రాష్ట్ర రాజధాని పునర్ నిర్మాణం,పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటికి పరిస్థితులకు అనుగుణంగా నిధుల కేటాయించడం ద్వారా సహకరించాలని అభ్యర్థించారు.

ఈ నెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో తమ రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధులు కేటాయించాలని కోరారు.రాష్ట్రానికి చెందిన వివిధ అంశాలను ప్రధాని దృష్టిలో పెట్టారు.గత ప్రభుత్వం అయిదేళ్ల పాలన కాలంలో రాష్ట్ర ప్రభుత్వ రంగంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని వివరించారు.గత ప్రభుత్వ విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రధానికి తెలిపారు.రాజధాని అమరావతి నిర్మాణాల విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో భారీ నష్టం జరిగిందని తెలిపారు.రైతులు సుదీర్ఘ ఉద్యమం రూపంలో నాలుగేళ్లు నిర్వహించారు.ఆ ప్రాంతమంతా చిట్టడవిలా మారింది,.మీ చేతులతో ఈ నగరానికి మీరు శంకుస్థాపన చేసారు.యమునానది నుంచి నీరు, పార్లమెంటు ప్రాంగణం నుంచి మట్టిని తీసుకుని వచ్చి మీరు అందజేసారు.ఆ మట్టిగుట్ట తప్ప ఇక్కడ నిర్మించిన భవనాలన్నిటిని అయిదేళ్లుగా శిథిలావస్థకు చేర్చిందన్నారు.ఎందుకు ఈ నగరాన్ని ఇలా చేసారని దానికి జవాబుచెప్పలేని స్థితి ఆప్పటి ప్రభుత్వానిదన్నారు. ఈ నగరాన్ని తిరిగి నిర్మించబోతున్నామని అన్నారు. ఇందుకు మీ సహకారం అందించాలని ప్రధాని నరేంద్రమోడీకి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు.పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్‌వాల్ దెబ్బతినటానికి కనీసం రెండేళ్ల వరకు గుర్తించలేదు. ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిగా అస్తవ్యస్తం చేసారు.రూ.వేల కోట్లున్నట్లు నష్టం తీసుకుని వచ్చారు.ఇప్పుడు ఇక్కడ మీ చొరవతో విదేశీనిపుణులు పరిశీలన చేస్తున్నారు.డయాఫ్రమ్ వాల్ కొత్తది నిర్మించాలంటున్నారు,ప్రాజెక్టే త్వరితగతిన తిరిగి నిర్మాణం జరుపుకోవడానికి,ఇప్పటికే ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వం వలన కలిగిన నష్టం ఇతరంశాల విషయంలో ఒక అంచనాకు రావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కింద మీ సహకారం ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా ప్రాజెక్టు నిర్మాణానికి,నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు నిధులు కేటాయింపు చేయాలని ప్రధాని నరేంద్రమోడీని సిఎం చంద్రబాబు కోరినట్లు సమాచారం.కేంద్రమంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడితో పాటు పలువురు టిడిపి, బిజెపి, జనసేన ఎంపీలు చంద్రబాబు వెంట ఉన్నారు.

## అమరావతిలో జాతీయ న్యాయ వర్సిటీ ఏర్పాటు

### ముందుకొచ్చిన బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా

**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతిష్ఠాత్మక న్యాయవిశ్వవిద్యాలయం ఏర్పాటు కానుంది. జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ముందుకొచ్చింది.ఏపీ సిఎం చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని "ఎక్స్" వేదికగా వెల్లడించారు. బీసీఐకి చెందిన బీసీఐ ట్రస్ట్ పెద్ద ఎత్తున అమరావతిలో లా యూనివర్సిటీ ఏర్పాటుచేస్తుంది.ఇక ఈ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు అంశం నేపథ్యంగా బీసీఐ అధ్యక్షుడు మన్నన్ కుమార్ మిశ్రాతో పాటు , కీలక సభ్యులు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో నిన్ననే వేర్వేరుగా సమావేశమయ్యారు. బీసీఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగుళూరులో 1986లో నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, 2022 లో గోవాలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఏర్పాటయ్యాయి. అవి రెండూ ప్రతిష్ఠాత్మక సంస్థలుగా పేరొందాయి. ఇప్పుడు అదే కోవలో అమరావతిలో బీసీఐ ట్రస్ట్ లా యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని చంద్రబాబు ఎక్స్ వేదికగా తెలిపారు. దేశంలో న్యాయ విద్యను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే దిశగా ముందడుగు పడింది. అమరావతిలో బీసీఐ నెలకొల్పే యూనివర్సిటీలోప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆర్బిట్రేషన్ సెంటర్ కూడా ఏర్పాటవుతుంది. న్యాయ, అనుబంధ రంగాల్లో ఉన్నత విద్యావకాశాల కల్పనకు, నైపుణ్యాభివృద్ధికి అది ఎంతో దోహదం చేస్తుంది అని చంద్రబాబు పేర్కొన్నారు.



శనివారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు నాయుడు

# రాష్ట్రాభివృద్ధికి నిధులివ్వండి

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు

### రాష్ట్రానికి రూ. 15వేల కోట్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపిన సిఎం

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థికంగా అండగా ఉండాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం చంద్రబాబు వినతి పత్రం అందజేసారు. ఆయన రెండురోజుల ఢిల్లీ పర్యటనల్లో భాగంగా శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అవసరతలు,ఆయా ప్రాజెక్టు నిధులు,విభజన వాటాలు తదితరంశాలపై ఆమెకు వినతి పత్రం సమర్పించారు.ఇటీవల కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి రూ.15వేల కోట్లు నిధులు కేటాయించినందుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న ఆర్థిక అవసరాలను ఆమెకు వివరించారు, ఎపికి నిధుల కేటాయింపులు ఎందుకుపెంచాలో వినతి పత్రంలో సవివరంగా తెలిపినట్లు చంద్రబాబు నిర్మలా సీతారామన్‌కు తెలిపారు.పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలను పరిష్కరించాలని నిర్మలా సీతారామన్ సిఎం చంద్రబాబు కోరారు. గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికతో పనిచేయకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ దారుణంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ప్రజావసరాలు తీర్చడానికి ప్రస్తుతం ఆర్థిక వనరులు లేని పరిస్థితి తలెత్తిందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా చేయూతను ఇవ్వకపోతే ఈ సవాళ్ల నుంచి బయటపడటం కష్టమని ఆర్థిక మంత్రికి సిఎం చంద్రబాబు తెలిపారు. సిఎం చంద్రబాబు విజ్ఞప్తిపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలరీతిలో స్పందించారు.వీలైనంత వరకు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఆర్థిక భరోసా అందిస్తామని ఆమె వాగ్దానం చేసారు. నిర్మలా సీతారామన్‌ను సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున సముచితరీతిన సత్కరించి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు. రాష్ట్రాన్ని ఆర్థిక సహకారంతో పాటు పలు రంగాల్లో కేంద్ర సహకారాన్ని అభ్యర్థించారు. సీతారామన్‌తో చంద్రబాబు నిర్వహించిన భేటీలో ఎపికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్,పలువురు ఎన్డీఏ ఎంపీలు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీకి ఆళ్లనాని రాజీనామా

>> అనుమానాలకు తావులేదన్నారు.వైఎస్సార్సీ రీజనల్ కోఆర్డినేటర్ మిధున్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని గతంలోనే తీసుకువెళ్లామని ఇందులో ఆయనకు పూర్తిగా అవగాహన ఉందన్నారు. వైఎస్సార్సీ నుండి ఇటీవల ఒక్కొక్కరు పార్టీ వీడుతున్న విషయం తెలిసిందే.నాని పార్టీకి గుడ్‌బై చెప్పడంతో ఏలూరుజిల్లాలో వైఎస్సారసికి భరీచేయిలేని నష్టం జరిగిందని రాజకీయ విశ్లేష కులు అంచనావేస్తున్నారు. నానిఅనుచరులు ఒక్కొక్కరిగా జనసేన లేదా తెలుగదేశం పార్టీలలో చేరే అవకాశం ఎక్కువగా ఉందని భావిస్తున్నారు. పార్టీ ఆఫీసు స్తలం విషయంలో కొందరు చేసిన విమర్శలకు నాని నొచ్చుకొని ప్రాధమిక సభ్యత్వానికి కూడా రాజీనామాచేయడం జరిగిందని సమా చారం.

## ఎయిర్ పోర్టులు

>> విమానాశ్రయాలు ఏర్పాటుకు గుర్తించినట్లు మంత్రి వివరించారు.ఈ విషయంలో విమానయానశాఖ,రాష్ట్ర ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్తాయన్నారు.విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కొత్త ప్రాంతాల్లో భూమి, సాంకేతిక అంశాలు పరిశీలిస్తామన్నారు.పుట్టపర్తి విమానాశ్రయాన్ని ప్రభుత్వ సంస్థగా మార్చేందుకు సిఎం చంద్రబాబుతో చర్చించినట్లు తెలిపారు. ప్రైవేటు విమానాశ్రయ నిర్వహకులతో చర్చించాల్సి ఉందన్నారు. పౌర విమానయాన సంస్థగా మారిస్తే సాధారణ కార్యకలాపాలు సాగించవచ్చన్నారు.ఏపీ లాజిస్టిక్ హబ్‌గా చేయాలనేది సిఎం చంద్రబాబు ఆలోచన అన్నారు.లాజిస్టిక్ హబ్‌గా చేయడంలో విమానాశ్రయాల పాత్ర కీలకమన్నారు. తన కార్యాలయానికి వచ్చిన సిఎం చంద్రబాబును కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు సముచిత రీతిన సత్కరించారు.ఆయనకు సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున జ్ఞాపికను అందించారు.

## డాక్టర్ల ఆందోళన

>> వైద్యులకు,నర్సులకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ఈ ఘటనపై సిబిఐ విచారణ జరపాలని,బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.భారత వైద్య సంఘం పిలుపు మేరకు జరిగిన ఈ ఆందోళనకు కార్పోరేట్ ఆస్పత్రులు వైద్యులు మద్దతు ప్రకటించారు. వైద్యులు పలు నగరాల్లో కొవ్వొత్తుల ర్యాలీలు జరిపారు.

# స్తంభించిన 'వైద్యం'

>> పెంచాలని, వైద్యులపరిరక్షణ చట్టం తీసుకురావాలని, ఆసుపత్రుల్లో సెక్యూరిటీ సిబ్బందిని మరింతగా పెంచాలని డిమాండ్లుగా భారతీయ వైద్యులసంఘం (ఐఎంఎ) డిమాండ్లుగా ప్రభుత్వానికి నివేదించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా ఉన్న నాలుగు లక్షలమందికిపైగా వైద్యులేకాకుండా జూనియర్ డాక్టర్లు, ట్రైనీ డాక్టర్లు నర్సింగ్ సిబ్బంది మొత్తం ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఆరురోజులుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం స్పందన లేదని ఆగ్రహించిన వైద్యులు ఒకరోజు సమ్మెలోకి వెళ్లారు. ఐఎంఎ అధ్యక్షుడు ఆర్‌వి అశోకన్ మాట్లాడుతూ దేశంలోని వైద్యసేవలరంగంలో ఇదే అతిపెద్ద షట్‌డౌన్ అని వెల్లడించారు. 24గంటల నిరసనప్రదర్శన 90శాతం విజయవంతం అయిందని ఆయన అన్నారు. కాగా దేశంలోని కార్పొరేట్ ఆసుపత్రులు కూడా నిరసనలకు మద్దతుగా నిలిచారు. ప్రపంచస్థాయి వైద్యసంఘాలన్నీ కూడా మాకు మద్దతుగా నిలవడం ఈ నీచమైన చర్యపై వెల్లువెత్తిన నిరసన అని ఆయన అన్నారు. అంతేకాకుండా కేంద్రానికి సైతం లేఖరాస్తున్నామని, వెంటనే పరిష్కరించకపోతే నిరవధిక ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉంటే డాక్టర్ల సమ్మెతో ఢిల్లీలోని ప్రధాన ఆసుపత్రులన్నింటిలోను ఔట్‌పేషెంట్ సేవలు నిలిచిపోయాయి. జార్ఖండ్‌లో అయితే అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లోను బయటిపేషెంట్ సేవలు నిలిచిపోయాయి. రాంచిలో వివిధ వైద్యసంఘాలు ర్యాలీ తీసాయి. అస్సాం వైద్యకళాశాల ఆసుపత్రిలో వైద్యులు నిరసన ప్రదర్శన కొనసాగించారు. ఈశాన్యంలోనే అత్యంత పురాతన ఆసుపత్రిలో కూడా నిరసనలు మిన్నంటాయి. చెన్నైలో వైద్యులు సేవలు బాయ్‌కాట్‌చేసారు. ఔట్‌పేషెంట్ విభాగాలు మూతపడ్డాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా ఇదేపరిస్థితికొనసాగింది. 36 గంటల షిఫ్టులు రద్దుచేయాలని, విశ్రాంతికి రక్షణపూర్వక గదులు ఉండాలని ఐఎంఎ డిమాండ్‌చేసింది. ఎక్కువ సిబ్బందిని నియమించి సిసిటివి ఫుటేజీ ఉండాలని, ఆసుపత్రులనుసేఫ్‌జోన్లుగా మార్చాలని డిమాండ్‌చేసారు. ఇదిలా ఉంటే ఈ కేసు దర్యాప్తుచేపట్టిన సిబిఐ సుమారు 30 మంది అనుమానితులను గుర్తించింది. వారందరినీ ప్రశ్నించడం ప్రారంభించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను వైద్యులు ఈనిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు ఒకరోజు సమ్మెలో కూడా పాల్గొనడంతో దేశం మొత్తం ఔట్‌పేషెంట్ సేవలు నిలిచిపోయాయి.

**సమ్మెవిరమించాలని కేంద్రం విజ్ఞప్తి**

వైద్యుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటుచేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. నిరసన చేపట్టిన వైద్యులు తక్షణమే సమ్మె నిలిపివేయాలని కేంద్రం కోరింది. దేశంలో సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా వంటివి ప్రబలుతున్న నేపథ్యంలోప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లోకి చేరాలని కోరింది. తాము ఏర్పాటుచేసే కమిటీకి వైద్యవృత్తిలో వైద్యుల భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరింది.

**హత్యా చారంపై పోలీస్‌ప్రకటన**

వైద్యురాలి పోస్టుమార్టం మొత్తం మేజిస్ట్రేట్ సమక్షంలోజరిగిందని, వీడియోతీసారని, ఆమె శరీరంలో ఎక్కడా ఎముకలు విరిగినట్లు లేవని ఒకదశలో సామూహిక అత్యాచారం అన్నవార్తలు వచ్చాయని, ఆమెశరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం ఉన్నట్లు పోస్టుమార్టంలో గుర్తించారని కూడా ప్రచారంచేసారని, ఆమె తల్లితండ్రులు కోర్టులో వేసిన పిటిషనే ఈ సమాచారానికి మూలం అని కూడా వార్తలు వచ్చాయని కోల్‌కత్తా పోలీస్ చీఫ్ వినీత్‌గోయల్ ప్రస్తావించారు. ఇలాంటి సమాచారం ఎక్కడ దొరుకుతున్నదో తెలియదని, పోస్టుమార్టం రిపోర్టుల్లో ఇలాంటివేమీ లేవని గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించవద్దని ఆయన కోరారు. మృతికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదురాకపోతే అసహజమరణంగానే నమోదుచేస్తారన్నారు. ఫిర్యాదు, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్యా, ఆత్మహత్యా అనేది నిర్ధారిస్తారని పోలీస్ చీఫ్ వెల్లడించారు. ఒక్క వలంటీర్‌పేరుమినహా ఇప్పటివరకూ ఏ ఏజెన్సీకూడా ఇతర అనుమానితులపేర్లు రికార్డుల్లో చేర్చలేదని, పెద్ద వ్యక్తుల ప్రమేయం అంటూ ప్రచారం వస్తున్నదని అంతా పుకార్లేనని ఆయన అసహనం వ్యక్తంచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 18-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి రా.3.05,
ఉత్తరాషాఢ ఉ.10.14,
వర్జ్యం మ.1.53-3.21
దు.ఉ.4.54-5.45,
శుభసమయం : ఉ.4.20-5.00,
సా.6.35-7.00
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**వృషభం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** రుణబాధలు తొలగుతాయి. ప్రత్యర్థులపై పట్టు సాధిస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** బంధువుల తాకిడి పెరుగును. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. కాంట్రాక్టుల కోసం శ్రమపడాలి. వస్త్రాలు కొనుగోలు.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల కలయిక.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** ఇంటాబయటా మీదే పైచేయిగా వుంటుంది. ఎదురు చూడని అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** సన్నిహితులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. అనుకున్నది సాధిస్తారు.

**మీనం :** పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

18-8Pg5exHMNWJQE.qxd:18-8Pg5exHMNWJQE.qxd 1/1/02 5:49 AM Page 1





# తిరుపతి ఐఐటిలో నేషనల్ స్పేస్ డే పోటీలు

## వెయ్యిమంది విద్యార్థులు హాజరు

తిరుపతి ఐఐటిలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి సుమారు 15కిలోమీటర్ల దూరంలో ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలోని తిరుపతి ఐఐటిలో శనివారం నేషనల్ స్పేస్‌డే సందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలల నుంచి సుమారు వెయ్యి మంది విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. డైరెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ తిరుపతి ఐఐటిని అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిద్దుటకు ప్రణాళికా బద్ధంగా ముందడుగు వేస్తున్నామని వివరించారు. అనతి కాలంలోనే తిరుపతి ఐఐటి గుర్తింపు సాధించుకుందన్నారు. ఇక్కడ విద్యతో పాటు సామాజిక కార్యక్రమాలు జీవితానికి సంబంధించిన అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. ఉత్తమ విద్యావిలువలను బోధిస్తున్నట్లు వివరించారు. చదువు ఒక్కటే కాదని ప్రశాంతత అవసరమని విద్యా విధానాలను రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరిలో ప్రతిభ ఉంటుందని అలాంటి వారిని ప్రోత్సహించుటకు ఇక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఐఐటిపై విద్యార్థులకు అవగాహన కల్పించుటకు, ఇలాంటి విద్యాసంస్థలో చదవాలనే పట్టుదల కోసం చుట్టుపక్కల ఉన్న పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి క్యాంపస్‌ను చూసే అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. కాగా శ్రీహరికోటలోని ఎస్‌డిఎస్‌సిలో చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ టివి రమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సాలిడ్ మోటార్స్ ప్రోపెల్లేంట్ కాంప్లేక్స్‌కు సంబంధించి విద్యార్థులకు వివరించారు. మరో అతిథిగా బెంగుళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయంలోని శాటిలైట్ నావిగేషన్ ప్రోగ్రామ్స్‌కు సంబంధించిడాక్టర్ మనీష్ సక్సేనా వివరించారు. విద్యార్థులకు పోటీలు: తిరుపతి ఐఐటిలో జాతీయ స్పేస్ డే సందర్భంగా శనివారం జిల్లాలోని పలు పాఠశాలల నుంచి సుమారు వెయ్యి మంది విద్యార్థులకు క్విజ్, పెయింటింగ్,ప్రాజెక్ట్ ఎగ్జిబిట్‌లను నిర్వహించారు. ఇక్కడ నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపారు.

విద్యార్థుల్లో నిగూఢంగా ఉన్న విజ్ఞానాన్ని వారిలోని ప్రతిభను బయటకు తీయటానికి పోటీలుఎంతో ఉపయోగ పడతాయని వక్తలు వివరించారు. విద్యా, వైజ్ఞానిక మనస్తత్వం కలయికగా అభివర్ణించారు.

యువతరంలో అవిష్కరణలు, ఉత్సుకతను పెంపొందించుటకు, అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించటమే కాకుండా విద్యా సంస్థల పాత్రను నిర్వాహకులు, వక్తలు, అతిథులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు.



## ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయవాడ ఎంపి కేశినేని శివనాధ్

**విజయవాడ.ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షుడిగా విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు(ఎంపీ) కేశినేని శివనాథ్(చిన్ని) ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గ ఎన్నికలు ఏసీఏ సమావేశంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా వెంకట ప్రశాంత్,కార్యదర్శిగా సానా సతీష్, సంయుక్త కార్యదర్శిగా విష్ణుకుమార్ రాజు. కోశాధికారిగా శ్రీనివాస్. కౌన్సిలర్‌గా గౌరు విష్ణుతేజ్ ఎన్నికయ్యారు. ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ గత ప్రభుత్వంలో ఉన్న కార్యవర్గంపై పలు ఆరోపణలు వచ్చాయి. గత కార్యవర్గంపై పలు ఆరోపణలు వచ్చాయి. ఆ కార్యవర్గం ఏసీఏ నిర్వహణలో పలు అవకతవకలకు పాల్పడినట్లు అభియోగాలు వచ్చాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దాంతో పాత కార్యవర్గం రాజీనామా చేసింది. ఈ నేపథ్యంలో అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను అధికారంగా సెప్టెంబరు 8న ఏసీఏ వెల్లడిస్తుంది.

## జాతీయ చలనచిత్ర పురస్కార విజేతలకు పవన్‌కళ్యాణ్ అభినందనలు

**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ చలనచిత్ర 70వ పురస్కారాలకు ఎంపికైన నటీనటులు, దర్శక నిర్మాతలు, సాంకేతిక నిపుణులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ అభినందనలు తెలిపారు. ఆ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. ఉత్తమ ప్రాంతీయ చిత్రాల విభాగంలో తెలుగు నుంచి కార్తికేయ-2 అవార్డు పొందటం సంతోషకరం. అలాగే ఉత్తమ నటుడు రిషబ్ శెట్టి, ఉత్తమ నటి నిత్యమీనన్, తెలుగు ప్రేక్షకులను మెప్పించిన అనువాద చిత్రాలు పొన్నియన్ సెల్వన్, కాంతారా, తిరుచిట్రంబళం , కేజీఎఫ్-2 లు వివిధ కేటగిరీల్లో పురస్కారాలు పొందినందుకు అభినందనలు తెలిపారు.. జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ఉత్తమ నృత్య దర్శకుడిగా ఎంపికైన జానీ మాస్టర్‌కు పవన్‌కళ్యాన్ అభినందనలు తెలిపారు. జానీ మాస్టర్ నిబద్ధత, పట్టుదలతో, శ్రమతో అంకితభావంతో ఈ స్థాయికి చేరుకున్నారని వ్యాఖ్యానించారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో బలపడుతున్న సృజనాత్మక ఆలోచన విధానం అభినందనీయ మన్నారు. సామాజిక ప్రయోజనంతో పాటు ప్రేక్షకులను రంజింప చేసే చిత్రాలు మరిన్ని రావాలన్నారు.

## కేరళకు రూ.10 కోట్ల విరాళం ప్రకటించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కేరళ సిఎం సహాయ నిధికి రూ.10 కోట్ల విరాళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విపత్తుబారిన పడిన వయనాడ్‌లో సహాయక చర్యల నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని చంద్రబాబు ఆదేశాలివ్వడంతో నిధులు విడుదల చేస్తూ రెవెన్యూ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వయనాడ్‌లో భారీ వర్షాలు , వరద తాకిడికి ఇటీవల కొండచరియలు విరిగిపడటంతో భారీ ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించాయి, ఇంకా అక్కడి పరిస్థితులు పూర్తిగా అదుపులోకి రాలేదు. ఈ దశలో కేరళ ఆర్థికంగా ఎంతో నష్టపోయింది. అక్కడి బాధితులను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు .కేరళకు ప్రకటించిన రూ.10కోట్లు ఆర్థిక చేయూతను ఏపీ ప్రభుత్వం చెక్‌రూపంలో కేరళకు పంపించనున్నట్లు సమాచారం.

## కోల్‌కత్తా వైద్యురాలి ఘటనపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ఆవేదన

**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కోల్‌కతాలో జరిగిన వైద్యురాలి అత్యాచార ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందని కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహననాయుడు "ఎక్స్" వేదికగా వ్యాఖ్యానించారు. ఇది ఒక మహిళకో, ఒక కుటుంబానికో జరిగిన నష్టం కాదు. యావత్ సమాజమే సిగ్గు పడాల్సిన ఘటన ఇది. అఘాయిత్యానికి పాల్పడిన నీచులను కఠినంగా శిక్షించాలి. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటే విధంగా కఠినమైన శిక్షలు అమలు చేయాలి.

## హాథీరాంజీమఠం భూములను కాపాడండి

### - జాతీయ ఎస్టీకమిషన్ సభ్యుడికి వినతి



**తిరుపతి,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామితో పాచికలు ఆడిన పరమభక్తుడు హాథీరాంజీబావాజీకి సంబంధించిన కోట్లాదిరూపాయలు విలువైన భూములు కబ్జారాయుళ్ళ చేతినుండి కాపాడాలని తిరుపతికి చెందిన బిజెపి నేత పి.నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు. శనివారం తిరుపతికి విచ్చేసిన జాతీయ ఎస్టీకమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్‌ను తిరుపతిలోని పద్మావతి అతిథిగృహంలో నవీన్ మర్యాద పూర్వకంగా కలిశారు. హాథీరాంజీబావాజీకి తిరుపతి, తిరుమలలోనేగా పరిసరాల్లో కోట్లాదిరూపాయలు విలువచేసే భూములున్నాయని, ఇవి రాజకీయ నాయకుల చేతుల్లో ఆక్రమణలకు గురయ్యాయని లేఖలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సమగ్ర సమాచారం త్వరలోనే మీకు అందజేస్తానని నవీన్ తెలిపారు. టిటిడిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఎస్టీ ఉద్యోగులకు గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలపై విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. నెలరోజులు గడువు ఇస్తున్నానని, టిటిడిలో ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నాయక్ టిటిడి అధికారులను ఆదేశించారు.

## మహాపూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆనందనిలయంలోని సంపంగిప్రాకారంలో మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు మూడురోజులు జరిగిన పవిత్రోత్సవాలు శనివారం సాయంత్రం మహాపూర్ణాహుతితో ముగిశాయి. శనివారం ఉదయం తిరుమలేశుని ఆలయంలోపల సంపంగి ప్రాకారంలో వేడుకగా శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు యాగశాలలో హోమాలు వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం మహాపూర్ణాహుతి సమర్పించారు. అనంతరం ఉభయ దేవేరులతో మలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయం గారు, చిన్నజీయంగారు,టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం , విజిలెన్స్ వింగ్ వీఎస్ఒ నెట్టం తులసీ వెంకటరామ్ కుమార్, వీఎస్ఒ అల్లం సురేంద్ర,ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## బిఎల్ఒలకు గౌరవ వేతనం వెంటనే ఇప్పించాలి

**విజయవాడ, ఆగస్టు 17, ప్రభాత'వార్త' :** ఏపిలో విఆర్‌వోలు, సచివాలయ సిబ్బంది, ఇతర సిబ్బంది బిఎల్ఓలుగా ఎంతో కష్టపడి పనిచేస్తున్నందేప 64వేల 165 మంది బిఎల్ఓలకు వెంటనే చెల్లించాల్సిన గౌరవవేతనాన్ని చెల్లించాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఖర్చు పెట్టిన డబ్బులు కూడా ఇప్పటికీ ఇవ్వలేదని, రాష్ట్ర ప్రధానాధికారి వెంటనే చర్యలు తీసుకుని బిఎల్ఓలకు గౌరవవేతనం వెంటనే చెల్లించాలన్నారు. బిఎల్‌వో విధులు నిర్వహించాలంటే ముందుగా పాతబకాయిలు చెల్లించాలని భూపతిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు డిమాండ్ చేశారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్‌లో ముద్దాయిలకు ఏడాది కఠిన శిక్ష, జరిమానా

**తిరుపతి,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి శేషాచలం అటవీప్రాంతం నుండి ఎర్రచందనం అక్రమరవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడిన కేసులో ముగ్గురు ముద్దాయిలకు ఏడాది కఠిన కారాగారశిక్ష, ఒక్కొక్కరికి 10వేల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. జరిమానా నిందితులు చెల్లించకపోతే అదనంగా మరో మూడునెలలు సాధారణ జైలుశిక్ష విధించారు. తిరుపతి జిల్లా భాకరాపేట పోలీసుస్టేషన్ పరిధిలో 2014 సెప్టెంబర్‌లో బోరెడ్డిగారిపల్లి ఎస్టీకాలనీ వద్ద అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగలు,మరణాయుదాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులు మిట్టపల్లి ధనంజయరెడ్డి(36), తుపాకుల రామచంద్ర(45), తుపాకుల వెంటకరామయ్య(50)లను కోర్టులో హాజరుపరిచారు.

ఈ కేసులో పూర్తిసాక్ష్యా ధారాలు పరిశీలించిన ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.నారాయణమూర్తి నిందితులపై శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

## జనరేటర్‌లో చిక్కుకుని బాలిక మృతి



జనరేటర్‌లో చిక్కుకుని మృతి చెందిన నవ్య శ్రీ

**వాకాడు, ఆగస్టు 17, ప్రభాతవార్త** పొట్టకూటి కోసం దాదాపు 150 కిలోమీటర్లు దూరం నుంచి వచ్చి ఓ బాలిక తిరిగిరాని లోకాలు వెళ్ళి, ఆ తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చిన ఘటన మండల కేంద్రమైన చిత్తూరు జిల్లా వాకాడులో చోటు చేసుకుంది. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం మగ్రిమాకుల కండ్రిగ చెందిన 6వ తరగతి విద్యార్థిని బండి నవ్యశ్రీ (11) శనివారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు తన జడ జనరేటర్‌లో చిక్కుకుని మృతి చెందింది. స్థానికుల వివరాల మేరకు చిత్తూరు జిల్లా నుంచి రెండు ప్రాంతాలకు చెందిన కోలాట కళాకారుల బృందాలు దాదాపు 20 మందికి పైగా వాకాడులోని ఓ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో ఒకే బంధువర్గానికి చెందిన 5 మంది కళాకారుల్లో నవ్యశ్రీ ఉంది. నవ్యశ్రీ తన తల్లి చిట్టెమ్మతో పాటు తమ కుటుంబ సభ్యులతో కలిసి రాత్రంతా ఎంతో ఉత్సాహంగా కోలాటం ప్రదర్శించింది. మరో అరగంటలో కార్యక్రమం ముగిసిపోతుందన్న ఆనందంలో నవ్యశ్రీ మృతి తీరని విషాదం నింపింది. తెల్లవారు జామున అలసటకు గురైన నవ్యశ్రీ కాస్త సేదతీరేందుకు ఊరేగింపు వాహనం వెనకాల కూర్చునే ప్రయత్నం చేసింది. అక్కడే ఉన్న పెదనాన్న పక్కన కూర్చునే సమయంలో ప్రమాదవశాత్తు నవ్యశ్రీ వెంట్రుకల జట్టు జనరేటర్‌లో పడడంతో జడ అందులో చుట్టుకుని నవ్యశ్రీ అక్కడక్కడే మృతి చెందింది. తమ కళను నమ్ముకుని పొట్ట చేతపట్టుకుని వచ్చిన తోటి కళాకారులు కన్నీరు మున్నీరు అయ్యారు. తల్లి చిట్టెమ్మ ఫిర్యాదు మేరకు వాకాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసిస్సై శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

# వెంకయ్య జీవితం దేశం కోసం అంకితం

## 23యేళ్ల సేవా ప్రస్థానం అంకెలు కాదు, స్ఫూర్తిదాయక గమనం : ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్



స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసిన ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్, మంత్రులు

**వెంకటాచలం(నెల్లూరు) ఆగస్టు 17 ప్రభాతవార్త** వెంకయ్యనాయుడు జీవితాన్ని దేశం కోసం అంకీతం చేశారని అలాంటి వ్యక్తులు చాలా అరుదగా కనిపిస్తారని, అయన అలోచనలు మహోన్నతమైనవని, గ్రామీణ ప్రాంతాలతో మమేకమై ఉందిని భారత దేశ ఉపరాష్ట్రపతి జగదీఫ్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో నిర్వహించిన 23 ఏళ్ళ సేవా ప్రాస్థాన ఉత్సవాలకు ముఖ్య అతిదిగా ఉప రాష్ట్రపతి జగదీఫ్ ధన్‌ఖడ్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా అక్షర విద్యాలయాన్ని సందర్శించి, సోమా శిక్షణ నైపుణ్యా శిక్షణ కేంద్రములో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థు లతో కాసేపు ముచ్చ టించి నైపుణ్యా కార్య క్రమ వివరాలను అడిగి తెలుచుకున్నారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమా లలు వేసి నివాళ్లర్పిం చారు. అక్షర విద్యార్దులు నిర్వహించిన సాంస్కృ తిక కార్యక్రమాలు తిలకించారు. అక్కడ నుంచి స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకోని ట్రస్ట్ అవరణంలో నూతనంగా నిర్మించిన అడ్మిన్ బిల్డింగ్‌ను ప్రారంభించారు. ట్రస్ట్ ఆవరణంలో మొక్కలు నాటారు. స్వర్ణభారత్ ట్రస్ట్, భగవాన్ మహావీర్ వికలాంగ్, సహాయ సమితి ఆద్వర్యంలో సంయక్తంగా నిర్వహించిన జైపూర్ ఫుట్ ఉచిత శిబరాన్ని సందర్శించి కోందరికి కృత్రిమ అవయవాలను అందజేశారు. ట్రస్ట్ అవరణంలో ఉన్న దంత వైద్యశాల, బిడ్జిస్కూల్ వైద్యశాలను సందర్శించారు. ట్రస్ట్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు గురించి వెంకయ్యనాయడు ఉపరాష్ట్రపతికి వివరించారు. స్వర్ణభారత్ ట్రస్ట్‌లో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకుల్లో ఉపరాష్ట్రపతి పాల్గోన్నారు.

ఉపరాష్ట్రపతి మాట్లడుతూ స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలో ఉన్న నిరుద్యోగులకు అనేక నైపుణ్యాబివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి సోంత కాలమీద నిలబడే విదంగా చేస్తున్న సేవలు అబినంద నీయమన్నారు.

## తమ్ముడిని దారుణంగా హత్య చేసిన అన్న - భూతగాదాలే కారణం.. మట్టిగానిపల్లిలో సంఘటన!

**పెద్దపంజాణి, ఆగస్టు 17 ప్రభాతవార్త** భూతగాదాల నేపథ్యంలో సొంత తమ్ముడినే అన్న హతమార్చిన సంఘటన శనివారం రాత్రి చిత్తూరు జిల్లా పెద్ద పంజాణి మండలం లింగాపురం పంచాయతీ మట్టిగానిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. గ్రామానికి చెందిన వెంకటరమణ(58), చెంగయ్య (55)లు అన్నదమ్ములు. వీరు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు. కాగా వారి కుటుంబానికి సంబంధించిన భూమి వ్యవహారంలో ఇటీవలే అన్నదమ్ముల మధ్య కొంత ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలిపారు. భూమి విక్రయించాలని అన్న అయిన వెంకటరమణ సిద పడగా చెంగయ్య అందుకు అంగీకరించలేదని సమాచారం. దీంతో రెండు రోజుల క్రితం గొడవ పడ్డ అన్నదమ్ములు పోలీసులను సైతం ఆశ్రయించారు. అయితే శనివారం మరోమారు అన్నదమ్ములు భూమి వ్యవహారంగా ఘర్షణకు దిగి వారివారి ఇళ్లకు చేరుకున్నారు. అయితే మద్యం మత్తులో ఉన్న అన్న వెంకటరమణ కత్తి తీసుకువెళ్లి తన తమ్ముడు అయిన చెంగయ్య మెడపై కత్తితో నరికేశాడు. దీంతో చెంగయ్య అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.

# తిరుమల సమాచారం

## భక్తులకు పారదర్శకంగా తాజా సమాచారం

### - వసతికల్పనలో గదుల ఖాళీ వివరాలు వెల్లడించాలి
### - సిఆర్ఒ తనిఖీల్లో టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాత వార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు పారదర్శకంగా గదుల ఖాళీలలు, వసతిసముదాయాల్లో లాకర్ల వివరాలు తాజా సమాచారం తెలిసేలా చూడాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. ఇక్కడే గదుల కోసం ముందస్తుగా పేర్లు నమోదుచేసుకునే భక్తులకు ఎప్పటికప్పుడు పూర్తి వివరాలు తెలిసే ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులు, ఇన్ఫర్మేషన్ కియోస్క్‌లను పనిచేసేలా చూడాలన్నారు. ఎక్కడెక్కడ ఎన్ని గదులు ఖాళీ ఉన్నాయి, లాకర్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయనే విషయం ప్రకటన చేస్తూ ఉండాలన్నారు. వారాంతం శనివారం తిరుమలలో సామాన్యభక్తుల రద్దీ పెరగడంతో వసతి కల్పనకు సంబంధించి టిటిడి డిప్యూటీ ఇఒ పి.హారీంద్రనాథ్, ఎస్ఇ 2 సత్యనారాయణ, ఇఇలు వేణుగోపాల్, శ్రీనివాసులుతో కలసి టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి తనిఖీలు చేశారు. తొలుత తిరుమలలోని సిఆర్ఒ (కేంద్రీయ విచారణ కార్యాలయం) సామాన్య భక్తులు గదులు పొందే విధానం, ఇక్కడ గదులు బుక్‌చేసుకునే వివరాలు పరిశీలించారు. ఎప్పటికప్పుడు తిరుమలలో భక్తులకు ఎన్ని గదులు ఖాళీగా ఉన్నాయి, అందుబాటులో ఉన్నాయనే సమాచారాన్ని ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గదుల లభ్యతను బట్టి వసతి కోసం నిరీక్షించే సామాన్యభక్తులకు కేటాయించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. అనంతరం సప్తగిరిసత్రాల్లో గదులను పరిశీలించారు. ఇక్కడ మంచాలు, పరుపులు, బాత్‌రూమ్‌లలో పరిశుభ్రత, స్విచ్‌బోర్డులు, జలప్రసాదం, దుప్పట్లను తనిఖీ చేసి వెంటనే ఆధునీకరించాలని సూచించారు. ఇక్కడ కర్నాటక, కళ్ళకురిచి యాత్రికులతో మాట్లాడి కౌంటర్ల వద్ద గదుల కేటాయింపు సేవలను, ముందుగా గదులు బుక్‌చేసుకునే విషయాలపై ఆరా తీశారు.

మంచి విధానం బావుందని, అయితే గదుల కేటాయింపు ఆలస్యమవుతోందని భక్తులు ఇఒ, అవనపు ఇఒ దృష్టికితీసుకువచ్చారు. ఈతనిఖీల్లో విజిలెన్స్ వింగ్ వీఎస్ఒ నెట్టంతులసీ వెంకటరామ్ కుమార్, వీఎస్ఒ అల్లం సురేంద్ర, ఎఇఒ నాయుడు పాల్గొన్నారు.

## కొండపై అనధికార హాకర్ల గొడవ

**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** బ్రతుకుదెరువుకోసం ఎక్కడెక్కడ నుండో వచ్చి తిరుమలలో అనధికారికంగా పలు రకాల వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు హాకర్లు గోడవపడ్డారు. శనివారం మధ్యాహ్నం నందకం సమీపంలో జరిగిన ఈ గొడవలో నల్గొండ,తిరుపతికి చెందిన హాకర్లు శ్రీనివాస్, శ్రీకాంత్ గాజుసీసాలతో దాడిచేసుకున్నారు. ఇద్దరూ కూడా సబ్బులు, నూనెలు, ఇతరత్రా చిన్నచిన్న వస్తువులు భక్తులకు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇద్దరూ కూడా అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాదాలు స్వీకరించి తిరుమలలోనే మకాంవేస్తారు. వ్యాపారంలో తేడాలతో ఈ గొడవకు దిగారు. ఇద్దరిపై తిరుమల 2టౌన్‌పోలీసులు కేసు నమోదు చేశారు. అనధికార హాకర్లను తరిమివేయాలని భక్తులు కోరుతున్నారు.

## అన్నప్రసాదాల నాణ్యత,రుచి మెరుగైంది

### - టిటిడి ఇఒ శ్యామలరావుతో భక్తులు



**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నెలరోజుల పరిశీలన, పర్య వేక్షణ.... వంటపాత్రల మార్పు, ఆధునిక పరికరాలు ఏర్పాటు వెరసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో భక్తులకు వడ్డిస్తున్న అన్నప్రసాదాలు నాణ్యత, రుచి మెరుగైందని పలువురు భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో అన్నం ఉడికీ ఉడకదని, గడ్డకట్టుకుపోయేదని, సాంబారులో కారంపొడి అధికంగా ఉండి మంచినీళ్ళులా ఉండేదని అసంతృప్తి చెందారు. అంతేగాక గత జులైలో టిటిడి ఇఒగా జె.శ్యామలరావు, ఆగస్ట్‌లో అదనపు ఇఒగా చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుండి అన్నప్రసాదాలు నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. దీనిఫలితంగా ప్రస్తుతం తిరుమలకు వస్తున్న భక్తులు నాణ్యతతో కూడిన అన్నం, సాంబారు. రుచికరంగా చిక్కటి మజ్జిగ,స్వీట్‌పొంగల్ నాణ్యతగా ఉన్నాయని కితాబిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, అన్నప్రసాదం అధికారులతో కలసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాదాలు తనిఖీ చేశారు. అక్కడ అప్పటికే అన్నప్రసాదాలు స్వీకరించిన భక్తులతో మమేకమై రుచి,నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. మరింత రుచి పెరిగిందని చెప్పడంతో భక్తుల్లాగా ఇఒ కూడా అన్నప్రసాదాలు స్వీకరించారు. అన్నం రుచిని పెంచడంతో ఇప్పుడంతా సంతృప్తికరంగా భక్తులు స్వీకరిస్తున్నట్లు ఇఒ తెలిపారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

### - శ్రీవారి సేవలో సుప్రీం జడ్జి పంకజ్‌మిట్టల్



**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి పంకజ్‌మిట్టల్ తెలిపారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు. ఆలయంలోపల భక్తిభావం ఉండేలా టిటిడి చక్కటి ఏర్పాట్లు చేయడం సంతోషం వ్యక్తం చేశారు.

## అందరికీ శుభాలు కలగాలి

### - తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం కేంద్రమంత్రి కృష్ణపాల్ గురుజార్, ఏపి రాష్ట్ర మం త్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, వాసంశెట్టి సుభాష్‌లు కలసి వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆలయానికి కొప్పెర హుండీ బహూకరణ

**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులు కానుకలు సమర్పించే కొప్పెర హుండీని తిరుపతి కొప్పెరవానిపల్లికిచెందిన కామినేని శ్రీనివాసులు బహుకరించారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల ముందు కొప్పెరను ఆలయానికి విరాళంగా సమర్పించడం ఆనవాయితీ.

కుటుంబంతో కలసి శుక్రవారం రాత్రి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి దాత అందజేశారు.

## ఎంత అమ్మారు? ఎవరు కొన్నారు?

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్‌పి. సిసోడియా శనివారం ఉత్తరాంధ్రలో పర్యటించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన విశాఖతోపాటు విజయనగరం జిల్లాలో అధికారులతో కలిసి పర్యటించి భూముల రికార్డుల్లో తేడాలను గుర్తించామని, వాటిపై చర్యలకు దిగాలనే ఆదేశాలు జారీ చేశామని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్‌పి సిసోడియా చెప్పారు.భోగాపురం సమీపంలో ఉన్న 22 ఎ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను ఆయన పరిశీలించారు. విజయనగరం జిల్లాలోభోగాపురం మండలం కొత్త మరడపాలెంసమీపంలో ఉన్న 22ఎ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను ఆర్‌పి సిసోడియా పరిశీలించారు. ఎఫ్‌సిఐ అడంగల్ తదితర భూముల రికార్డుల వివరాలను ఆర్డీఓ సూర్యకళను అడిగి తెల్సుకున్నారు.రైతులతో మాట్లాడి ఎవరు కొనుగోలుచేశారు? ఎంత భూమి కొనుగోలు చేశారు? అన్న అంశాలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భోగాపురం రెవెన్యూ కార్యాలయానికి వెళ్ళి పలు దస్త్రాల వివరాలను అడిగి వాటిని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూముల రికార్డుల్లో తేడాను గుర్తించామని, వాటిని సరిచేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. భూముల రికార్డులను పరిశీలించడానికి, రైతులు,ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రోజుకో జిల్లా చొప్పున పర్యటిస్తున్నట్టు ఆర్‌పి సిసోడియా తెలిపారు. దీనిలో భాగంగా విజయనగరం జిల్లాలో భోగాపురం మండలం పోలిపల్లి, బసవపాలెం గ్రామాలను సందర్శించామని, ఎఫ్‌సిఓ, పాత అంగల్, 22ఎ జాబితాలను పరిశీలించారు. పలు రికార్డుల్లో భూముల వర్గీకరణలో గుర్తించిన తేడాలను గుర్తించామని వాటిని సరిచేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. జిల్లాలో సుమారు 5,700 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేయడం జరిగిందని, దానిలో 191 ఎకరాలు వరకు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. నిబంధనల ప్రకారం ఫ్రీహోల్డ్ జరిగిందాలేదా?,రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగాయా? లేదా అన్నది కూడా పరిశీలన జరుగుతోందని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి సుమారు 80 వినతులను స్వీకరించామని,వాటన్నింటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని సిసోడియా తెలిపారు. అంతకు ముందు తహసీల్దార్ల సమీక్షలో మాట్లాడుతూ పేదలందరికి ఇల్లు పథకం కింద కేటాయించిన భూముల వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో సమర్పించాలని సిసోడియా ఆదేశించారు. ఈ పథకం కింద మొత్తం ఎంత భూమి కేటాయించారు. అందులో ఎంత ప్రభుత్వ భూమి, ఎంత డి పట్టాభూమి, ఎంత భూమిని కొనుగోలుచేసారు. ఎంత డబ్బు పరిహారంగా ఎంత డబ్బు చెల్లించారు. ఇళ్ళకోసం కేటాయించగా ఎంత భూమి మిగిలింది, లబ్ధి దారుల అర్హత వివరాలతో సహా నిర్దేశిత ప్రొఫార్మాలో రెవెన్యూ సదస్సుల లోపల సమర్పించాలని సూచించారు. గత 5 ఏళ్ళలో 22ఎకింద నోటిపై చేసిన భూముల వివరాలను, వెబ్‌లాండ్ మ్యూటేషన్ సేవల రిపోర్ట్‌లను మండల వారీగా పరిశీలించారు. రీ సర్వే అంశాలపై తహసీల్దార్లతో చర్చించారు. 20 ఏళ్ళ క్రితం వరకు ఫ్రీ హోల్డ్‌లో ఉన్న భూములను వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో అసైన్డ్ భూముల వివరాలను, రైతులకోసం, ఇళ్ళకోసం కేటాయించిన వాటి వివరాలను వేర్వేరుగా తహసీల్దార్లు నివేదికలు ఇవ్వాలని తెలిపారు.

### తహసీల్దార్ కార్యాలయాల్లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు:

సబ్ రిజిస్ట్రార్ రికార్డులలో ఉన్న వివరాలు తహసీల్దార్ రికార్డులలో ఉన్న వివరాలు ఒకటే ఉండాలన్నారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో రికార్డులకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా కార్యాలయాలకు అగ్నిప్రమాదాల నుంచి రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన భద్రత వ్యవస్థను ఏర్పరిచేందుకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో సిసి టివి కెమెరాలను ఏర్పాటుచేయాలని, రాత్రి వేళల్లో కార్యాలయాల వద్ద వాచ్‌మెన్‌లను నియమించాలన్నారు. రెవెన్యూ కార్యాలయాల్లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన భద్రత చర్యలను తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ కార్యాలయాల వద్ద అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పోలీస్ శాఖ వారితో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## గిరిజన సాంప్రదాయంలో

7వ పేజీ తరువాయి..

మండలంలోని పెదలబుడు పంచాయితీలోకి వచ్చే గిరిగ్రామ దర్శిని సందర్శించారు. గిరి గ్రామదర్శినిలో గిరిజన సంప్రదాయం ప్రకారం గిరిజన వస్త్రధారణ గావించిన జస్టిస్ దంపతుల వివాహ వేడుకలను అట్టహాసంగా నిర్వహించిన నిర్వాహకులను జస్టిస్ దంపతులు అభినందించారు. ఈకార్య క్రమంలో విశాఖ జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్ పోక్సో కోర్టు జడ్జి జి ఆనంద, అడిషనల్ జిల్లా జడ్జి పి గోవర్ధన గాజువాక సీనియర్ సివిల్ జడ్జి, ఈ రాజేంద్రబాబు, రెండవ అదనపు సివిల్ జడ్జికె సోని, రైల్వే కోర్టు మెజిస్ట్రేట్ కె ఆసిర్వాదరావ్, మూడవ అదనపు సివిల్ జడ్జి జె క్షితిక అనకాపల్లి ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జ్ జె స్వర్ణ జాయింట్ కలెక్టర్ డా.ఎం జె అభిషేక్ గౌడ్ ఐటీడీఏ పీవో వి అభిషేక్ అడిషనల్ ఎస్పీ ధీరజ్, డిఈఓ. బి పద్మావతి, అరకు తాసిల్దార్ వేణుగోపాల్ జిల్లా టూరిజం అధికారి దాసు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినిపై అత్యాచారం

7వ పేజీ తరువాయి..

చెప్పారు. మహిళలకు పని ప్రదేశాల్లో కళాశాలలో రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి మానవ మృగాలను వెంటనే ఉరిశిక్షతో కఠినంగా శిక్షించాలన్నారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. అప్పుడే ఇలాంటి దారుణమైన సంఘటనలు జరక్కుండా ఉంటాయన్నారు. కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన ఘటనపై యావత్ ప్రపంచం సానుభూతి వ్యక్తం చేస్తోందన్నారు. ఇటువంటి ఘటనల వల్ల మహిళల్లో భయాందోళనలు ఎక్కువ అవుతాయని పేర్కొన్నారు. కళాశాలల్లో పని ప్రదేశాల్లో మహిళలకు పూర్తి స్థాయి భద్రత కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలన్ని కోరారు.

## మార్కెట్లోకి సిట్రాన్ బసాల్ట్ కారు విడుదల



విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

ఆటోమొబైల్ రంగంలోఅగ్రగామిగా వెలుగొందుతున్న సిట్రాన్ కంపెనీ బసాల్ట్ పేరుతో కొత్త మోడల్ కారును మార్కెట్లోకి విడుదల చేసింది. ఫ్రెంచ్ దేశానికి చెందిన సిట్రాన్ బ్రాండ్ కార్లు గడిచిన రెండేళ్ల క్రితం భారత మార్కెట్లోకి దిగాయి. 1919లో ప్రారంభమైన ఈసంస్థ అంచెలంచెలుగా ఎదుగుతూ అన్ని దేశాల్లో విస్తరిస్తు ప్రస్తుతం భారతదేశంలో కస్టమర్ల విశ్వసనీయతతో అమ్మకాల్లో ముందంజలో నిలుస్తోంది. ఆక్సిజన్ గ్రూపుకు చెందిన నరసింహా నగర్ లో గల భారత ఆటోడీలర్స్ వ్యవహరిస్తున్న సిట్రాన్ షోరూమ్ లో శనివారం బసాల్ట్ ఎస్‌యువికూపే కారును మార్కెట్లోకి విడుదల చేయడం జరిగింది. ఈసందర్భంగా సంస్థ సీఈవో పి మధు మాట్లాడుతూ ఐదు ఆకర్షణీయమైన రంగుల్లో మూడు వేరియంట్లలో ఈ కారును డిజైన్ చేయడం జరిగిందన్నారు. కరూ.7.99 లక్షల ప్రారంభధరతో అమ్మకాలు మొదలుపెట్టామన్నారు. పెట్రోల్ తో నడిచే ఈ కారు మాన్యువల్ ఆటోమేటిక్ వెర్షన్ లో 19.8కిలోమీటర్లు మైలేజీతో బోల్డ్ డిజైన్తో 6ఎయిర్‌బ్యాగులతో పూర్తిరక్షణ, ఈకార్యక్రమంలో వందలాదిమంది కస్టమర్లతో పాటు పలు ఫైనాన్స్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు సిట్రాన్ షోరూం జనరల్ మేనేజర్ ఏ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనవాసుల మధ్య సెల్‌టవర్ వద్దు


### సెల్‌టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న ఆదర్శనగర్ వాసులు



ఆరిలోవ, ఆగస్టు 17, ప్రభాతవార్త

జనవాసుల మధ్య సెల్‌టవర్ నిర్మాణం చేపట్టవద్దని స్థానిక 10వ వార్డు ఆదర్శనగర్‌లో శనివారం స్థానికులు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే ఆదర్శనగర్‌లో నూతనంగా నిర్మించిన ఒక భవనంపై భవన యజమాని సెల్ టవర్ నిర్మాణం చేసేందుకు ఏర్పాటు చేయడంతో స్థానికులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ గందరగోళం పరిస్థితి నెలకొంది. ప్రతి ఏడాది వందల కొలది సెల్ టవర్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండడంతో రేడియేషన్ పెరిగి ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు. ఈ సెల్ టవర్ నుంచి వెలువడే రేడియేషన్ కారణంగా కారణం, మానసిక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. సెల్ టవర్‌కు 500 మీటర్ల వరకు దీని ప్రభావం అధికంగా ఉంటుందని, సెల్ టవర్స్ వలన చిన్న చిన్న పక్షులు కనుమరుగు అవుతున్నాయని, క్యాన్సర్‌తో పాటు మెదడు సంబంధిత వ్యాధులు, దీర్ఘకాలిక రోగాలు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సెల్‌టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలని లేని పక్షంలో భవనం ఎదుట ధర్నా చేపడతామని స్థానికులు హెచ్చరించారు. కార్పొరేటర్‌కు ఫిర్యాదులు...సెల్‌టవర్ నిర్మాణం వేగవంతం చేయడంతో ఆదర్శనగర్ వాసులు స్థానిక వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మికు తెలియజేశారు. దీంతో వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్ భవనం వద్దకు చేరుకొని స్థానికులతో చర్చించారు. పెరుగుతున్న సెల్ ఫోన్ వినియోగంతో సెల్ టవర్ల నిర్మాణాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని, దీని కారణంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## ఉత్తమ జాతీయ సేవా పథకం అధికారి అవార్డు అందుకున్న డాక్టర్ ప్రతాప్



విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

డా.వివస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి వి ప్రతాప్ కు 2022-23సంవత్సరానికి గాను విశాఖ జిల్లా స్థాయి ఉత్తమ ప్రోగ్రాం అధికారి అవార్డు లభించింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఏయూ బాస్కెట్ బాల్ గ్రౌండ్‌లో జరిగిన సంబరాల్లో భాగంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి శశిభూషణరావు డా. ప్రతాప్‌ను శాలువా మెమెంటో మెడల్ ప్రశంసా పత్రంతో ప్రత్యేకంగా అభినందించారని కళాశాల ప్రిన్సిపల్ డా. ఐ విజయబాబు తెలియజేశారు. ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రంలో ప్రజలకు తెలియజేసినందుకుగాను రక్తదానం స్వచ్ఛభారత్ మహిళా సాధికారత తదితరఅంశాలలో విశేష కృషి చేసినందుకుగాను రక్తదానం స్వచ్ఛభారత్ మహిళా సాధికారత తదితర అంశాలలో విశేష కృషి చేసినందుకుగాను ఈ అవార్డు లభించింది. ఈసందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ జయ జాతీయ సేవా పథకం అధికారులు డా.పోలా ఉమామహేశ్వరరావు డా. సామ్యూల్ డేవిడ్ రాజ్, డా. బి లక్ష్మి తదితరులు డాక్టర్ ప్రతాపను అభినందించారు.

## సర్పంచ్ కుటుంబీకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు



రాజవొమ్మంగి, ఆగస్టు 17, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయితీ సర్పంచ్ కుంజం కాంతం గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. శనివారం బలిపికాపు గ్రామంలో గల వారి స్వగృహంలో సర్పంచ్ భర్త, కుమారుడు అర్జున్‌ను మాజీఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పరామర్శించారు. సర్పంచ్ కాంతం ఆకాలమరణం పార్టీకి లోటు అని ధనలక్ష్మి అన్నారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపీపి గోము వెంకటలక్ష్మి, అడ్డతీగల జెడ్పీటీసీ మద్దాల వీర్రాజు, తంటికొండ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి, లాగరాయి సర్పంచ్ మిరియాల గణేష్, వైసీపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, వైసీపి నాయకులు కనిగిరి దుర్గాప్రసాద్,నాగులపల్లి కుశరాజు పాల్గొన్నారు.

## కోల్‌కత్తా జూనియర డాక్టర్ హత్యపై జిమ్సర్ వైద్యుల నిరసన



విశాఖపట్నం ఆగస్టు 17, ప్రభాతవార్త

కోల్‌కత్తా ఘటన అత్యంత హేయమని బాధ్యులను ఇప్పటివరకు గురి ంచకపోవడం వైద్యులకు తగిన భద్రత రక్షణ లేకపోవడం అన్యాయమని నిరసన వ్యక్తం చేస్తూ గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్యులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్ పై హత్యాచారం ఘటనపై దేశంలో వైద్యులంతా ఐక్యమై నిరసన వెలిబుచ్చుతున్న నేపథ్యంలో జిమ్సర్ పీజీ వైద్య విద్యార్థులు జూనియర్ వైద్యులు గీతంలో ర్యాలీని నిర్వహించారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినాదించారు.

## కోల్‌కతా ఘటనపై కొనసాగుతున్న డాక్టర్లు నిరసనలు

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా వైద్యుల అందోళన కొనసాగుతోంది. నిరసనలు రోజురోజుకి ఉద్భతమవుతున్నాయి. వైద్యులంత ఐక్యమై రోడ్డెక్కారు. శనివారం వైద్యులు కెజిహెచ్ నుండి ర్యాలీగా జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. తమకు న్యాయం చెయ్యాలని, రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. వైద్య సేవలు నిలిపివేసి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వైద్యురాలిపై ఆఘాయిత్యానికి నిరసనగా ఐఎంఏ 24గంటల బంద్ ప్రకటించింది.భాధితురాలికి న్యాయం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తోపాటు అత్యవసర సేవలు వినహా అన్ని సేవలు నిలిపివేసారు. కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఏపి జూనియర్ డాక్టర్ల సంఘం , ఇండియన్ మెడియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ డాక్టర్లు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగారు. పలుచోట్ల నిరసనలు, కొవ్వొత్తుల ర్యాలీలు చేశారు. వారికి ప్రభుత్వం తోపాటు రాజకీయనాయకులు, ప్రజా సంఘాల నేతలు మద్దతు తెలిపారు. విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి చంపడం సభ్య సమాజం తలదించుకునేలా చేసిదన్నారు. ఈ నేపథ్యంలో వైద్యులు నిరసనకు దిగారు. అత్యవసర సేవలు మినహా మిగతా సేవలను నిలిపివేశారు. వైద్యులకు రక్షణ కల్పించాలని బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వైద్య సిబ్బంది కోసం కొత్త చట్టం తేవాలని కోరారు. ఆదివారం ఉదయం 6గంటల వరకు తమ నిరసనలు కొనసాగిస్తూన్నారు. విశాఖలో ని కెజీహెచ్ వద్ద వైద్య సేవాలను నిలిపివేసి సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులు ఔట్‌పేషెంట్ సేవల్ని కూడా బహిస్కరించారు. డాక్టర్ల నిరసనకు ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మద్దతు తెలియజేశారు. నిరసన శిబిరంలో డాక్టర్లతో కలిసి కూరోచని వారి డిమాండ్లు తెలుసుకున్నారు. హత్య చేసిన కామాందులను కఠినంగా శిక్షించాలి, బాలికలు మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు దాడులు అత్యాచారాలను అరికట్టాలని వైద్యులు డిమాండ్ చేశారు. నేరానికి పాల్పడిన వారికి కఠిన శిక్షలు పడేలా చూడలని ఆసుపత్రులలో డ్యూటీ లో ఉన్న వైద్యులకు వైద్యసిబ్బందికి తగిన రక్షణ కల్పించే విధంగా చట్టాలు ఉండాలని వారు కోరారు.

## పోలీసు బందోబస్తుతో ఉత్కంఠంగా సాగిన రాజవొమ్మంగి విద్యాకమిటీ ఎన్నికలు

### పలు పాఠశాలల వద్ద పోలీసు బందోబస్తు



రాజవొమ్మంగి, అగష్టు 17, ప్రభాతవార్త

శనివారం రాజవొమ్మంగి మండలంలో గల 97 పాఠశాలలకు విద్యాకమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాకమిటీ ఎన్నికలు రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ వెంకయ్యల పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు మద్య ఉత్కంఠంగా సాగింది. మండలంలో గల అన్ని పాఠశాలల కంటే ఈపాఠశాల ఎన్నికపైనే అందరూ దృష్టి సారించారు. మూడో తరగతి నుండి పదోతరగతి వరకూ 620 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. పాఠశాల గేటు వద్ద ఓటర్లు జాబితాల్లో పేర్లను పరిశీలించి వారి సెల్‌ఫోన్ తీసుకుని ఓటు వేయడానికి అనుమతించారు. ఉదయం ఎనిమిది గంటలు నుండి సాయంత్రం నాలుగు గంటలు వరకూఎన్నికలు ఉత్కంఠంగా జరిగాయి. రాజవొమ్మంగి ఇన్‌చార్జి తహశీల్దారు అల్లి సత్యనారాయణ, యంఇఓలు సత్యనారాయణదొర, సూరయ్యరెడ్డి,సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ వెంకయ్యలు ప్రతీ తరగతి గది వద్ద ప్రత్యేకంగా ఉండి ఎన్నికలను జరిపించారు. మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు బలపర్చిన మరిచర్ల శ్రీనివాస్‌ను చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వైస్‌చైర్మన్‌గా మిరియాల వెంకటరమణ ఎన్నికయ్యారు, మెంబర్లునుండి చివర వరకూ రహస్య ఓటింగు పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. చైర్మన్, వైస్ చైర్మన్లును జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, రవికుమార్ దంపతులు సత్కరించారు. రాజవొ మ్మంగి ఎపిఆర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, వైస్ ప్రిన్సిపాల్ అడపా వీరబాబు పర్యవేక్షణలో ఓటింగు పద్ధతిలో చైర్మన్‌గా చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన పొట్టబోయిన అచ్చియ్యమ్మ, వైస్‌చైర్మన్‌గా ఈక విజయపార్వతిలు, 15 మంది మెంబర్లు ఎన్నికయ్యారు. దూసరపాము యంపిపి పాఠశాలలో సర్పంచ్ చీడి శివ, మంతెన ముసలయ్య, స్థానికులు బలపర్చిన అభ్యర్థులు యంపిపి స్కూల్ చైర్మన్ కనిగిరి లచ్చారావు, వైస్‌చైర్మన్‌గా మరిసే లావణ్యలను ఎన్నుకున్నారు. జెడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసు బందోబస్తు మద్య ఎన్నికలు జరిగాయి. సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, పెద్దలు గణజాల తాతారావు, అడపా కామేశ్వరరావు, శింగిరెడ్డి రవి, వాశంశెట్టి గంగాధర్, తెడ్ల రాంబాబు, తల్లిదం డ్రులు ఐక్యంగా కలిసి ఏకగ్రీవంగా 24 మంది మెంబర్లు, చైర్మన్‌గా అడపా మల్లేశ్వరరావు, వైస్‌చైర్మన్‌గా పిప్పల అనూషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అన్ని పాఠశాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

## ఎమ్మెల్సీ బొత్సకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



జగదాంబ, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ ను విశాఖనగరంలోని ఆయన నివాసంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్పొరేటర్లు పివి సురేష్, ముర్రు వాణి, నానాజీ, గుండపు నాగేశ్వరరావు, జాన్‌వెస్లీ, వార్డు అధ్యక్షులు దొడ్డికిరణ్, రేవల్ల సత్యనారాయణ, వాసు, అప్పలస్వామినాయుడు, బాకీ, శ్యామ్‌కుమార్‌రెడ్డి, ఆడారి హారీష్, పూండి, మల్లేశ్వరరావు, ఎల్లపు, వెంకటేశ్వరరావు, దొడ్డి, సతీష్,సంపత్,ఖాన్, శ్యామ్, అప్పలరాజులతోకలిసి మాజీ ఎమ్మెల్యే విజయప్రసాద్ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.

## చింతూరు ఐటిడిఏ ముందు వైద్యుల ధర్నా - ర్యాలీ



చింతూరు ఆగష్టు17 ప్రభాతవార్త

వైద్యులపై జరుగుతున్న దాడులకు ఖండించాలని,ఆరోగ్య సంరక్షణ నిపుణుల కోసం సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్టును అమలుచేయాలని డిమాండ్ చేశారు.కోల్‌కత్త వైద్య కళాశాలలో వైద్య విద్యార్థిని హత్య,అత్యాచారం ఘటన హేయమైన ఘటన అని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని,పూర్తి స్థాయి విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ డిప్యూటి డియంఅండ్‌హెచ్‌వో పుల్లయ్య,చింతూరు సిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి కోటిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు, వైద్యఆరోగ్య సిబ్బంది శనివారం చింతూరు ఐటిడిఎ ముందు ధర్నా నిర్వహించారు. చింతూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా విధులకు దూరంగా వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆందోళనకు దిగటంతో రోగులు కొంత మేర ఇబ్బంది పడాల్సి పరిస్థితి నెలకొంది.రక్షణ కల్పించాలని వారు చేస్తున్న డిమాండ్‌ను పరిష్కరించే దిశగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు ఉండాలన్నదే వారి డిమాండ్.

## వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### వైద్యులు, వైద్య సిబ్బంది డిమాండ్ - ఒకరోజు నిలిచిపోయిన ఒపిసేవలు



కూనవరం, ఆగష్టు 17, ప్రభాతవార్త:

కలకత్తా వైద్య విద్యార్థినిపై అత్యాచారం జరిపి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ అల్లూరి జిల్లా కూనవరం కోతులగుట్ట సిహెచ్‌సి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఒపి సేవలను నిలిపి వేసి నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.మహేష్‌బాబు మాట్లాడుతూ విధుల్లో ఉన్న ఓ మహిళా పిజి వైద్య విద్యార్థినిపై క్రూరంగా అత్యాచారం చేయడమే కాకుండా హత్య చేసి చంపడం దారుణమని అన్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. వైద్యులకు, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించేలా ప్రభుత్వం చట్టాలను తీసుకురావాలని అన్నారు. ఐఎంఐ ఆదేశాల మేరకు ఓపి నిలుపుదల చేసి బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ సి.శ్వేత, వైద్యులు డాక్టర్ సి.తేజ, డాక్టర్ బి.వివేక్ నాయక్, హెడ్‌నర్సు బి.బొజ్జి, ఫార్మా ఆఫీసర్ టి. జోగారావు, ఎన్‌ఆర్‌సి కౌన్సిలర్ కె.రమేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, వైద్య సిబ్బంది దేవి ప్రసన్న, టి.నగేష్, సుహాసిని, పావని, సాయమ్మ, రవితేజ, ఆరోగ్యమిత్ర సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

## అక్రమ పొగాకు వ్యాపారం నుంచి భారతదేశానికి విముక్తి కల్పిస్తామని ప్రతిజ్ఞ

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ భారతదేశ అనుబంధ సంస్థ ఐపిఎం ఇండియా, ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు వినియోగదారులనపు రక్షించేందుకు అక్రమ పొగాకు వ్యాపార నిరోధానికి తన నిబద్ధతనుబలపరుస్తుంది.ఇటువంటి అక్రమ విక్రయాలు కాలక్రమేణా పెరుగతూనే ఉన్నాయి. అలాగే 2022ఫిక్కి క్యాస్కేడ్ అధ్యయనం ప్రకారం భారతదేశంలో అక్రమ సిగరెట్లు మొత్తం మార్కెట్ 22,930 కోట్లుగా అంచనా వేయబడింది నివేదకల ప్రకారం ప్రభుత్వానికి ఇది భారీ నష్టం కాలికట్ ఎయిర్‌పోర్ట్ ఫరీదాబా ద్ అమృత్‌సర్ ఇండోర్‌లు కస్టమ్స్ పోలీసులు డిఆర్ఐ అధికారులు పలు చోట్ల అక్రమ సిగరెట్లను జప్తు చేసుకు న్నారు. యూరోమానిటర్ ఇంటర్నేషనల్ మొక్క 2023 నివేదిక ప్రకారం భారతదేశంలో అక్రమ సిగరెట్ల పరి మాణంలో బిలియన్ స్టిక్‌లకు దేశాల అనంతరం ఉంది.బ్లాక్‌మార్కెట్ రూపొందించే పోకడలపై నిఘాను భాగ స్వామ్యం చేయడం మా ఉత్పత్తులను రక్షించుకునేందుకు మేము ఉపయోగించే వినూత్న ప్రయాణీకరణ, భద్రతా లక్షణాలపై అదికారులకు శిక్షణ ఇస్తున్నాయి అని వివరించారు.ప్రపంచవ్యాప్తంగా అక్రమ వ్యాపారాన్ని నిరోధి ంచేందుకు పిఎంఐ వ్యూహం 5కీలకమైన రంగాలపై దృష్టి సారిస్తుంది. పరిశోధన మేధస్సు సరఫరా గొలుసును రక్షించడం, భాగస్వామ్యాలు చట్ట అమలుతో సహకారం అవగాహన పెంచడం స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులను ప్రొఫైల్ చేయడం జరిగింది.

## ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్‌ని సందర్శించిన జాయింట్ సెక్రటరీ



మధురవాడ, ఆగస్టు 17, ప్రభాతవార్త

ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ విశాఖ పూడి హరిప్రసాద్ రక్షణ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్ న్యూ ఢీల్లీ పర్యటనను విజయవంతంగా నిర్వహించింది. ఈపర్యాటనలో సాయుధబలగాల పునరావాసం కోసం డిజిఆర్ నిర్వహించిన ఫ్రీ రిలీజ్ కోర్సులలో నమోదు చేసుకున్న విద్యార్థులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా హరిప్రసాద్ డిప్లోమా ఇన్ అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సు నుంచి విద్యార్థులతో సంభాషించారు. సైన్యం నేవీ వైమానికి దళానికి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యార్థులు పదవీ విరమణ తర్వాత పౌర వృత్తికి మారడం గురించి వారి ఆందోళనలు ప్రశ్నలను వ్యక్తం చేశారు. శ్రీహరిప్రసాద్ మనోవేదనలను సావధానంగా విని నిజమైన ప్రుయోజనాలను పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా డిఫెన్స్ విద్యార్థుల ప్రయోజనం కోసం క్యాంపస్‌లో హాస్టల్ సౌకర్యాలు మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయమని ఇన్‌స్టిట్యూట్ చేసిన అబ్యర్ధనకు జాయింట్ సెక్రటరీ సానుకూలంగా స్పందించడం సమావేశం యొక్క ముఖ్య ఫలితాలలో ఒకటి. ఈసమావేశంలో ఏయూ స్కూల్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అనుబంధ ప్రొఫెసర్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ ఇనిస్టిట్యూట్‌లోని అసోసియేట్ లెక్చరర్ ఎన్ పార్థసారధి డిప్లొమా ఇన్ అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.విజయవంతమైన పర్యటన ఫలవంతమైన చర్చలు విశాఖలోని ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న సాయుధ దళాల సిబ్బందికి రక్షణ మంత్రిత్వ శాఖ అందించిన సహాయాన్ని బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు.

## జీవీఎంసీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో...

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూముల వర్గీకరణతో కూడిన ప్రత్యేక మ్యాప్ తయారు చేయాలని జిల్లా రెవెన్యూ, జీవీఎంసీ అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా ఆదేశించారు. ముందుగా ఆయన విశాఖ, విజయనగరం జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా పర్యటనలో భాగంగా తహశీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ రెవెన్యూ విభాగాల అధికారులతో కలెక్టరేట్ సమావేశం హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లే ఆవుట్ల అప్రూవల్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సరస్సులు, కాలువలు ఉండే ప్రాంతాల్లో ఒకటికి రెండు సార్లు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. భూముల రిజిస్ట్రేషన్, 22ఏ, డి.నోటిఫైడ్, భూసేకరణ, సమీకరణ, ఫ్రీహోల్డ్, డిజిటలైజేషన్, జాయింట్ ఎల్.పి.ఎం.ల రూపకల్పన, ఇతర రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనప్పుడు స్థానికంగా అనుసరిస్తున్న విధానాల గురించి, ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. 22ఏ పరిధి నుంచి తొలగించినవి, ఫ్రీ హోల్డ్ చేసిన భూముల వివరాలపై ఆరా తీశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులపై స్థానిక అధికారులు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రికార్డుల డిజిటలైజేషన్ ద్వారా ప్రభుత్వ భూములను కాపాడుకునే అవకాశం ఉందని, ఆ దిశగా అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఉండే భూములను వర్గీకరిస్తూ, జివిఎంసి రెవెన్యూ విభాగంకలిసి మా ్యప్‌రూపొందించాలని, ఒక్కరకం భూమికి ఒక్కో రకం రంగుచూపిస్తూ మ్యాప్ ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. వాటిని జిపిఎస్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. రికార్డుల తయారీలో రెవెన్యూ, అర్బన్‌ల్యాండ్ విభాగం, రిజిస్ట్రేషన్ శాఖలు సమన్వయం వహించాలని, అందరి వద్దా ఒకేలాంటి రికార్డు ఉండేలా తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి 3డి మ్యాపింగ్ రూపొందించాలని, వీలుంటే, ఎఐ టెక్నాలజీ సహాయాన్ని తీసుకోవాలని ఆర్పి.సిసోడియా చెపాపరు. రికార్డులు ఓవర్ ల్యాపింగ్ కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఆధునిక యుగంలో ఉన్నాంకాబట్టి..ఆ దిశగానే ఆలోచిస్తూ ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అధికారులకు హితవు పలికారు.

### సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలకు కనీస వసతులు కల్పించాలి:

రిజిస్ట్రేషన్, ఇతర అవసరాల కోసం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అక్కడ కనీసం వసతులు కల్పించాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్పి సిసోడియా సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులకు, ప్రజలకు మధ్య అడ్డుగోడలు సరికాదని, వారిని బయటే నిల్చోబెట్టి పనులు చేయడం సరికాదని పేర్కొన్నారు. వారిని కూర్చోబెట్టి పనిచేయాలని, వారిని మర్యాదపూర్వకంగా చూడాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు.

### రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలి: జిల్లాకలెక్టర్:

సమావేశంలో భాగంగా వివిధ అంశాలపై జిల్లాకలెక్టర్‌ఎంఎన్ హరేంధిరప్రసాద్ అధికారులకు దిశ్శానిర్దేశం చేసారు.న 22ఎలో చేస్తున్న ప్రక్రియలకు సంబంధించి ఎప్పటికపుపడు వివరాలను అప్డేట్ చేయాలని సూచించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, అర్బన్ ల్యాండ్ విభాగం రూపొందిస్తున్న రికార్డుల వివరాల్లో తారతమ్యం లేకుండా చూసుకోవాలని ఆయా విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, విశాఖపట్నం, భీమిలి ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్,సీతారాం మూర్తి, జిల్లా రిజిస్ట్రార్ సృజన, వివిధ మండలాల తహశీల్దార్లు, జివిఎంసి, విఎంఆర్‌డిఎ రెవెన్యూ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపిలో పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శనివారం విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, విశాఖ జిల్లాలో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు.

## కోలాహలంగా ఎస్ఎంసి ఎన్నికలు..!



### బాలారంలో రహస్యఓటింగ్..గురుకులంలో ఏకగ్రీవం

కొయ్యూరు, ఆగష్టు17, ప్రభాతవార్త

శనివారం మండలంలోని పలుపాఠశాలల్లో ఎస్ఎంసి(స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి) ఎన్నికలు కోలాహలంగా సాగాయి. పాఠశాలల యాజమాన్యాల పిలుపుమేరకు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పలుప్రాథమిక, ఉన్నత, గిరిజనసంక్షేమపాఠశాలల్లో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవంగా సాగాయి. బాలరంలో హెచం అప్పనకన్నారావు నేతృత్వంలో రహస్యపద్ధతితో ఓటింగ్‌జరగ్గా ఇందనవరహాలబాబు చైర్మన్‌గానూ, కాకరవరలక్ష్మి వైస్‌చైర్మన్‌గా ఎన్నికయ్యారు. కొయ్యూరు గురుకుల పాఠశాలలో ఎన్నికలు పండగవాతావరణంలో సాగాయి. ప్రిన్సిపాల్ మోహన్, సిబ్బంది నేతృత్వంలో 18మంది కమిటిసభ్యులు ఎన్నికై, వారు చైర్మన్‌గా మొట్టడంవలసయ్యదొరను, వైస్‌చైర్మన్‌గా బి.నూకరత్నంలను ఎన్నుకున్నారు. అలాగే రాజేంద్రపాలెం ప్రాథమికపాఠశాల, కెజిబివి, కొయ్యూరు సిఎహెచ్‌స్కూలు, ప్రభుత్వోన్నతపాఠశాల తదితర మండలంలోని పలుపాఠశాలల్లో ఆయా పాఠశాలల యాజమాన్యాల నేతృత్వంలో ఎస్ఎంసిఎన్నికలు నిర్వహించారు.

## సహాయం అందించడం ద్వారా సాధికారత:

### -క్లౌడ్ బ్రిడ్జి సిఇఒ అరుణ్ వెల్లంకి



జగదాంబ, ఆగస్టు 17, ప్రభాతవార్త

క్లౌడ్ బ్రిడ్జవద్ద,సంఘం పట్ల మా నిబద్ధత వ్యాపారానికి మించి విస్తరించిందని వైజాగ్‌లోని శ్రీశాంతి ఆశ్రమంలో మా సిఎస్ఆర్ చొరవను పంచుకోవడానికి మేము గర్విస్తున్నామని క్లౌడ్ బ్రిడ్జ సిఇఒ అరుణ్ వెల్లంకి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన మా బృంద సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వంద మంది నమ్మశక్యంకాని చెవిటి, మూగ పిల్లలకు బ్యాక్ ప్యాక్‌లూహార పదార్థాలను విరాళంగా అందించిన ఘనత మాకు దక్కిందన్నారు. భవిష్యత్‌లో కూడా ఆ పిల్లల నైపుణ్యాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు కొనసాగిస్తామని సిఇఒ అరుణ్ వెల్లంకి హామీ ఇచ్చారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, APPURUBOTU VENKU NAIDU S/O APPURUBOTHU APPAYYA R/O 2-74, CHILAKAPALEM, ETCHERLA, SRIKAKULAM, changing my name from APPURUBOTU VENKU NAIDU to APPURUBOTHU VENKU NAIDU S/O APPURUBOTHU APPAYYA henceforth being called as **APPURUBOTHU VENKU NAIDU** for all purposes. (Ro.No.19906)

★ I, MADHUSUDANO BISOI S/O DURJYODHAN BISOI, R/O 1-273, KARJI STREET, MANIKYAPURAM, SRIKAKULAM, changing my name from MADHUSUDANO BISOI to MADHUSUDAN BISOI S/O DURJYODHAN BISOI henceforth being called as **MADHUSUDAN BISOI** for all purposes. (Ro.No.19907)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 90402 13668.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది.23-08-2024 శుక్రవారం మ. 3.00 గం||లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 095516630001453 | సిహెచ్. పైడి రాజు, తండ్రి: గురువులు, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం-530044 | 17 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 23-08-2024 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.
తేది: 18.08.2024 సం/- బ్రాంచ్ మేనేజర్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మాధవధార బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 8355805861.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 23-08-2024 శుక్రవారం మ. 3.00 గం||లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాధవధార బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 178616630000457 | దండ అప్పారావు, తండ్రి: ప్రసాద్, 39-34-85, మురళీపాలెం, విశాఖపట్నం-530018 | 10 గ్రాములు |
| 178616540000142 | కోటంరాజు సన్యాసి రాజు, మాధవధార ఉడాకాలనీ, విశాఖపట్నం - 530007 | 15.50 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 23-08-2024 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "మాధవధార బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.
తేది: 18.08.2024 సం/- బ్రాంచ్ మేనేజర్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం, 18 ఆగస్టు, 2024




# మహిళల భద్రతపై ప్రత్యేక పాలసీలు అవసరం

## విశాఖ ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

పశ్చిమ బెంగాల్ జూనియర్ వైద్యురాలిపై జరిగిన సంఘటన హృదయాన్ని కలిచివేసింది అని ఎంపీ శ్రీభరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డాక్టర్ రాధా గోవిందాకర్ బెంగాల్ పేదలకు ఆరోగ్య సంరక్షణ అందించాలనే లక్ష్యంతో స్థాపించిన ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో ఇలాంటి ఘోర సంఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరమని ఇలాంటి హృదయ విదారక సంఘటనలు ఆయనకు ఆత్మక్షోభ కలిగిస్తాయి అని శ్రీభరత్ అన్నారు. మహిళల భద్రత మనందరి బాధ్యత అనిగుర్తిస్తూ ఆసుపత్రులు పని ప్రదేశాలు మహిళలు భయంలేకుండా సురక్షితంగా ఉండేలా చర్యలు చేపట్టాలి అని ఆయన అన్నారు. నిందితులకుతక్షణమే చట్టపరమైన శిక్షలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక భాధ్యతగల ఎంపీగా మహిళలు హక్కులు , గౌరవాన్ని కాపాడే విధానాలు, చట్టాలు రూపొందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందని ఎక్స్‌లో పేర్కొన్నారు.

### కోల్‌కతా ఘటనపై కొనసాగుతున్న

# డాక్టర్ల నిరసనలు

- నల్ల బ్యాడ్జిలతో జూడాల ర్యాలీ
- ఐఎంఏ పిలుపుతో ఓపీ బహిష్కరణ
- జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా






6లో

### జీవీఎంసీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో

# భూ సమస్యలకు పరిష్కారం




6లో

భూ ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపడతాం -రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా

## ఎంత అమ్మారు? ఎవరు కొన్నారు?

అసైన్డ్ భూముల లావాదేవీలపై సిసోడియా ఆరా 6లో

### ఉపాధ్యాయుల మృతి పట్ల

# నారా లోకేష్ దిగ్భ్రాంతి



విశాఖపట్నం, ప్రభాతవార్త

మన్యం జిల్లాలో సరాయి వలస వాగు ప్రవాహంలో కొట్టుకుపోయిన ఉపాధ్యాయుల మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతులకు కన్నీటి నివాళులు అర్పిస్తున్నానని వారి కుటుంబాలను అన్ని విధాలా ప్రభుత్వం అదుకుంటుందని ఆయన తెలిపారు.

# ఘనంగా స్వామివారి తిరువీధి ఉత్సవం





8లో

### వైద్య విద్యార్థినిపై అత్యాచారం

# హత్య అత్యంత పాశవికం



- నిందితులను కఠినంగా శిక్షించాలి
- డాక్టర్ల ధర్నాకు ఎమ్మెల్యే వంశీకృష్ణ మద్దతు

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

కోల్‌కత్తాలో ఆర్‌జికార్ మెడికల్ కాలేజి పీజీ విద్యార్థినిపై జరిగిన అత్యాచారం హత్య పాశవిక చర్యని, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. వైద్య విద్యార్థినిపై జరిగిన అమానుష అత్యాచార హత్యకు నిరసనకు వైద్యులు జూనియర్ వైద్యులు చేపట్టిన ధర్నాకు శనివారం ఆయన మద్దతు తెలిపారు ఈసందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ రోగుల ప్రాణాలు రక్షించే వైద్యులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు వుందిన చెప్పారు. నిరంతరం రోగులకు సేవలు అందించే వైద్యులపై దాడులు చేయడం అమానుష చర్యని తెలిపారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో వైద్య విద్యను అభ్యసిస్తున్న ఆర్‌జికార్ విద్యార్థినిపై కొందరు సైకోలో మానవ మృగాల్లో విరుచుకుపడి అత్యాచారం చేయడం అత్యంత దురదృష్టకరమని మిగతా 6లో

### గిరిజన సాంప్రదాయంలో

# సుప్రీంకోర్టు జడ్జి వివాహం

అరుకులోయ అందాలు అద్భుతం : జస్టిస్ జెకె మహేశ్వరి



అరకులోయ ఆగస్టు 17, ప్రభాతవార్త

ఆంధ్ర ఊటీ అందాల అరుకులోయ అందాలు అద్భుతంగా ఉన్నాయని సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ జెకె మహేశ్వరి కొనియాడారు. శనివారం జస్టిస్ దంపతులు అరకులోయలో పర్యటించారు. రైలులో అరకు చేరుకున్న జస్టిస్ దంపతులకు సంయుక్త కలెక్టర్ డా.ఎంజె అభిషేక్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ ఘన స్వాగతం పలికారు. ముందుగా రైల్వే అతిధి గృహానికి చేరుకున్న జస్టిస్ దంపతుల గిరిజన మ్యూజియం సందర్శించారు అక్కడ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను తిలకించి మంత్రముగ్ధులయ్యారు. అనంతరం మిగతా 6లో

### ఏపీలో పలు ప్రాంతాల్లో

# మోస్తరు వర్షాలు కురిసే అవకాశం



6లో

### గుక్కెడు నీటికోసం..

# కొండంత కష్టం



8లో

### వాహనదారులు బిఐఎస్ మార్క్ కలిగిన

# హెల్మెట్లు మాత్రమే వినియోగించాలి

## జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్



అనకాపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త

జిల్లాలో ద్విచక్ర వాహనాలను వినియోగించే వాహన దారులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ కలిగిన హెల్మెట్లను మాత్రమే వినియోగించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి.మనోహర్ తెలిపారు. బిఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) మార్కు కలిగిన హెల్మెట్లు చట్టబద్ధమైనవి సురక్షితమైనవిగా వాహనదారులు పరిగణించాలని ఆయన కోరారు. బిఐఎస్ స్టాండర్స్ లేని హెల్మెట్లు ధరించకుండా వాహనాలు నడిపే వారిని గుర్తించి హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించడంతోపాటు జరిమానా లను విధిస్తామన్నారు. వాహనదారులలో రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు బిఐఎస్ స్టాండర్డ్ కలిగిన హెల్మెట్లు మాత్రమే వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావుకు "ఇంటర్నేషనల్ గౌరవ డాక్టరేట్"




-శుభాకాంక్షలు తెలియజేసిన పారిశ్రామిక ప్రాంతవాసులు

గాజువాక, ఆగస్టు, 17, ప్రభాతవార్త

జీవీఎంసీ 40వ వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు కు ఇంటర్నేషనల్ గ్లోబల్ ప్రైస్ యూనివర్సిటీ (అమెరికా)వారు ఇంటర్నేషనల్ డాక్టరేట్ ప్రదానం చేసారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని దోమన చిన్నారావు చారిటబుల్ ట్రస్ట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని విశాఖ పబ్లిక్ లైబ్రరీ లో జరిగిన కార్యక్రమంలో కె జి హెచ్ మాజీ సూపరెండెంట్ అర్జున,జీవీఎంసీ జోన్ -5 జోనల్ కమీషనర్ ఆర్ జి వి క్రిష్ణ చేతుల మీదుగా నాగేశ్వరరావు కు డాక్టరెట్ ను ప్రధానం చేసారు. జి ఎన్ ఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సం.లుగా గుండపు నాగేశ్వరావు అందిస్తున్న ప్రజా సేవ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ డాక్టరేట్ ను ప్రదానంచేసున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నాగేశ్వరావుకు డాక్టరేట్ రావడంతో జి ఎన్ ఆర్ యువ సేన,అభిమానులు, స్నేహితులు, బంధువులు, కుటుంబసభ్యులతో పాటు పశ్చిమ నియోజకవర్గంలోని,నగరంలోని పలు రాజకీయ పార్టీనేతలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందిస్తూ ప్రజా సేవ,సామాజిక సేవ కార్యక్రమాలను అందిస్తున్నానని, గతంలో సేవ రత్న అవార్డు కూడా దక్కిందని తెలిపారు. ఈ పురస్కారంతో మరింత భాధ్యత పెరిగిందని మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యన్నారాయణ,నగరంలోని పలువురు ప్రముఖులు,ట్రస్ట్ ప్రతినిధులు దోమాన చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## బొర్రా అందాలకు సుప్రీంకోర్టు జడ్జి జేకే. మహేశ్వరీ ఫిదా

అనంతగిరి, ఆగస్టు, 17, ప్రభాతవాం



మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రాగుహలను సుప్రీంకోర్టు జడ్జీ జేకే.మహేశ్వరీ ఫిదా అయ్యారు. శనివారం కుటుంబ సమేతంగా బొర్రాగుహలను సందర్శించారు. ముందగా గుహలను ఆనుకొని ప్రవహిస్తున్న గోస్తాని నదిని చూసి మురిసిపోయారు. అక్కడ నుంచి గుహలలోపల సహజసిద్ధంగా ఏర్పడిన గుహల చరిత్రపై స్థానిక గైడ్స్ ద్వారా అడిగితెలుసుకొన్నారు. ఈయనవెంట విశాఖ జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్, పోక్సో కోర్టు జడ్జి జి. ఆనంది, అడిషనల్ జిల్లా జడ్జి పి గోవర్ధన్ ,గాజువాక సీనియర్ సివిల్ జడ్జి ఈ. రాజేంద్ర బాబు, రెండవ అదనపు సివిల్ జడ్జి డి .సోని, రైల్వే కోర్టు మెజిస్ట్రేట్ కే. అనురాగ్, మూడవ అదనపు సివిల్ జడ్జి జి. కార్తీక్ , అనకాపల్లి ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జ్ ఏ. రమేష్, చోడవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి. స్వర్ణ, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ్, ఐటీడీఏ పీవో వి. వి అభిషేక్, అడిషనల్ ఎస్పీ ధీరజ్, డిఆర్ఓ డి.అర్.ఓ .ఎం. పద్మావతి, అరకు తాసిల్దార్ వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి దాసు పాల్గొన్నారు.

## అరకు సుందరీకరణ పనులకు పెదలబుడు పంచాయతీ శ్రీకారం



ప్రధాన రహదారి డివైడర్ మధ్య ఆకర్షణీయ మొక్కలు

అరకులోయ, ఆగస్టు, 17, ప్రభాతవార్త

అరకులోయ పట్టణ ప్రధాన రహదారి సుందరీకరణ పనులు పెదలబుడు పంచాయతీ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా రోడ్డు డివైడర్ పై మొక్కలు నాటే కార్యక్రమం శనివారం జిల్లా పంచాయతీ అధికారి టి కొండలరావు ప్రారంభించారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్న అరకు ను మరింత అందంగా తీర్చిదిద్దాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ పనులను పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు మొదలు పెట్టారు. 500 మొక్కలతో అరకు ప్రధాన రహదారి ని పచ్చగా మార్చాలనే సంకల్పంతో ఈ పనులను ప్రారంభించినట్లు ఈ సందర్భంగా సర్పంచ్ పెట్టెలి దాసుబాబు తెలిపారు. మొదటి విడుత గా 200 మొక్కలను నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ అధికారి రాజకుమార్, సచివాలయం సిబ్బంది భగత్ రామ్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు..

## కరుభుక్త కనకకు నిత్యావసర సరుకులు ఆర్థిక సహాయం

భీమునిపట్నం ఆగస్టు, 17, ప్రభాతవార్త



భీమునిపట్నం కృష్ణాకోలనీ వాస్తవ్యులు కరుభుక్త జయమ్మ భర్తను కోల్పోయి ఇద్దరు ఆడపిల్లలు తో ఆమె కాయకష్టం మీద జీవిస్తూ పెద్ద అమ్మాయి కి వివాహం జరిపించారు రెండవ అమ్మాయి కి ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ తరుణం లో ఇంటి పెద్ద దిక్కు గా ఉన్న జయమ్మ కూడా చనిపోయారు చిన్న కూతురు ఒక్కతె అనారోగ్యం కారణంగా ఒంటరిగా జీవిస్తున్నారు మానవతా దృక్పథంతో భీమిలి జమ్మి చెరువు పార్క్ వాకర్స్ సభ్యులు సహాయంతో "యువ భారత్" భీమిలి శాఖ వారి ఆధ్వర్యంలో కరుభుక్త కనక కు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను మరియు కొంత నగదు ను కూడా అందచేయడమైనది. ఈ కార్యక్రమంలో వాకర్స్ దాతలు శ్రీయుతులు శ్రీ శేషాద్రి గాడు సన్యాసి నాయుడు, సంకురుభుక్త జోగారావు , హేమంత్ శేఖర్ కాళ్ళ రమణ పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు అత్యుత్తమ పురస్కారం



ఆగస్టు 15న కలెక్టర్ దినేష్ కుమార్ ప్రశంస..

రంపచోడవరం ఏజెన్సీ లో తనదైన ముద్ర వేసుకున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేష్..

రంపచోడవరం ఆగస్టు, 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉత్తమ సేవా పురష్కారాలు పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతులు మీదుగా తీసుకున్నారు..వారిలో ప్రముఖగా రంపచోడవరం లో సేవే లక్ష్యంగా ప్రమాదాలు లేకుండా ప్రతి వాహనదారుడకు నియమ నిభందనలు పై కౌన్సిలింగ్ ఇస్తూ వాహనదారుడుకు డ్రైవింగ్ పై అవగాహనా కార్యక్రమాలు చేస్తూ ప్రజల హృదయలను, అటు అధికారుల వద్ద తనదైన గుర్తింపుని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేష్ వేసుకున్నారు..గిరిజన వాహనదారులకు ప్రమాదల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి ఒక్కరు తమ వాహనం పూర్తి కండిషన్ చూసి, వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చి ప్రమాదాలుకు తావు లేకుండా తమ విధి నిర్వహణ చేస్తున్నారు.. అయన సేవలకు ఉన్నంతధికారులు గుర్తించి ఉత్తమ సేవ పురాష్కారం ఆగస్టు 15 న అందుకున్నారు..

## బొత్స సత్యనారాయణనకు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు అభినందనలు

పాడేరు, ఆగస్టు, 17, ప్రభాతవార్త



విశాఖ ఉమ్మడి జిల్లాబిస్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ మంత్రి,వైసిపి సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణను విశాఖ పట్నం బొత్స నివాసంలో పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మర్యాదపూర్వకంగా కలిసి పులబోకెను అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పీలా వెంకట లక్ష్మీ , సీనియర్ నాయకులు వాణిజ్య జిల్లా అధ్యక్షులు ఒంటుబు శామ్యూల్, కూడా సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులపై హింశాకాండను అరికట్టాలి

గొలుగొండ ఆగస్టు, 17, ప్రభాతవార్త



ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఘటనపై విధి వైద్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వహణలోఉన్న మహిళా డాక్టర్ కు జరిగిన అన్యాయం పై ఆ మెడికల్ కాలేజీ విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా పీహెచ్సీ చీడిగుమ్మల వైద్యులు డాక్టర్ బుద్దా ధనుంజయ్,డాక్టర్ గొర్లె మధుసూదన రావు మరియు ఎంఎల్హెచ్పీలు, మిగిలిన సిబ్బంది,పీహెచ్సీ వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలియజేశారు. హింసాత్మకమైన ఘటనలతో వైద్య సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారని దోషులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ప్రశాంతంగా దొండవాక స్కూల్ కమిటీ ఎన్నిక..

నక్కపల్లి, ఆగస్టు, 17, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద తీనార్ల శివారు గ్రామం దొండవాక ప్రాథమిక పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక శనివారం ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగింది. చైర్మన్ గా కోడ. శివాజి , వైస్ చైర్మన్ గా పిక్కి. రాణి లు ఎన్నికయ్యారు. గ్రామపెద్దలు, పాఠశాల సిబ్బంది స్కూల్ కమిటీ సభ్యులు శివాజీ లను అభినందించారు.

## ఘనంగా ఎస్ఎంసి ఎన్నికలు



ఎలమంచిలి, ఆగస్టు, 17, ప్రభాతవార్త

:ఎలమంచిలి కొకరాపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో ఎస్ఎంసి ఎన్నికలు శనివారం నిర్వహించారు గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయ సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో ప్రతి తరగతి నుండి ముగ్గురు సభ్యులను ఎన్నుకున్నారు ఎన్నికైన సభ్యుల నుండి ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ గా మిగిలిన వారిని సభ్యులుగా ఎందుకు అయ్యారు ప్రెసిడెంట్గా పల్లా కృష్ణ వైస్ ప్రెసిడెంట్గా కోరిబిల్లి దేవి ఎన్నుకున్నారు ఈ ఎన్నికలు కొకరాపల్లి వార్డు కౌన్సిలర్ మద్య రామకృష్ణ ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ వీరారెడ్డి కొకరాపల్లి వీఆర్వ రాంబాబు పాఠశాల సిబ్బంది సమక్షంలో నిర్వహించారు

## ప్రశాంతంగా వెంకటనగరం స్కూల్ కమిటీ ఎన్నిక..

నక్కపల్లి, ఆగస్టు, 17, ప్రభాతవార్త



పట్నంలోని వెంకట్ నగరం కాలనీలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశం ప్రశాంతంగా జరిగింది. ఈ సమావేశంలో (ఈ బీసీ) స్కూల్ చైర్మన్ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి జనసేన అభ్యర్థి దవర్ సింగ్ భారతి లను ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ అభ్యర్థిగా దేవరపు దొరబాబు లు ఎన్నిక అయ్యారు. వారిని కూటమి అభ్యర్థులు తోపాటు జనసం పార్టీ టౌన్ అధ్యక్షుడు కోసూరు నాని బాబు అభినందించారు.

## గర్భిణుల వద్ద లంచమా... ఏరియా ఆసుపత్రి ముందు ధర్నా

అనకాపల్లి, ఆగస్టు, 17, ప్రభాతవార్త



ప్రసూతి కాన్పు కోసం ఆసుపత్రికి వచ్చిన గర్భిణీల నుంచి పదివేల రూపాయలు డిమాండ్ చేయడం దారుణమని, తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ప్రజా రాజకీయ వేదిక, భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా, భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల వారు సంయుక్తంగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా వైద్య ఆసుపత్రి సూపరింటెండెంట్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా వైద్యాలయం నందలి ప్రసూతి వార్డులో డెలివరీ చేయించుకునేందుకు వచ్చిన మహిళల దగ్గర నుండి పదివేల రూపాయలను నిర్లక్ష్యంగా వసూలు చేస్తున్నటువంటి వైనాన్ని అరికట్టాలని కోరారు . అదేవిధంగా వారికి అవసరమైన మందులు, మిగిలిన వైద్య పరికరాలను బయట నుండి కొనుక్కొని రండి అని పంపించేటటువంటి వైనాన్ని కూడా అరికట్టాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ దీనిపై మేము రకరకాల చర్యలు తీసుకున్నామని, ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మీరు తగిన సూచనలు సలహాలు చేసే వారిని కచ్చితంగా పాటిస్తామని రేపు మంగళవారం జరిగేటటువంటి సమావేశానికి మీరు కూడా హాజరై మీ తాలూకా సలహాలు సూచనలు తెలపాలని కోరారు. అనంతరం వార్డులో పర్యటించి అచ్చటి వైద్య అవసరాలు నిమిత్తం వచ్చినటువంటి వారిని ఎవరికి ఎటువంటి డబ్బులు చెల్లించవద్దని ఆయన స్వయంగా పేషెంట్లకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు, భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు రాజాన దొరబాబు, యెన్నేటి నారాయణ, వైఎస్ రాథ, కోరుబిల్లి శంకర్రావు, భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్ ప్రతినిధులు టి. బాబు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ప్రతినిధి శేఖర్ మంత్రాల సాయి వెంకట లక్ష్మణ్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం పాత్రుడు వీరు యాదవ్, కాంగ్రెస్ శివశంకర్ పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

ఆనందపురం, ఆగస్టు, 17, ప్రభాతవార్త

ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి భీమిలి కోర్టు జరిమానా విధించింది. ఇటీవల పోలీసులు నిర్వహించిన తనిఖీ లో మద్యం త్రాగి వాహనాలు నడిపిన 40 మంది పట్టుబడగా భీమిలి కోర్టులో హాజరు పరిచారు. ఈ మేరకు 15 వ అదనపు మెట్రో పొలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సౌజన్య ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమాన విధించారని ట్రాఫిక్ ఎస్ఐ అప్పారావు తెలిపారు.

## చాపరాయిలో సందడి చేసిన పర్యాటకులు

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 17, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద శని, ఆది, సోమవారాల్లో సెలవు దినాలు కావడంతో మూడు రోజులు సెలవు దినాలు కావడంతో మైదాన ప్రాంతలు నుంచి చాపరాయి జలపాతాలు తిలకించేందుకు పెద్ద సంఖ్యల్లో తరలివచ్చారు. జలపాతం తిలకించిన పర్యటకులు జలపాతం లో స్నానాలు చేస్తూ ఎంతో ఉల్లాసంగా గడుపుతూ సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ కుటుంబ సమేతంగా ఎంతో ఉల్లాసంగా గడుపుతున్నారు. చిన్నారులు ఆటపాటలతో గడుపుతున్నారు. దీంతో చాప రైలు సందడి వాతావరణం నెలకొంది.

## ట్రైనీ వైద్యురాల అత్యాచార ఘటనపై దుంబ్రిగుడ మెడికల్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 17, ప్రభాతవార్త

కలకత్తాలోట్రైనీ వైద్యురాలఅత్యాచార ఘటనపైమండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోదుంబ్రిగూడపార మెడికల్ సిబ్బందిశనివారంనల్ల బ్యాడ్జిలతోనిరసన వ్యక్తం చేసివిధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగాతప్పు చేసిన వారినికఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమెడికల్ సిబ్బంది రత్నం, మంజుల, రామారావు, సంజీవ్, ప్రభాకర్, దామోదర్ ఏఎన్ఎం స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా మెనూ అమలు చేయకపోతే చర్యలు

దుంబ్రిగూడ కేజీబీలో జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణ ఆకస్మితుగా తనిఖీ

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 17, ప్రభాతవార్త



: విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలని మెరుగైన ఆహారంతోనే విద్యార్థులకు పోషణ అందుతుందని అమలు చేయకపోతే చర్యలు తప్పవని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి చోడవరం, అరకు ఇన్చార్జి జి.స్వర్ణ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి 10.30 గంటలకు దుంబ్రిగూడ కస్తూర్బా గాంధీ పాఠశాలలో సందర్శించి తరగతి గదులను, ఆహార నిల్వ గదిను క్షుణంగా పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మీ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆ పాఠశాల ప్రత్యేక అధికారి భవానికి ఆదేశించారు. రికార్డు పరీక్షించి మరుగుదొడ్లు రన్నింగ్ వాటర్ ఉండేలా చూసుకోవాలని నాణ్యమైన విద్య అందిస్తూ వ్యాధులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుని బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆమె ఆదేశించారు. ఎటువంటి సమస్య లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎటువంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని ఆమె అన్నారు ఈ వారంలో పాఠశాలకు సందర్శించి తనిఖీ చేస్తానని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రత్యేక అధికారి కె.భవాని, వైస్ ప్రిన్సిపల్ సుజాత సిబ్బంది పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా అగ్రికల్చరల్ ఫెస్ట్



ఆనందపురం, ఆగస్టు, 17, ప్రభాతవార్త

ఆనందపురం మండలం వెళ్ళంకిలో ఉన్న రవీంద్ర భారతి పాఠశాలలో శనివారం అగ్రి నోవా (అగ్రి కల్చరల్ ఫెస్ట్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి మాట్లాడుతూ వ్యవసాయం మానవ చరిత్రలో అతిపెద్ద అంశమని, ప్రపంచవ్యాప్త సామాజిక ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ అభివృద్ధి కీలకంగా మారిందన్నారు. డిపిఎం ఎ.మోహనరావు మాట్లాడుతూ దేశానికి వ్యవసాయం వెన్నెముక వంటిదని దాన్ని పండించే రైతు దేశానికి ఆదర్శమని అన్నారు.పాత వ్యవసాయ పద్ధతులతో పాట కొత్త వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధికోత్పని సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రకృతి వ్యవసాయం, నీటిశుద్ధి , ప్రత్తి ద్రవ్యాలు, తేనెటీగలపెంపకం ,రైతుబజార్ వంటి నమూనాలను పరిశీలించి వారి సృజనాత్మకతను, ప్రతిభను ఎంతగానో కొనియాడారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఆంధ్ర జోనల్ ఇంచార్జ్ ఎన్ .వెంకటేష్ , సి. జి.ఎం జి .ఆర్. వసంత,పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. ఉమా మహేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యా కమిటీలు ఎన్నిక ఏకగ్రీవాలు

కసింకోట ఆగస్టు, 17, ప్రభాతవార్త



మండలంలో శనివారం నిర్వహించిన పాఠశాల విద్యా కమిటీలు ప్రశాంత వాతావరణం లో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్నికలు ప్రధానోపాధ్యాయుడు జీవీ రమణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఈ కమిటీలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్గా ఆరిపాక వీరబ్రహ్మం, వైస్ చైర్మన్ గా ఆవాల బుజ్జమ్మ ఎన్నికయ్యారు. వీరి చేత పాఠశాల హెచ్ఎం జివి రమణ ఎన్నికల అనంతరం ప్రమాణం చేయించారు. అలాగే కసింకోట డిపి అని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా కమిటీ ఎన్నికలు ఎన్నిసార్లు హెచ్ఎం ఆచంట రవి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి స్కూల్ కమిటీ చైర్మన్గా నక్క నాగమణి వయసు చైర్మన్గా బర్లా దుర్గ అప్పారావు ఎన్నికయ్యారు. వెదురుపర్తి జిల్లా పరిషత్తు హై స్కూల్ చైర్మన్గా గనిశెట్టి శివ, వైస్ చైర్మన్ గా కాండ్రేగుల నూక రత్నం ఎన్నికయ్యారు. వెదురుపతి ప్రాథమిక పాఠశాల నెంబర్ వన్ లో చైర్మన్గా అల్లవరపు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ గా బాలిక కుమారి ఎన్నికయ్యారు. అలాగే వెదురుపర్తి నెంబర్ టు పాఠశాలలో చైర్మన్గా జి శేఖర్, వయసు చైర్మన్గా కాండ్రేగుల సీతామహాలక్ష్మి ఎన్నికయ్యారు. చింతలపాలెం పాఠశాల చైర్మన్గా బోజ తాతాజీ, వైస్ చైర్మన్ గా మేడిశెట్టి మాతాజీ, అచ్చర్ల పాఠశాల చైర్మన్గా లేవండి గుదిబండ అరుణకుమారి వైస్ చైర్మన్ గా చూచుకొండ మాధవి. అయ్యారు.... అధికార పార్టీ కూటమి నాయకుల కనుసన్నంలోనే.....శనివారం మండలంలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికలు అధికార పార్టీ కూటమి నాయకుల కను సన్నల్లోనే జరిగాయి. అధికార పార్టీ నాయకులు పాఠశాలలకు చేరుకొని విద్య కమిటీలు వారు చెప్పిన వ్యక్తులకి పదవులు ఇప్పించుకున్నారు. ఈ ఎన్నికలలో కొన్ని పాఠశాలలో రాజకీయ ప్రమేయంటని నిలదీసినట్టు తెలిసింది.

## ప్రశాంతంగా ముగిసిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు...



ఎలమంచిలి, ఆగస్టు, 17, ప్రభాతవార్త

:ఎలమంచిలి పట్టణం మండలం పరిధిలో 51 స్కూలు గాను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు శనివారం నిర్వహించారు ఈ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు మండలములోని మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల విభాగంలో 37 స్కూలుకు గాను ప్రాథమికోన్నత పాఠశాలల విభాగంలో మూడు స్కూలుకు గాను హైస్కూల్ విభాగంలో 11 స్కూల్ గాను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు . ఎంఈఓ లు అరుణ్ కుమార్, మీనాక్షి, పర్యవేక్షణలో ఎన్నికలను నిర్వహించారు.... ఎన్నికైన అభ్యర్థులను పలువురు అభ్యర్థించారు

## కొత్తపేట జిల్లా పరిషత్ హైస్కూల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్గా కళావతి వైస్ చైర్మన్గా ముప్పిన కృపారావ

ఎలమంచిలి, ఆగస్టు, 17, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు కొత్తపేట జిల్లా పరిషత్ హై స్కూల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్గా ఏ కళావతి వైస్ చైర్మన్గా ముప్పిన కృపారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శనివారం జిల్లా వ్యాప్తంగా పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలను నిర్వహించారు ఇందులో భాగంగా కొత్తపేట ప్రభుత్వ పాఠశాల నందు ఎన్నికలు నిర్వహించారు ఎన్నికలు ప్రశాంతంగా ముగియంతో స్కూల్ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు కొటారు సాంబ కొటారు నరేష్ కర్నాల్ రవి పులివెందుల తిరుమలరావు జి సత్తిబాబు సంతోష్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

గొలుగొండ ఆగస్టు, 17, ప్రభాతవార్త



జిల్లా ఆరోగ్య శాఖ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలపై టాస్క ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులుగా డిపిఓ జగదీష్,ఎస్ ఓ రామచంద్ర రావు, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్స్ నాగవేణి జనార్ధన్ బృందంగా గొలుగొండ పిహెచ్సికి వచ్చారు. గత మూడేళ్లుగా వైద్య ఆరోగ్య సేవలు, గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు అందుతున్న వ్యాధి నిరోధక టీకాలు ఎంపీహెచ్ కార్డులు ఆన్ లైన్ విధానంపై ఆన్లైన్ రికార్డులను పరిశీలించారు. కిషోర్ బాలికలకు అందిస్తున్న సేవలుపై రికార్డులను రికార్డుల్లో నమోదు చేసిన వివరాలపై ఆరా తీశారు. గర్భిణీలకు రక్త పరీక్షలు బాలింతలకు హెచ్ఐవి పరీక్షలు చేయించిన విధానంపై రికార్డు నమోదు లో వివరాలను సేకరించారు. వారి వెంట సి హెచ్ ఓ ప్రసాద్, హెచ్ ఇ సత్యవతి, హెల్త్ అసిస్టెంట్,ఏఎన్ఎంలు,ఎంఎల్పిహెస్,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినిపై అత్యాచారాన్ని నిరసిస్తూ పట్టణంలోని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా...

ప్రభుత్వ వైద్య సిబ్బందికి రక్షణ కోసం ఒక చట్టాన్ని రూపొందించాలి.. డాక్టర్ నిహారిక...

ఎలమంచిలి, ఆగస్టు, 17, ప్రభాతవార్త




ఎలమంచిలి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్లు సిబ్బంది శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం ప్రభుత్వ వైద్యురాలు నిహారిక మాట్లాడుతూ కలకత్తాలో ని ఆర్ కార్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థినిపై అత్యాచారాన్ని నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్య సేవలు దేశవ్యాప్తంగా బందు కు పిలుపునిచ్చింద ని ఈ సందర్భంగా ఎలమంచిలి సి హెచ్ సి ఆధ్వర్యంలో పాత గవర్నమెంట్ హాస్పటల్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు మహిళలకు రక్షణ కల్పించాలని మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించే విధంగా ఒక చట్టాన్ని రూపొందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు వైద్య విద్యార్థిని అత్యాచారం చేసి అతి కిరాతం గా హతమార్చారని ని వైద్య విద్యార్థిని మృతికి తగిన న్యాయం చేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు అనంతరం వైద్యులు వైద్య విద్యార్థులకు సిబ్బందికి తగిన రక్షణ కల్పించే విధంగా చట్టాన్ని అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సంబంధించిన వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు

## కాపీ రైతులకు ఐటిడీఏ నుంచి రావాల్సిన

కాపీ ప్రోత్సాహక నిధులు తక్షణమే రైతుల అకౌంట్స్‌లో జమ చేయాలి : ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

ముంచంగిపుట్టు, ఆగస్టు, 17, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలంలో 2022..2023..2024.సంవత్సరం. ఐటీడీఏ కాపీ డిపార్ట్ మెంట్ అధికారులు గ్రామస్థాయి లో కాపీ గోతులు తవ్వి మొక్కలు నాటినందుకు ప్రతి సంవత్సరము రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకా.నిధులు 2000.వేల రూపాయలు అందించే వారిని, .కానీ అల్లూరి జిల్లా ఏర్పడక ముందు నుండి.ఐటీడీఏ అధికారులు.కాపీ రైతులకు చెలించ వలసిన సొమ్ము దారిమలించి,కాపీ రైతులను మొసం చేస్తుందని,గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఎం.శ్రీను కొర్ర నారాశయ్య కొండయ్యాలు ఆరోపించారు. కాఫీ రైతులకు బకాయి పడ్డ ప్రోత్సాహక నిధులను రైతులకు తక్షణమే అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో కాఫీ రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా వారు అట్లాడుతూ 2018..నుండి 2022.2023.వరకు రావాల్సిన కాపీ సొమ్ము రైతులకు ఇవ్వాలని గత ఏడాది రెండు.మూడు దఫాలుగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించామని అయిన అప్పటి కలెక్టర్ ఐటిడిఎ పిఓ కాపీ అస్సిటెంట్ డైరెక్టర్ లు గిరిజన కాపీ రైతులను మోసం చేసారని వారు ఆరోపించారు.ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన %చీణూ% కూటమి ప్రభుత్వం తక్షణమే స్పొంది%శీ%చి కాపీ రతులకు చెలించ వలసిన బాకాయి ప్రోత్సాహక డబ్బులు రైతుల ఆకాంట్స్ లో జమా చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు.

## జూనియర్ డాక్టర్ సంఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని కసింకోటలో వైద్యులు ర్యాలీ

కసింకోట ఆగస్టు, 17, ప్రభాతవార్త



కలకత్తాలో ఒక జూనియర్ వైద్యురాలిపై అత్యాచారంకు నిరసనగా కసింకోట, తాళ్లపాలెం వైద్యులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కసింకోటలో శనివారం మానవహారం ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ఎస్ తిరుపతి రావు, డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులపై లైంగిక దాడులు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కలకత్తాలోని అత్యాచారానికి గురిచేసిన దోస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు యశోద, మనీషా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విస్తారనాధికారి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు

## గుక్కెడు నీటి కోసం - కొండంత కష్టం

జడుమూరులో నీటి కష్టాలతో మహిళలు పాట్లు - అధికారులు స్పందించాలంటూ వేడుకోలు

గూడెం కొత్తవీధి, ఆగస్టు,17, ప్రభాతవార్త

మండలంలో పెదవలస పంచాయితీ జడుమూరు గ్రామంలో నీటి కష్టాలు మహిళలకు పాట్లుగా మారాయి.గుక్కెడు నీటి కోసం కొండంత కష్టం చేయాల్సిన పరిస్థితి ఆ గ్రామ మహిళలది. జాతీయ రహదారి పుణ్యమా అంటూ రహదారి విస్తీర్ణంలో భాగంగా పైపులైన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని తర్వాత పట్టించుకునే నాధుడే లేక ఈ నీటి కష్టాలు మొదలయ్యాయని ఆ గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క పైపు ద్వారా మాత్రమే నీరొస్తుండడంతో మహిళలు కుస్తీ పట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని సంబంధిత శాఖ అధికారులు స్పందించి తమ నీటి కష్టాలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఘనంగా స్వామి వారి తిరువీధి ఉత్సవం

### ఆనందోత్సవంతో భక్తజనం

సింహాచలం ఆగస్టు, 17, ప్రభాతవార్త

శ్రీ స్వామి వారి సన్నిధిలో శనివారము సింహ సంక్రమాణం సందర్భంగా సాయంకాలం 5:00 నుండి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో శ్రీ గోవిందరాజు స్వామి వారు ఉభయ దేవేరులతో కలసి గ్రామ తిరువీధి సేవ అత్యంత వైభముగా ఆలయ అర్చక స్వాములు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో నిర్వహించారు. స్వామి వారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి అమ్మ వారులను ముస్తాబు చేసి సాయంత్రం సింహగిరి మాడవీధుల్లో తిరువీధి ఘనంగా నిర్వహించారు స్వామివారిని ఊరేగింపు ముందు శ్రీకృష్ణ కోలాట బృందం తంగుడి బిల్లి వారిచే కోలాటం ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది ,స్థానాచార్యులు డాక్టర్ టిపి రాజగోపాల్ ప్రధాన పురోహితుడు గోడపర్తి శ్రీనివాసచార్యులు ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి ఆనంద్ కుమార్ పర్యవేక్షణ అధికారి పిల్ల శ్రీనివాస్ పి ఆర్ ఓ నాయుడు అర్చకులు రుత్వికులు పారాయణుకారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు

## ఆ చెట్టుకాయి 10 కేజీలు... ఆసక్తి రేపుతున్న బొప్పాయి చెట్టు...



నక్కపల్లి, ఆగస్టు, 17, ప్రభాతవార్త

ఆ చెట్టుకి ఆకులు తక్కువ కాయలు ఎక్కువ ఆ చెట్టు ఏదని అనుకుంటే బొప్పాయి భూమి నుంచి 15 అడుగులు లేదు 15 ఆకులు లేవు కానీ చెట్టుకి మాత్రం 10 కేజీలు బరువు గలిగిన కాయలు మాత్రం అధికంగా కనిపిస్తున్నాయి. పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన కొప్పిశెట్టి లక్ష్మి ఇంటి వద్ద ఈ చెట్టు దర్శనం ఇచ్చింది. ఈ చెట్టు కాయలు చూసిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యపోయారు. ప్రతి ఏడాది పది నుండి 15 కేజీల వరకు బరువు కలిగిన బొప్పాయి కాస్తుంటారని చాలా రుచిగా ఉంటాదని లక్ష్మీ (ప్రభాతవార్త)కు తెలిపారు. ఎటువంటి మందు లేకుండా ఇంటి దగ్గర నుంచి బయటకు వచ్చే నీటితోనే ఈ చెట్టు ఎదుగుతుంటాదని తెలిపారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటాం : వక్తలు..



నక్కపల్లి, ఆగస్టు, 17, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం లో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు అండగా ఉంటామని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం. అప్పలరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు లు సంయుక్తంగా అన్నారు. ఏపీయూడబ్ల్యూజే 67 వార్షికోత్సవ సందర్భంగా పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. యూనియన్ జెండాను గౌరవాధ్యక్షులు సత్యనారాయణ ఎగురవేశారు. అనంతరం సీఐ అంబటి విజయకుమార్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. వివిధ పోటీలు లో విజేతలుగా నిలిచిన కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఏపీడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న పాత్రికేయులకు వారు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పాత్రికేయులు పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారికి అన్ని విధాలుగా ఆదుకునేందుకు ముందు ఉంటామని వారు అన్నారు. సమాజ సేవకులు నవర నూకరాజు శర్మను పాత్రికేయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ అధ్యక్షులు కోసూరు నాని బాబు, ప్రెస్ క్లబ్ నాయకులు దాసరి శ్రీనివాస్ కుమార్ ,కుందూరు రానా, సేనాపతి లోవ రాజు, గెట్టం వెంకటరమణ ,వెలగాలోవరాజు, ముద్దా రాజు, విష్ణు, హాయ్ సత్యనారాయణ తోపాటు పలువురు పాత్రికేయులు ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారికి పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు



గాజువాక, ఆగస్టు, 17, ప్రభాతవార్త

జీవీఎంసీ 65వ వార్డు పరిధి రాజీవ్ నగర్ మార్గంలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి పండగ మహోత్సవాలను ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈనెల 23,24,25 తేదీలలో మూడు రోజుల పండుగ సందర్భంగా శనివారం అమ్మవారికి జలాభిషేకంతో పాటు పంచామృత అభిషేకాలు నిర్వహించి పండగ పనులను ప్రారంభించడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ సూరిశెట్టి శివ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులు పాటు నిర్వహించే ఈ అమ్మవారి పండగలో ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు, కుంకుమ పూజలు సాయంత్రం అమ్మవారి ఘటాలు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఆదివారం 25వ తేదీన అమ్మవారి ప్రధాన పండగ రోజు వేకువ జామున నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఉత్సవ కమిటీ తెలిపింది. భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి పండగను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు శరగడం కోటి, అధ్యక్షులు శరగడం సత్యనారాయణ, సత్తెమ్మ తల్లి వ్యవస్థాపక సభ్యులు బిట్రెడ్డి సింహాచలం నాయుడు, కాంగ్రెస్ నాయకులు హరినాథ్, మళ్ళ నరసింగరావు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మురికి నీటిలో ఇల్లు జల దిగ్బంధం...

**ఏజెన్సీ చట్టాలకు తూట్లు.. - తెలంగాణ కు చెందిన వ్యక్తి రియల్ ఎస్టేట్ దందా..**
**బాధితులు మొరపెట్టిన పట్టించుకోని అధికారులు.. - విషజ్వరాలు ప్రబలే అవకాశాలు మెండు**
**పడకేసిన పారిశుద్ధ్యం....**

ఏటపాక, ఆగస్టు, 17, ప్రభాతవార్త



వర్ష కాలం వచ్చింది అంటే చాలు ఇండ్ల చుట్టూ మురికి నీరు చేరి దోమలు , ఈగలు చేరి దుర్వాసన వస్తుంది అని బాధితులు వాపోతున్నారు. ఏటపాక గ్రామంలో తెలంగాణ కు చెందిన భద్రాచలానికి చెందిన వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారి ఒకరు ఏటపాక లో స్థలం కొనుగోలు చేసి వాటిని ఇండ్ల ప్లాట్ లు గా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.ఆ వ్యక్తి స్థలంలో ఇంటి ప్లాట్ లు చేసే సమయం లో మురికి నీరు బయటకు పోకుండా మట్టిని అడ్డంగా పోయడం తో మురికి నీరు బయటకు పోకుండా ఇండ్ల చుట్టూ మురికి నీరు చేరి దుర్వాసన వెదజల్లుతుంది స్థానికులు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇండ్ల చుట్టూ మురికి నీరు చేరడం వల్లన అంటూ వ్యాధులు విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని....ఈ మురికి నీరు బయటకు పోకపోవడం వల్లన గోడలు బీటిన పడే అవకాశాలు తో పాటు మురికి నీరు వల్లన చాలా ఇబ్బందులు పడుతున్నాం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య ను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకోవడం లేదు అని ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ దందా వల్లన ఈ సమస్య తలెత్తుంది అని బాధితులు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా గ్రామ పంచాయతీ, రెవిన్యూ, ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని వారు కోరుతున్నారు.

## ఏకగ్రీవమైన విద్యా కమిటీలు హైస్కూల్స్.. గురుకులం..48 ప్రాథమిక పాఠశాలలు

గొలుగొండ ఆగస్టు, 17, ప్రభాతవార్త



విద్యా కమిటీ ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా ఎన్నికలతో ప్రశాంతంగా ముగిశాయి. 8 హైస్కూల్లో గురుకుల పాఠశాల, కస్తూరిబాయ్ పాఠశాల తో పాటు 48 ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసి కమిటీ ఎన్నికలు నిర్వహించారు ఈ ఎన్నికల్లో నాలుగు హైస్కూల్ కు ఎన్నిక జరగగా, ఆరు హైస్కూల్లో ఏకగ్రీవం అయ్యాయి. 48 పాఠశాలలో 13 పాఠశాలకు ఎన్నికలు జరగగా, 35 పాఠశాలలో ఏకగ్రీవం అయ్యాయి. పాకలపాడు హై స్కూల్ లో ఎస్సై బి కృష్ణారావు దగ్గరుండి ఎన్నికల జరిపించి పరిస్థితి చక్కదిద్దారు. పప్పుశెట్టిపాలెం ప్రాథమిక పాఠశాలలో స్వల్ప వివాదం చోటుచేసుకుంది ఎన్నిక జరిగినప్పటికీ పప్పుశెట్టిపాలెం లో మాత్రం స్పష్టత లేకుండా ఉపాధ్యాయులు నడుచుకున్నారని ఆరోపణ వినిపిస్తుంది. ఇది మినహా ఎక్కడ ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోలేదు. అయితే విద్యా కమిటీ ఎన్నికల్లో బదు పాఠశాల మినహా అన్ని విద్యాలు పాఠశాలలు తెలుగుదేశం సత్తాతో స్థానిక నాయకుల మద్దతు ఉన్న స్నేహభావంతో ఏకగ్రీవం అయ్యాయి. జోగుంపేట హై స్కూల్ చైర్మన్ గా గుడివాడ మురళి, కస్తూరిబాయి పాఠశాల చైర్మన్గాకుండలి పల్లపు,ఏ ఎల్ పురం హై స్కూల్ చైర్మన్గా లగుడు వెంకట రాజులనాయుడు,చీడిగుమ్మల హై స్కూల్ చైర్మన్ గా మా ఊరి వెంకటరమణ, పాకలపాడు హై స్కూల్ చైర్మన్ గా ముక్కు శివ ల ఎన్నుకున్నారు. మాజీ సర్పంచులు బాబ్జి, పారేపల్లి నాగేశ్వరరావు, బిట్లిబాబు, లోవరాజు,మాజీ ఎంపిటిసి రవి వర్మ, సర్పంచ్ కొల్లు రాంబాబు, మాజీ సర్పంచ్ కొలగాని రాంబాబు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొల్లి సత్యనారాయణ, తో పాటు ఆయా పంచాయతీల టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కోల్‌కత్తా వైద్యురాలిపై అత్యాచారం.. హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

**పాడేరులో ఏపిఎన్ పీ హెచ్ సి వైద్యులు,వైద్య సిబ్బంది..ప్రజాసంఘాలు భారీ ర్యాలీ..మానవహారం**

పాడేరు, ఆగస్టు, 17, ప్రభాతవార్త



కోల్ కత్తా లో ఈ నెల 8 వ తేదీన జూనియర్ డాక్టర్ పై అత్యాచారం,హత్య కు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఇచ్చిన పిలుపుకు బీ బావంగా ఆంధ్రప్రదేశ్ పీహెచ్ సి డాక్టర్స్ అసోసియేషన్ అల్లూరి జిల్లా విభాగం ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ కార్యాలయం నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైద్యురాలుపై జరిగిన అత్యాచారం హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని.. వైద్యులు,వైద్య సిబ్బందిపై దాడులు నివారణకు ప్రత్యేక చట్టాలు తీసుకు రావాలని.. ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఈ ఘటనకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించి వైద్యురాలు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ జంక్షన్ వద్ద మానవహారంగా నిల్చొని పెద్ద ఎత్తున నినాదాలు చేయడం తో పాడేరు పట్టణం దద్దరిల్లింది. ఈ నిరసన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పీహెచ్ సి డాక్టర్లు అసోసియేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు డాట్ల ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి దినేష్,కోశాధికారి జ్ఞానేశ్వరి,గిరిజన ప్రాంత వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శెట్టి నాగరాజు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సుబ్రహ్మణ్యం, భూలోకమ్మ, పెద్దమ్మ అన్ని వైద్య ఆరోగ్య శాఖలో గల అన్ని కేడర్లకు చెందిన ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు , సిఐటియు నాయకులు సుందర రావు,ఎస్ఎఫ్ఐ,ప్రజా సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది. పాడేరు డివిజన్ లోని 11 మండలాల్లో గల 32 %ుం% ల నుండి మెడికల్ ఆఫీసర్ లు వైద్య సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.

## మాజీ మంత్రి బొత్స ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ అనూష లతీష్ దంపతులు

గాజువాక, ఆగస్టు, 17, ప్రభాతవార్త



విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మాజీ మంత్రి,సీనియర్ వైకాపా నేత బొత్స సత్యనారాయణను జీవీఎంసీ 68వ వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష,వార్డ్ వైకాపా అధ్యక్షులు గుడివాడ లతీష్ దంపతులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉందని,ఈ గెలుపు కూటమికి చెంపపెట్టని గుడివాడ అనూషలతీష్ దంపతులు తెలిపారు.

## నేడు శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయ ప్రారంభోత్సవం...

**దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల కార్యక్రమం......**

ముంచంగిపుట్టు, ఆగస్టు, 17, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గడిచిన దశాబ్ద కాలంగా కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు కొలువై ఉన్నారు. అయితే గడిచిన దశాబ్ద కాలంగా చిన్నపాటి గుడిలో అమ్మవారు కొలువై ఉండడంతో ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది నిర్మించాలని అమ్మవారి ఆలయ కమిటీ ధర్మకర్తలు నిర్ణయించడంతో అమ్మవారి భక్తులు, దాతల విరాళ సహాయ సహకారాలతో నూతన ఆలయ నిర్మాణాన్ని ఆలయ కమిటీ ఆలయ ధర్మకర్తలు పూర్తి చేశారు.ఈ సందర్భంగా నూతన ఆలయ ప్రారంభోత్సవంతో పాటు, నూతన ఆలయంలో కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 18,19 తేదీల్లో రెండు రోజులపాటు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 18 వ తేదీ ఆదివారం నాడు ఉదయం 6 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అంకురార్పణ, వాస్తు పూజ, నవ కలశారాధన, సప్త కలశారాధన, పంచామృత కలశారాధన అభిషేకం, మహా శాంతి హోమాలు, సమ్మోహనము, కార్యక్రమం నిర్వహించడం జరుగును అనంతరం 19 వ తేదీన సోమవారం ఉదయం 5.30 నిమిషాలకు గణపతి పూజ పుణ్యాహవాచనం, దశ స్నానం, ఉదయం 8.47 నిమిషాలకు సుముహూర్తం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, మహా శాంతి హోమం, పూర్ణాహుతి, అమ్మవారికి ప్రథమ పూజ, యజమానులకు భక్తులకు ఆశీర్వచనం వంటి కార్యక్రమాల అనంతరం కార్యక్రమం అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి వచ్చే భక్తులకు దాతల సహకారంతో భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి ఉన్నామని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు స్థానిక విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యావన్మంది అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఘనంగా ఏపీ యుడబ్ల్యూజె ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

ఎలమంచిలి, ఆగస్టు, 17, ప్రభాతవార్త



67వ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎలమంచిలి పట్టణంలో రామ్ నగర్ టిడ్కో హౌసింగ్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ ఎస్సై సావిత్రి మున్సిపల్ ఇన్ఛార్జి కమిషనర్ ప్రభాకర్ రావు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు పోలిశెట్టి శ్రీమాన్ ఎలమంచిలి ప్రెస్ క్లబ్ సెక్రటరీ ఆడారి గంగాధర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దూబాసి రమణ, జాయింట్ సెక్రెటరీ సంతోష్ ప్రెస్ క్లబ్ సభ్యులు రాజు, చిన్నాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన స్కూల్ అభివృద్ధి కమిటీ ఎన్నికలు గ్రామాల్లో సందడి..



నక్కపల్లి, ఆగస్టు, 17, ప్రభాతవార్త

మండలంల శని శనివారం నిర్వహించిన వివిధ పాఠశాలల తల్లిదండ్రుల కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఒకటి రెండు చోట్ల తప్ప అన్నిచోట్ల ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు ముందుగానే ఒక రుణాలకు ప్రకారం ఎన్నికలకు రంగంలో దిగారు. ఆ మేరకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి మండలం లో 73 పాఠశాలలలో ఎన్నికల నిర్వహించాల్సి ఉండగా 70 పాఠశాలలో ఎన్నికలు ప్రశాంతం గా ముగిశాయి. గొడిచర్ల, జిల్లా పరిషత్ పాఠశాల తో పాటు ఎలిమెంటరీ పాఠశాల రాజయ్యపేట ఉన్నత పాఠశాలలో సక్రమంగా కోరం లేక పోవడంతో ఎన్నిక లను అక్కడే నిర్వాహకులు వాయిదా వేశారు. కోరం ఉన్నప్పటికీ అధికార పార్టీ ఒత్తిడి వల్ల రాజయ్యపేట ఉన్నత పాఠశాలలో ఎన్నికలు నిర్వహించలేదని సిపిఎం నాయకులు ఆరోపణ చేశారు. కోరం లేకుండా వాయిదా పడి ఎన్నికలు జిల్లా విద్యా శాఖ అధికారులు ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ నరేష్ తెలిపారు. తెలుపుతారు పంచాయతీ ఎన్నికలు మాదిరిగా మండలంలోని ఉన్నత పాఠశాల, ఎలిమెంటరీ ,కస్తూర్బా గాంధీ పాఠశాల ,అంబేద్కర్ గురుకుల పాఠశాల లలో ఎన్నికలు తలపించాయి. ఎక్కడ ఎటువంటి సంఘటనలు ఎదురుకాకుండా సిఐ అంబటి విజయకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు పర్యవేక్షణలో ప్రశాంతంగా నిర్వహించారు. ఎన్నికైన స్కూల్ కమిటీలను ఆయా పార్టీలకు చెందిన మద్దతుదారులు పార్టీ నాయకులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. నక్కపల్లి బాలికలు ఉన్నత పాఠశాల చైర్మన్ ఎన్నికైన పెద్దిరెడ్డి రమేష్ ను మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు.

## వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య దారుణం..

**నిందితలను తక్షణమే కఠినంగా శిక్షించాలి:**
**పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి వైద్యులు:స్టాఫ్ నర్సులు,సిబ్బంది: విధులు బహిష్కరించి ధర్నా..నిరసన:**

పాడేరు, ఆగస్టు, 17, ప్రభాతవార్త



కోల్‌కత్తాలోని ఆర్‌జి కార్ మెడికల్ కాలేజి పీజీ విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య సంఘటన దారుణం అత్యంత పాశవికం..తక్షణమే ఈ దారుణానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించి దేశం లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాడేరు ప్రభుత్వ జిల్లా సర్వజన ఆస్పత్రి వైద్యులు,స్టాఫ్ నర్సులు,వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి 24 గంటలు విధులను బహిష్కరిస్తూ జిల్లా ఆస్పత్రి ముందు డాక్టర్ తమర్బ నరసింగరావు ఆద్వర్యంలో ధర్నా లిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యురాలుపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను తక్షణమే కఠినంగా శిక్షించాలని..వైద్యులను,వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని..ప్లై కార్డులు పట్టుకొని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఇటు వంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు.వైద్యులు మాట్లాడుతూ ఈ ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని..మహిళలు భద్రత చాలా ముఖ్యం అన్నారు.నిందితులను కఠినంగా తీసుకునే చట్టాలు ప్రభుత్వాలు తీసుకు రావాలని మహిళా వైద్యులు డిమాండ్ చేశారు. డా తమర్బ నరసింగరావు పీజీ డాక్టర్ సామూహిక అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అలాగే వైద్యుల రక్షణ కోసం ప్రభుత్వాలు కొత్త చట్టాలు తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఘాతుకానికి పాల్పడిన దోషులని శిక్షించి వరకూ ప్రతీ రోజూ నిరసన కార్య క్రమాలు చేపడతామని డా.నరసింగరావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, రోగుల ప్రాణాలు రక్షించే వైద్యులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు వుందని చెప్పారు. నిరంతరం రోగులకు సేవలు అందించే వైద్యులపై దాడులు చేయడం అమానుష చర్య అన్నారు.అంతకు ముందు విధులు బహిష్కరిస్తున్నట్లు ఆస్పత్రి ఇంచార్జి డా.విశ్వామిత్రకు డా.నరసింగరావు ఆద్వర్యంలో వైద్యులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్, డా విజయ్, డా కాశీ, డా లక్ష్మి,మౌనిక,మనీషా,రాజేష్,నర్సింగ్ స్టాఫ్, నైస్ పౌ%శీ%దేషన్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజయ్యపేటలో ప్రశాంతంగా ఎలిమెంటరీ పాఠశాల ఎన్నిక...

నక్కపల్లి, ఆగస్టు, 17, ప్రభాతవార్త



మండలం లోని రాజయ్యపేట గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాల తల్లిదండ్రుల అభివృద్ధి కమిటీ సమావేశం శనివారం ప్రశాంతంగా జరిగింది. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో (ఎలిమెంటరీ) స్కూల్ లో కుటమి అభ్యర్థిగా చోడిపిల్లి భవానిని నిర్ణయించి జనసేన పార్టీ నుంచి బరిలోకి దింపి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన స్కూల్ కమిటీ చేయమనుతోపాటు సభ్యులను జనసేన పార్టీ నాయకులు పీక్కి స్వామి, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొంది గురన్న, కార్యవర్గ సభ్యులు పీక్కి చిన్నారి,పిక్కి తాతాజీ,బొంది తాతారావు, కుందేటి శ్రీను, పేర్ల జగదీష్, వంశి,పొన్నాడ భూలోక,గ్రామ పెద్దలు చొక్కా కాశీ, పీక్కి తాతిలు,కూటమి నాయకులు పీక్కి గంగరాజు,పీక్కి సత్తియ్య,మడద రాంబాబు,పీక్కి బుజ్జి లు కలిసి అభినందించారు. .

## బీచ్‌లో పర్యాటకులను రక్షించిన లైఫ్ గార్డులు

విశాఖపట్నం, ఆగస్టు, 17, ప్రభాతవార్త



విశాఖ నగర ఋషికొండ బీచ్ లో మునిగిపోతున్న ముగ్గురు పర్యాటకులను జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించారని జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై. శ్రీనివాసరావు శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.హైదరాబాద్ కు చెందిన 20 మంది పర్యాటకులు శనివారం 17-08-2024 వ తేదీన నగరంలో గల ఋషి కొండ బీచ్ లో స్నేహితులతో కలసి సరదాగా గడిపేందుకు వచ్చారని, వారిలోముగ్గురు స్నేహితులు దీపక్ ( 15 సం.) నితిన్ ( 15 సం.) కౌశిక్ ( 18 సం.) రిప్ కరెంటు లో పడి బీచ్ లోపలికి వెళ్ళిపోతూ మునిగిపోతున్న వారిని నగరంలో బీచ్ ప్రాంతాల్లో నిత్యం నిఘాలో ఉంటున్న జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ సతీష్ ,రాజు లు గమనించి వారిని రక్షించి బయటకి తీసుకువచ్చి మిగిలిన స్నేహితులకు అప్పగించడం జరిగిందని అదనపు కమిషనర్ తెలిపారు.విశాఖ నగరానికి సందర్శకులు, విహారయాత్రికులు, నగర ప్రజలు విశాఖ తీర అందాలను తిలకించేందుకు నిత్యం సముద్రతీరానికి వస్తూ ఉంటారని, సముద్రంలో ప్రమాదాలకు గురికాకూడదని జీవీఎంసీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ సందర్శకులు బీచ్ లలో స్నానానికి దిగి లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని, ఎవరూ కూడా సముద్ర తీర ప్రాంతం వెంబడి బీచ్ లలో స్నానాలకు వెళ్ళి తమ ప్రాణాలకు అపాయం కలిగించుకోరాదని కమిషనర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని శిక్షించాల్సిందే



అనకాపల్లి, ఆగస్టు, 17, ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ మంగళగిరిలో గల పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగ జగదీష్ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి, సమప్రాధాన్యతను ఇస్తూ, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పారదర్శక పాలనతో ముందుకు వెళుతుందని అన్నారు. అదే సమయంలో ఓటమి చెందిన వైసిపి విచ్చన్న మార్గంగా, విధ్వంస మార్గంగా, ప్రభుత్వం ఇమేజ్ ని దెబ్బతీస్తూ, పెట్టుబడులు రాకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని అరాచక పాలన ఆర్థిక విధ్వంసాన్ని, అవినీతి పాలన అంతమొందించాలని ఓటర్లు కసితో వైసీపీని ఓడించినప్పటికీ జగన్ రెడ్డిలో మార్పు రాలేదని, తనకు 40 శాతం ఓట్లు వచ్చాయని అహంకారంతో ఉన్నారని అన్నారు. వాస్తవానికి సంక్షేమ లబ్ధిదారులను బెదిరించడం వల్ల, వైసిపి రాకపోతే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోతాయని భయంతో ఓట్లు వేశారని, ఓటమిపై వైసిపి ఈనాటికి సమీక్ష చేసుకోకపోవడం, జగన్ రెడ్డిలో ఉన్న పెత్తందార వ్యవస్థ బయటపడిందని అన్నారు. రాష్ట్రంలో నాడు నేడు వైసిపి వల్ల నష్టపోతున్నదని, రాష్ట్ర%శీ%లో ఎనిమిది హత్యలు జరిగాయని దాన్లో ఆరు మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని, ఇద్దరు వైసిపి సానుభూతిపరులని ఒకడు రౌడీ షీటర్ అని, ఇటువంటి వారిని జగన్ రెడ్డి వెనకేసుకొస్తున్నారని మండిపడ్డారు. నాడు పదవులు అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు పైన కార్యకర్తల పైన అమానుషంగా అక్రమ కేసులు బనాయించి జైలుకు తరలించి మానసికంగా వారి కుటుంబాలను శోభకు గురిచేసి, నేడు కేసులు విచారణకు రావడంతో బెంబేలెత్తిపోయి రాష్ట్రం విడిచి, దేశం వదిలి పోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయం పై దాడి చేసిన వారికి శిక్షించ తీరాలని రాష్ట్ర డిజిపి కి, నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

అనకాపల్లి, ఆగస్టు, 17, ప్రభాతవార్త



అనకాపల్లి మండలం బవులువాడ గ్రామ పంచాయతీ శివారు జగనన్న కాలని వెళ్ళే మార్గం వద్ద శనివారం తెల్లవారు జామున గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందారని అనకాపల్లి రూరల్ ఎస్ఐ తేజేశ్వరరావు తెలిపారు. మృతుని వివరాలు తెలియరాలేదని, అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురిలో మృతదేహం ఉందని, గ్రామ విఆర్ఓ ఉగ్గిన ఈశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## ప్రాణం పోసే వారి ప్రాణాలు తీయకండి.



ముంచంగిపుట్టు, ఆగస్టు, 17, ప్రభాతవార్త

ప్రాణం పోసే డాక్టర్ల ప్రాణాలు తీయకండి అంటూ శనివారం ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రెండు గంటల పాటు ఓపి సేవలు నిలిపివేసి వైద్యులు, వైద్య సిబ్బంది సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీగా వెళ్లి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం వారు సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద బైటాయించి వారి నిరసన తెలిపి చేశారు. వైద్యుల ఆందోళనకు స్థానిక ప్రజా ప్రతినిధులు ఉద్యోగ, సంఘాల నాయకులు పలు సంఘాల నాయకులు, స్థానిక ప్రెస్ క్లబ్ నాయకులు సభ్యులు మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమంలో కూర్చుని వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, గీతాంజలి, ధరణి, సంతోష్, అన్ని విభాగాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ జెకె మహేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసిన అల్లూరి,అనకాపల్లి జిల్లా కలెక్టర్లు..



పాడేరు, ఆగస్టు, 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ ఎస్. దినేష్ కుమార్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణణ్ లు సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ జెకె మహేశ్వరి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు జిల్లా కలెక్టర్లు స్వాగతం పలికారు.

## మహిళా వైద్యురాలిపై అత్యాచారం అమానుషం

**దేశం సిగ్గుపడే ఘటనను ఖండిస్తూ.. కొవ్వొత్తులతో నిరసన**

గూడెం కొత్తవీధి, ఆగస్టు,17, ప్రభాతవార్త



యావత్తు దేశం సిగ్గుపడేలా మహిళా వైద్యురాలిపై దుండగుల అత్యాచారం అమానుషమని దేశంలో మహిళలకు భద్రత కరువైందని మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు మడపల సోమేష్ కుమార్ అన్నారు.ఈ ఘోర ఘటనను నిరసిస్తూ రింతాడ కూడలిలో కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలిపారు.సాంప్రదాయాలకు అడ్డగా చెప్పుకునే భారతావనిలో ఇటువంటి నీచమైన సంఘటనలు దురదృష్టకరమని ప్రాణం పోసే వైద్యులపై ఇటువంటి ఘటనలను ఖండిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల కారణంగానే మహిళలకు భద్రత కరువైందని మహిళలపై ఇంతటి ఘోర సంఘటనలు జరుగుతున్న మహిళలపై భద్రత చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు.77 ఏళ్ల స్వాతంత్ర్య భారతవనిలో మహిళలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఈ దుర్మార్గానికి పాల్పడిన నిందితులపై కఠినమైన చర్యలు చేపట్టాలని మహిళ లోకానికి భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి నూతన కమిటీ సహకరించండి

**పాఠశాలల సమస్యల పరిష్కారం దిశగా పని చేయండి: గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జి బాబు**

గూడెం కొత్తవీధి, ఆగస్టు,17, ప్రభాతవార్త



మండలంలో అన్ని పాఠశాలలలో ఏర్పాటుచేసిన నూతన కమిటీ పాఠశాలల అభివృద్ధి సహకరించాలని పాఠశాలల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. శనివారం సప్పర్ల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లకు అభినందనలు తెలిపారు.అభివృద్ధికి పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కృషి చేయాలని గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు అంపురంగి బుజ్జిబాబు సర్పంచ్ కాకూరి బుజ్జిబాబు కోరారు.సప్పర్ల ప్రాథమిక ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అలాగే విద్యార్థులకు వసతి ఇబ్బందులు కరెంటు సమస్య వేధిస్తుందని వీటిపై దృష్టి సారించాలని కోరారు.

## వంట కుక్ ప్రఫుల్లకు ఉత్తమ సేవకుడు అవార్డు...

ముంచంగిపుట్టు, ఆగస్టు, 17, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల జోలాపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా వంట కుక్ గా విధులు నిర్వహిస్తున్న జి. ప్రఫుల్ల సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ ఏడాది ఉత్తమ సేవకుడిగా ఎంపిక చేస్తూ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవకుడిగా అవార్డును అందించింది. అతను చేసిన సేవలకు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ప్రఫుల్ల ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీత ప్రఫుల్లను జోలాపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మాన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడుతూ ప్రఫుల్ల సేవకు తగ్గ గుర్తింపు లభించిందని వారంతా సంతోషం వ్యక్తం చేశారు.

## న్యాయం కావాలి ...

**ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపిలు బంద్ ... అత్యవసర సేవలను మినహాయించిన వైద్య సంఘాలు ...**
**వైద్య విద్యార్థిని హత్యలో నిందులను కఠినంగా శిక్షించాలి .. ఎయిమ్స్ ... ఐఎంఏ కూడా బందోలోనే ...**

జ్ఞానాపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా స్థంబించిన వైద్యం ... న్యాయం కావాలి ... దోషులపై కఠిన శిక్ష పడే వరకు పోరాటం సాగిస్తామంటున్న వైద్య విద్యార్థులు. కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై కొంతమంది జరిపిన మానభంగం, హత్య ఉదంతం దేశ వ్యాప్తంగా సంచలనమైంది. విశాఖలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిల్లో అవుట్ పేషెంట్ సేవలను శనివారం వైద్యులు నిలిపివేశారు. కెజిహెచ్, విజిహెచ్, ఇఎస్టీ తదితర ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవుట్ పేషెంట్ సేవలను వైద్యులు బంద్ చేశారు. వైద్య విద్యార్థినికి న్యాయం చేయండి ... న్యాయం జరిగే వరకు పోరాటాలు ఆగవని వైద్య విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. కెజిహెచ్ ఓపి వద్ద వైద్యులు బంద్ పాటిస్తూ వైద్య విద్యార్థినిపై జరిగిన మానభంగం, హత్యపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా వైద్య వర్గాలు శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు బంద్ పాటించాలని ఇండియన్ మెడికల్ అసోషియేషన్ (ఐఎంఏ) పిలుపును ఇవ్వడంతో దేశమంతా వైద్యసేవలకు విఘాతం ఏర్పడింది. దీనిపై దేశంలోని ప్రతిష్టాకరమైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్‌తో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ యూనివర్సిటీలు, వైద్యాలయాల్లోని విద్యార్థులు ఆందోళనకు దిగారు. దియోఘర్ ఎయిమ్స్ మెడికల్ కాలేజీ నుంచి విశాఖకు చెందిన వైద్య విద్యార్థి గోవర్ధన్ అశీష్ ఎఎంసి వైద్య విద్యార్థులతో ఆందోళన నిర్వహించాల్సి విషయాలపై చర్చించడంతో సమస్య మరింత జఠిలంగా మారుతోంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిందితునిగా ఒక వ్యక్తిని అరెస్ట్ చేయడంపై కూడా వైద్య సంఘాలు మండిపడుతున్నాయి. మృతురాలిని సుమారు పది మంది వరకు మానభంగం చేసినట్టు పోస్టు మార్టం రిపోర్టు చెబుతుండగా అందులో ఒకరిని మాత్రమే నిందితునిగా చూపించి కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతున్నట్టు దేశ వ్యాప్తంగా వైద్య విద్యార్థులు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై మండిపడు తున్నారు. వైద్య విద్యార్థినిపై మానభంగం, హత్య సంఘటనపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శనివా రం వైద్య విద్యార్థుల శిభిరానికి వెళ్ళి శిభిరంలో కూర్చుని వారికి సంఘీబావం తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య విద్యార్థినిపై ఇంత దారుణంగా భరితెగించిన వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య విద్యార్థులు నిర్వహిస్తున్న ఆందోళనకు తాను పూర్తి మద్దతును ఇస్తున్నట్టు ఆమె ప్రకటించారు. అలాగే వైద్య విద్యార్థులు నిర్వహిస్తున్న ఆందోళనకు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని వారికి పూర్తి మద్దతను ప్రకటించారు. విధుల్లో ఉన్న వైద్య విద్యార్థినిపై మానవ మృగాల్లా చెరిచి, హత్య చేయడం అమానుషమన్నారు. ఎట్టి పరిస్థితిలో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జగ్గు నాయుడు వైద్య విద్యార్థుల ఆందోళనకు పూర్తి మద్దతును ప్రకటించారు. కోల్‌కాత్తా ఆర్‌జి ఆర్ ఆసుపత్రిలో సిసి కెమారాలు కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. సాక్ష్యాదారాలు లేకుండా చేసేందుకు దుండగులు ఆసుపత్రిపై దాడి చేసి భీభత్సం సృష్టించడం వెనుక పథకం ప్రకారం చేసే పనిగా కనిపిస్తుందన్నారు. ఈ దుర్ఘటనపై హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆపరేషన్ పరివర్తన్..ప్రజల్లో మార్పు తెచ్చెన్..!

**గంజాయికి దూరంగా ఉండాలని గుడ్లపల్లిలో పోలీసులహితవు**

కొయ్యూరు, ఆగస్టు17, ప్రభాతవార్త



గంజాయివంటి నిషేధితపదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలని, లేదంటే జీవితాలు ఛిన్నాభిన్న మవుతాయని కొయ్యూరు సిఐ వెంకటరమణ, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఆపరేషన్‌ప రివర్తన్‌లో భాగంగా జిల్లాఎస్పీ అమిత్‌బర్దర్, అడిషనల్‌ఎస్పీ దీరజ్ ఆదేశాలమేరకు కొయ్యూరుసిఐ వెంకటరమణ, మంపఎస్ఐ లోకేష్‌కుమార్, అలాగే సిబ్బంది శనివారం మండలంలోని గుడ్లపల్లిగ్రామస్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా గ్రామస్థులకు గంజాయివల్ల కలిగే అనర్థాలను వివరించారు. యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. అలాగే సైబర్‌నేరాలపట్ల అవగాహన కలిగి, వాటిబారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవం

గూడెం కొత్తవీధి, ఆగస్టు,17, ప్రభాతవార్త




సమాజంలో సమస్యల పరిష్కారానికి పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని జీకేవీది సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ అప్పల సూరి అన్నారు.శనివారం మండలంలో ఏపీయూడబ్ల్యూజే 67వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు జీకేవీది మీడియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జీకేవీది, ఆర్వి నగర్ ఆసుపత్రులలో రోగులకు పళ్ళు, బ్రెడ్లు వెదురుపల్లి,పి కొత్తూరు పాఠశాలలలో సుమారు 100 మంది విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ కార్యక్రమంలో సీఐ,ఎస్ఐ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల సమస్యల వెలికితీతలో పాత్రికేయుల పాత్ర కీలకమని సమాజంలో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళుతూ ప్రజలకు మేలు చేయడంలో పాత్రికేయులు ముందున్నారన్నారు. సహృదయంతో మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ పాత్రికేయుల సంక్షేమమే లక్ష్యంగా ఏపీయూడబ్ల్యూజే పనిచేయడం హర్షించదగ్గ విషయమని ఎందరో పాత్రికేయులకు ఏపీయూడబ్ల్యూజే భరోసాగా నిలుస్తుందని సీనియర్ పాత్రికేయులన్నారు. దిగ్విజయంగా 57వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## డాక్టర్‌పై దాడికి కురుపాం వైద్య సిబ్బంది నిరసన




కురపాం, ఆగస్టు 17 ప్రభాతవార్త : మండలంలో సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కోల్‌కటా మెడికల్ కళాశాలలో డాక్టర్‌పై జరిగిన హత్యాచారాన్ని ఖండిస్తూ ఆమెకు సంఘీ భావంగా శనివారం నిరసన చేస్తూ ర్యాలీ చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రాణాలు పోస్తున్న డాక్టర్ ప్రాణాలు తీయడం ఎంతవరకు సమంజసమని దీనిపై న్యాయం ఆలస్యం కాకూడదని దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని డాక్టర్లు డిమాండ్ చేశారు. ఆరోగ్యశాఖలో వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని దీనిపై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని కోరారు. బాధితురాలికి న్యాయం వెంటనే జరగకపోతే మా పోరాటం ఉధృతంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీప్, మౌనిక, స్వాతి, సుకృత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలు కాంగ్రెస్ పుణ్యమే



పాచిపెంట, ఆగస్టు 17 ప్రభాతవార్త : ఏకలవ్య పాఠశాలలు మంజూరు కావడానికి కాంగ్రెస్ పార్టీ పుణ్యమేనని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. సరాయివలస ఏకలవ్య పాఠశాల ఇద్దరు ఉపాధ్యాయులు కొండవాగులో కొట్టుకుపోయిన మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని మాజీ డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఆయన సరాయివలస పరిసర ప్రాంతంలో ఉపాధ్యాయులు చనిపోయిన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను వారి కుటుంబాలకు చేర్చినట్లయితే ఎంతో మేలు చేసినట్లు అవుతుందని గిరిజనశాఖ మంత్రి విద్యాశాఖ మంత్రికి తాను కోరుతున్నానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ దారుణం జరిగిందని కొనిన పత్రికలు నిజం తెలియకుండా రాయడం సరికాదని పేర్కొన్నారు. గత 2012-13 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే తాను మంత్రి కిశోర్ చంద్రదేవ్‌ను అభ్యర్థించి నియోజకవర్గంలో ఏకలవ్య మోడల్ పాఠశాలలు మంజూర చేయించానని తెలిపారు. 2013 సంవత్సరం తరువాత ఆంధ్రప్రదేశ్ విడిపోవడంతో 2014లో ప్రభుత్వం మారి టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పట్లో ఆ ప్రభుత్వం ఎటువంటి శ్రద్ధ తీసుకోకపోవడంతో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అప్పట్లో ఏకలవ్య పాఠశాలలో కొంతమంది టీచర్లను, సిబ్బందిని నియామకాలు చేసి చేతులు దులుపేసుకున్నట్లు తెలుగుదేశం ప్రభుత్వం భవనాలు నిర్మాణంపై శ్రద్ధ వహించలేదని ఆరోపించారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈయనతో పాటు ఎస్టీ కమిషన్ చైర్మన్ డి.వి.జి శంకరరావు సంఘటనా స్థలానిన పరిశీలించారు. బాదితులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవానలి కోరారు. కొండవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయులు మృతదేహాలను వెంటనే స్వగ్రామానికి తరలించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



చీపురుపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త : పట్టణంలో పాతకుమ్మరి వీధిలో జడ్పీటీసీ నిధులు సుమారు ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్డు, సిసి డ్రైనేజి నిర్మాణానికి చీపురుపల్లి జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైసీపీ నాయకుడు ఇప్పిలి అనంతం, సర్పంచ్ మంగళగిరి సుధారాణిలు శనివారం నాడు శంకుస్థాపన చేశారు. కుమ్మరి కాలనీలో గల ఈ ప్రాంతంలో సిసి రోడ్డు కాలువలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ స్థానికులు చేసిన వినతి మేరకు జిల్లా పరిషత్ నుంచి జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఐదు లక్షల రూపాయలు నిధులను కేటాయించడంతో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, జిల్లా వైఎస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, వైస్ ఎంపిపి పతివాడ రాజారావు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ సమస్యలను గురించి మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మీసాల వరహాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నేత శివుకు కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్



గరివిడి, ఆగస్టు 17 ప్రభాతవార్త : కొండపాలెంకి చెందిన వైకాపా నాయకులు శివుకు ఆదినారాయణ మృతి పట్ల జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల ఆదినారాయణ ఆకస్మికంగా మృతి చెంఆరు. శనివారం కొండపాలెంలోగల ఆదినారాయణ కుటుంబానికి మజ్జి పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. డీసీసీబీ మాజీ డైరెక్టర్ శివుకు కాంతరావు తండ్రి, వైకాపా నాయకులు శివుకు ఆదినారాయణ మృతికి గల కారణాలను కాంతారావుని జడ్పీ చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. జడ్పీ చైర్మన్ వెంట జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, వైకాపా నాయకులు కొనిశి కృష్ణంనాయుడు, ముల్లు రాంబాబు, బొంపల్లి వెంకట రావు, పి.కుమార్, యడ్ల అప్పారావు, బమ్మిడి కార్తీక్, గేదెల ఆదినారాయణ, హెచ్.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ల నమోదుపై బిఎల్ఓలకు అవగాహన



గజపతినగరం, ఆగస్టు 17 ప్రభాతవార్త : కొత్తఓటర్ల నమోదు ప్రక్రియపై శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో బిఎల్ఒ లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ఉపతహశీల్దార్ సతీష్ మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు షెడ్యూని వివరించారు. తహశీల్దార్ బి.రత్నకుమార్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి అక్టోబర్ 18 వరకు ఇంటింటికి వెళ్ళి ఓటర్ల జాబితా పరిశీలనా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిఎల్ఒలు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



దత్తిరాజేరు, ఆగస్టు 17 ప్రభాతవార్త : జాతీయ నులిపురగుల దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడివో సుబ్రహ్మణ్యం తెలిపారు. మండల కేంద్రమైన ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఆనంద్‌కుమార్ రెండో ఎంఈఒ సుధాకర్, ఆసుపత్రి కమిటీ చైర్మన్ ఇ.అప్పల నాయుడుతో నులిపురుగుల నివారణ చార్టులను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ హెల్త్ సిబ్బంది ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు కలిసి ఒకటి నుంచి 15 సంవత్సరాలలోపు ఉన్న వారందరికీ అల్బండ్‌జోల్ మాత్రలు పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ ఒ.చిన్నకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో 30 కుటుంబాలు చేరిక



చీపురుపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త : చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని మెరకముడిదాం మండలంలో మర్రివలస, బడానయవలస గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్‌సిపిని విడిచి జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు సమక్షంలో శని వారం జనసేన పార్టీలో చేశారు. ఈ సందర్భంగా విసనగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ సిద్ధాంతాలు యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయన్నారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి ఆకర్షితులైన ఎంతో మంది యువత పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కృష్ణవేణినాయుడు, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కోట్ల కృష్ణ, జనసేన నాయకులు సాగి శివాజీ రాజు, బంటుపల్లి గౌరీ శంకరరావు, సత్యనారాయణ తెలంక జగదీష్, ఈశ్వరరావు, పైల ధనుంజయ కిరణ్, సాయి జనసేన శంకర్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, ఆగస్టు 17 ప్రభాతవార్త : ఎస్.కోట ఆర్టీసీ డిఒ వద్ద ఎస్.కోట, విశాఖ పట్నం వెళ్ళే అల్ట్రా పల్లె వెలుగు బస్సును ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నూతన బస్సు సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని లాభాల బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని ఆమె తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాణి, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, తదతరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను పరిరక్షించుకుందాం : ఏఐటియుసి




పార్వతీపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త : కేంద్రంలో ఎన్డీఏ మోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల అవలంబిస్తున్న విధానాలపైన చర్చించేందుకు విశాఖపట్నంలో సెప్టెంబర్‌లో ఎఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని శనివారం ఉదయం స్థానిక ఎన్జీఒ కార్యాలయంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకి దేశసంపదలోని రైల్వేలు, విమానాశ్రయాలు, పోర్టులు, బొగ్గు గనులను కారు చౌకగా అప్పచెబుతున్నారని విమర్శించారు. కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. దేశ అభివృద్ధి, రక్షణ ప్రయోజనాల కన్నా అంబానీ ఆదాని వంటి కార్పొట్ యజామాన్యాల అభివృద్ధి ముఖ్యమన్నారు. ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు బుగత అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పటల్స్, కాంట్రాక్ట్ వర్కర్ల జీవితాలని ప్రైవేటు కాంట్రాక్ట్ ఏజెన్సీలకి అప్పగించడం వల్ల ప్రతి నెల జీతాలు ఇవ్వకుండా శ్రమదోపిడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇ.వి.నాయుడు, ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సింహాద్రి దుర్గారావు, అలజంగి కుమారమ్మ, మజ్జి చంద్రమౌళి, ఆర్.దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య ఉద్యోగులు మృతి బాధాకరం : మంత్రి సంధ్యారాణి



సాలూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త : కొండవాగులో ఇద్దరు ఏకలవ్య ఉద్యోగులు వాగు దాటుతుండగా చనిపోయిన వారి మృతదేహాలను ప్రభుత్వ ఆసపత్రిలో శనివారం ఉదయం మంత్రి సంధ్యారాణి చలించిపోయారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులతో ఆమె చరవాణిలో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఉద్యోగంతో పాటు ఎక్స్‌గ్రేషియా అందించేందుకు ప్రభుత్వపరంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## అత్యాచార నింధితులను కఠినంగా శిక్షించాలి



శృంగవరపుకోట, ఆగస్టు 17 ప్రభాతవార్త : కోల్‌కటా మెడికల్ కళాశాలలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్.కోట ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, సిబ్బంది బారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి నుంచి దేవి బొమ్మ జంక్షన్ వరకు బారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహరంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్ళి తహశీల్దార్ ఎం.అరుణ కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి రిటైర్డ్ సూపరింటెం డెంట్ త్రినాధరావు ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విమానంలో ఉపాధ్యాయుల మృతదేహాల తరలింపు



విజయనగరం, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి: పాచిపెంట మండలంలో రాయిమాను వాగు దాటుతూ మృతిచెందిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. కొటికిపెంట ఏకలవ్య పాఠశాలలో హర్యానాకి చెందిన మహేష్, ఆర్తి విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఇరువురి మృతదేహాలు విమానం ద్వారా వారి స్వస్థలాలకు తరలిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశం మేరకు మృతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

## వల్లూరి ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు చేపట్టాలి

నెల్లిమర్ల, ఆగస్టు 17 ప్రభాతవార్త : మండలంలోని వల్లూరు గ్రామ ఉపాధి హామీ పదకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కంది చంద్రకళపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆ గ్రామానికి చెందిన ఎంపీటీసీ లెంక నాగేశ్వరి, పలువురు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు ప్రతిని సామాజిక తనిఖీ విభాగం సిబ్బందికి, అధికారులకు శనివారం అందజేశారు. అలాగే స్తానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వారు విలేకర్లతో మాట్లాడారు. ఆమె ఫీల్డ్ అసిసెంట్ విధుల్లో బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నదని, ఆమె కు బదులు కొన్ని రోజులు ఆమె భర్త శ్రీనివాసరావు విధులకు హాజరవుతున్నారని, ఫలితంగా తమ కష్టాన్ని సక్రమంగా అంచనా వేయలేకపోవడం వల్ల తమకు వేతనంలో చెల్లింపులో అన్యాయం జరుగుతున్నదని వారు వివరించారు.తమకు పనిని అప్పగించడంలోగాని, జాబ్ కార్డుల మంజూరు లో గాని రాజకీయ కోణంలో చూస్తూ తమకు తీరని అన్యాయంచేస్తున్నదని వారు వివరించారు.పని తవ్వకాల కొలతల్లో కూడా తమకు ఉద్దేశపూర్వకంగా అన్యాయం చేస్తున్నదని వారు ఆరోపించారు. అధికారులు తక్షణమే స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ పనితీరుపై విచారణ చేసి ఆమెపై చర్యలుచేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## వరినారులో నీటి ఎద్దడి : ఏఓ స్వాతికుమారి



లక్కవరపుకోట, ఆగస్టు 18 ప్రభాతవార్త : మండలంలోని వర్షభావ పరిస్థితి వల్ల పలు గ్రామాల్లోని వారినార్ళు నీటి ఎద్దడి గురవుతన్నాయని పలు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలన చేసినప్పుడు ఈ విషయం తెలుస్తుందని ఎల.కోట మండల వ్యవసాయ అధికారిణి స్వాతికుమారి తెలిపారు. శనివారం మండలంలోని కల్లేపల్లి, రేగ, తామరాపల్లి గ్రామాలలో పర్యటించినట్లు ఆమె తెలిపారు. నీటి ఎద్దడి నివారణకు రైతుల మూడు 19,19,19లు అనే మందు ట్యాంక్‌కి 75 గ్రామాలు లేదా ముల్టీకె అనే మందు ట్యాంకుకి 75 గ్రామలు చొప్పున నారు మడి పూర్తిగా తడిచేలా పిచికారి చేయాలని ఏఒ రైతులకు సూచించారు. చాలా గ్రామాలలో సరిపడా నీరు లేక రైతులు వరి ఉబాలు కూడా వేయలేక పోతున్నారని వర్షాలు పడితే తపిపతే రైతులకి ఈ ఇబ్బంది పోదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.కె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్

లక్కవరపుకోట, ఆగస్టు 17 ప్రభాతవార్త : రాష్ట్రంలోని పలు ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న అన్ని కేటగిరీలకి చెందిన ఉద్యోగులకు సంబందించి బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ జివో విడుదల చేయడంతో బదిలీ కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు వైసీపీ ప్రభుత్వంలో నియమించారు. ఇప్పటికీ ఐదేళుళ పూర్తి కావడంతో వారే ఎక్కువ శాతం బదిలీ అయ్యే అవకాశం ఉంది. అయితే వారి సర్వీసు ప్రొబేషన్ పిరియడ్‌తో కలిపి లెక్కిస్తారా లేక ప్రొబేసిన్ పిరుడు కాకుండా ఐదేళుళగా చూస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఇక ఉపాధ్యాయుల్ని, వైద్యశాఖను ఈ ట్రానర్ఫర్ల నుంచి మినహాయించారు. మిగిలిన అన్ని శాఖల్లో ఐదేళ్ళు సర్వీసు పూరి చేసిన వారి స్థల మార్పిడి తప్పదు. ఏది ఎలా ఉన్నా బదిలీలకు ఈ టైంలో ఉద్యోగుల పిల్లల చదువుపై ప్రబావం పడుతుంది. ఇప్పటికే ఫీజు చెల్లించి సగం తరగతులు అయిపోయాయి. ఇప్పుడు ఈ మద్యలో బదిలీతో కొందరు ఉద్యోగులు ఇబ్బంది పడతారనడంలో అతిశయోక్తి లేదు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## అట్టహాసంగా తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీలు



విజయనగరం, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి : న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తైక్వాండో అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ తైక్వాండో క్రీడ బాగా ప్రాచుర్యం పొందుతోందన్నారు. క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదితి గజపతి రాజు మాట్లాడుతూ బాలికలు స్పోర్ట్స్‌లో రాణిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు గురాన అయ్యలు మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల నుంచి రెండు వందల మంది క్రీడాకారులు హాజరయ్యారని తెలిపారు. ఈ పోటీల్లో పతకాలు సాధించిన వారు వచ్చే నెలలో ఆగ్రాలో జరిగే జాతీయ పోటీలకు హాజరవుతారని పేర్కొన్నారు.టీడీపీ నాయకుడు అవనాపు విజయ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వంద రోజుల విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి

### - మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశం



విజయనగరం, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లాలోని అన్ని శాఖలూ తక్షణం వంద రోజుల విజన్ డాక్యుమెంట్ తయారు చెయ్యాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. ఆ యా శాఖల అధికారులతో ఆయన శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 26వ తేదీ నాటికి ముసాయిదా నివేదిక సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు.

## గ్రామాల అభివృద్ధికి నాయకుల తోడ్పాటు అవసరం

### సర్వసభ్య సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి



మక్కువ, ఆగస్టు 17 ప్రభాతవార్త : మండల సర్వసభ్య సమావేశంలో తొలిసారిగా మంత్రి అయిన తరువాత సంధ్యారాణి పాల్గొన్నారు. సర్వసభ్య సమావేశానికి వచ్చిన మంత్రికి జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, ఎంపిపి మర్రిపారమ్మ పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామ స్వరాజ్యంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ఋూద్యమని ముఖ్యమంత్రి కలలు సాకారం కావాలంటే ముఖ్యంగా మండల అధికారులు సహయ సహకారాలు ఎంతో అవసరమని, మండల అధికారులందరూ కలిసి కట్టుగా ఉండి మండల అభివృద్ధికి తోడాంపటు అందించాలని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల వరకే రాకీయాలు చూడాలని తరువాత పార్టీలకు అతీతంగా పని చేయాలని సూచించారని ఆమె తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధికి రాజకీయ నాయకులు కూడా అధికారులకు తోడ్పాటు అందించి కలిసి కట్టుగా గ్రామీణ అభివృద్ధికి దోహదపడాలని మంత్రి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సమావేశాలకు విధిగా సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సంధ్యారాణి విద్య,వైద్యం, తాగునీరు, రోడ్డు పైన ప్రధానంగా ప్రతి గ్రామానికి ప్రతి పౌరునికి అందే విధంగా అందరూ కృషి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సూర్యనారాయణ, తహశీల్దార్ షేక్ ఇబ్రహీం, మండల స్థాయి అధికారులు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## జీవన ప్రమాణాలు పెంచేలా ప్రణాళికలు



విజయనగరం, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి : ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి తద్వారా జిల్లా అభివృద్ధి చెందేలా శాఖల ఐదేళ్ళ కార్యాచరణ ప్రణాళిక ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేర్కొన్నారు.కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ఉపయోగపడే పనులను విజన్ డాక్యుమెంట్‌లో రూపొందించాలని పేర్కొన్నారు. ప్రణాళికలు రూపొందించేప్పుడు శాఖల మధ్య సమన్వయం ఉండాలని, గడువు లోపు ప్రణాళికలు పంపాలని అధికారులను ఆయన ఆదేశించారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి : వైద్యుల డిమాండ్



చీపురుపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త : వైద్య విద్యార్థినిపై హత్యాయత్నానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున శనివారం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సుమారు యాభై మంది వైద్యాధికారులు సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్, ఏపి పారామెడికల్ అసోసియేషన్ సిబ్బంది పిహెచ్‌సి మెడికల్ అసోసియేషన్ సిబ్బంది గరివిడి చీపురుపల్లి, కోనూరు, బొండపల్లి, తెట్టంగి, బొండపల్లి పిహెచ్ సిబ్బంది బారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి ఎం.పి.వి.వినాయక మాట్లాడుతూ వైద్యులకు వైద్య సిబ్బందికి సరైన భద్రత కల్పించాలని కోరారు. కోల్‌కటా వైద్య విద్యార్థినిపై జరిగిన ఘర దుర్ఘటన మరెక్కడా జరగకుండా దోషులను పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ఎం.ప్రసన్నకుమార్, డాక్టర్ కుమార్, డాక్టర్ అర్చన, డాక్టర్ త్రివేణి, డాక్టర్ చండి ప్రియ, డాక్టర్ ఎ.ప్రభాకర్ ప్రసాద్, ఎ.తాజ్‌కుమార్, సాయికరణ్‌లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ సాంబశివరాజు జయంతి వేడుకలు



నెల్లిమర్ల, ఆగస్టు 17 ప్రభాతవార్త : మాజీ మంత్రి, స్వర్గీయ పెనుమత్స సాంబశివరాజు 91వ జయంతి వేడుకలు మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామంలో శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన కుమారుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజుతో పాటు కుటుంబీకులు, వైసిపి నాయకులు అధిక సంఖ్యలో ఆయన స్మృతివనానికి చేరుకుని ఘనంగా నివాళులు అర్పించారు. కొద్ది సేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి డాక్టర్ సూర్యనారాయణరాజు(సురేష్‌బాబు) మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి,ప్రధానంగా విజయనగరం జిల్లా అభివృద్ధికి సాంబశివరాజు దశాబ్దాల కాలం పాటు సేవలు అందించారని అన్నారు. మంచి రాజనీతిజ్ఞుడుగా పేరు గాంచి ఈ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కెవి సూర్యనారాయణరాజు, చనమల్లు వెంకటరమణ, గదల సన్యాసినాయుడు,సముద్రపు రామారావు, పెనుమత్స సంతోష్‌రాజు, రేగాన శ్రీనివాసరావు,అట్టాడ కనకారావు, అట్టాడ కృష్ణ, శ్రీను, ధవళ లక్ష్మణరావు, చంటి రాజు,చిక్కాల వెంకట గోవిందరావు,లెంక గోవిందరావు , మొయిద లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. సాంబశివరాజు జయంతిని పురస్కరించుకుని ధవళలక్ష్మణరావు, సంతోష్‌రాజు ఆధ్వర్యంలో శనివారం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు.

### బొత్స సత్యనారాయణను కలిసిన
## పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి, మాజీ ఉపముఖ్యమంత్రి మరియు రెవెన్యూ శాఖామంత్రి, శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌తో కలిసి బొత్స సత్యనారాయణను విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఛైర్మన్ పిరియా విజయ, పిరియా సాయిరాజ్, ఎచ్చెర్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గొర్లె కిరణ్‌కుమార్, కరిమి రాజేశ్వరరావు, అంధవరపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ప్రీ స్కూల్‌లో బాలామృతం పంపిణీ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధి15 మరియు 17 వార్డుల పరిధిలో అంగన్వాడీ ప్రీస్కూల్‌లో బాలామృతం పంపిణీ చేశారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పాలు, గుడ్లు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతినిధులు జన్నెల సంతోష్‌కుమార్ యాదవ్, పిలక విజయభాస్కర్‌రెడ్డి, టెంక లోకేష్, గిలాని, నందిగామ సరస్వతి, పైల నారాయణ, సచివాలయం మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాం మున్సిపల్ కార్యాలయంలో స్లాబ్‌కు పెచ్చులు
### - భయంతో పని చేస్తున్న సిబ్బంది





**రాజాం, ఆగస్టు 17 ప్రభాతవార్త :** రాజాం మున్సిపల్ కార్యాలయం చాలా రోజులుగా శిథిలావస్థలో కొనసాగుతోంది. కార్యాలయం స్లాబ్‌కున్న పెచ్చులు కింద పడే పరిస్థితులు తలెత్తాయి. కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బంది ఎప్పుడు మీద పడి ప్రమాదం చేసుకుంటుందో భయంతో విధులను చేపడుతున్నారు. సిబ్బంది పని చేసిన సమయంలో తప్ప మిగతా సమయాల్లో కార్యాలయంలో ఉన్న ఫర్నీచర్లను, కంప్యూటర్ పరికరాల పాడవకుండా ఉండేందుకు వాటిపై ప్లేక్సీ బ్యానర్లు కప్పే పరిస్థితి వాటిల్లింది. తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి స్లాబు పెచ్చులను మరమ్మతులు చేసే విధంగా చర్యలు చేపట్టవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఎపిడబ్ల్యుజెఎఫ్ 67వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ పి.దేవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో శంకర్, రాజేష్, గౌరీశంకర్ రామారావు, రాజేష్, శ్యాం, జగన్, నవీన్ తదితరులు వీటిని అందజేశారు.

## సిట్రియోన్ బసాల్ట్ ప్రారంభం

**టెక్కలి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** సిట్రియోన్ ఇండియా బసాల్ట్ విభాగ ఎస్‌యువి కూప్‌ని చక్కగా మర్గ చేసి ఎస్‌యువికి మెరుగైన మరియు చక్కని రిఫైన్మెంట్‌ని కూప్‌కి అందిస్తుందని గర్వంగా ప్రకటించింది. సిట్రియోన్ బసాల్ట్ చక్కని డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది మరియు దాని బోల్డ్ నుంచి విభిలంబిస్తుంది. అది మంచి స్టాన్స్‌ని, ఎక్కడ చూడని విలాసవంతమైన మరియు ఏరో డైనమిక్ సిల్హౌట్‌ని అందిస్తుంది. సిట్రియోన్ యొక్క నిబద్ధత పరిణితిస్తూ ఆధునీకరణ మరియు సౌకర్యానికి ఒక ఉదాహరణగా నిలుస్తుంది మరియు అది 100 సంవత్సరాల వారసత్వాన్ని హాల్‌మార్క్‌గా కలిగి ఉంది. బసాల్ట్ కొత్త తరం ఆటోమోటివ్ అనుభవాన్ని అందిస్తుంది. అది మెరుగైన ఫీచర్స్ మీద ఎక్కువ దృష్టి పెడుతూ చక్కని డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది.

## కేజీబీవీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు



**ఆముదాలవలస, ఆగస్టు 17 ప్రభాతవార్త :** విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస పట్టణం సమీపంలో తాళ్లవలస వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యాలయానికి కంప్యూటర్ రూం, లైబ్రరీ రూమ్, ప్రహరీ నిర్మాణానికి రూ.60.74 లక్షలు నిధులు మంజూరైనట్లు రవికుమార్ తెలిపారు. గత పాలకులు విద్యావ్యవస్థను నాశనం చేశారని, ఇప్పుడున్న ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. వైకాపా ప్రభుత్వం నాడు నేడు పనులు పేరుతో పేరుతో నిధులను పక్కదారి పట్టించారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సంపదరావు మురళీరావు, గొండు రమణ, కస్తూర్బా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యురాలుపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన



**కాశీబుగ్గ, ఆగస్టు 17 ప్రభాతవార్త :** కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలుపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ శ్రీకాకుళం జిల్లా పలాస కేంద్రంలో స్థానిక వైద్యులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు శనివారం చేసిన నిరసన ర్యాలీకు స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష మద్దతు తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కేటీ రోడ్డు మీదుగా కాశీబుగ్గ బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్ళి మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అత్యాచారం, హత్య చేసిన ఘటనలో నిందితులను తక్షణమే శిక్షించాలని ఆమె కోరారు.

## ప్రాణం పోసే డాక్టర్ల ప్రాణాలు తీయొద్దు



**బూర్జ, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మనిషికి ప్రాణం పోసే డాక్టర్ల ప్రాణాలు తీసేందుకు కూడా వెనుకాడని దుర్మార్గులను వెంటనే కఠినమైన శిక్ష విధించాలని బూర్జ మండల వైద్యాధికారులు పావని, రోజా, రాజశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన బూర్జలో కలకత్తాలో జరిగిన మహిళా డాక్టర్ హత్య ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యాధికారులతో పాటు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు అనేక మంది ప్రజలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ నిరసన తెలియజేశారు. సమాజంలో డాక్టర్లపై జరుగుతున్న దాడులను వారు ఖండించారు. మహిళలకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని రంగాల వారు వైద్య సిబ్బందికి మద్దతిస్తూ ఇటువంటి సంఘటనలు దారుణమని దోషులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## ఎపీడీఓగా ఈశ్వరరావు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మామిడి ఈశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన ఎంపీడీఓగా పని చేస్తూ ఎన్నికల నేపథ్యంలో వేరే ప్రాంతానికి తరలి వెళ్లారు. సీతాపురం ఎంపీడీఓ గా పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ విజయనగరం బదిలీపై వెళ్లారు.

## సంతబొమ్మాళిలో వైద్యాధికారుల నిరసన



**సంతబొమ్మాళి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సంతబొమ్మాళిలో ఆలిండియా మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు నౌపడ, దండుగోపాలపురం, సంతబొమ్మాళి, బోరుభద్ర ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది సంయుక్తంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దండుగోపాలపురం, సంతబొమ్మాళి, నౌపడ వైద్యులు డాక్టర్ సుధీర్, సంధ్య, నందిని మాట్లాడుతూ కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై నిందితులను శిక్షించి వారికి శిక్ష పడేటట్లు చూడాలని, ప్రభుత్వ వైద్యులకు భద్రత కల్పించాలని కోరారు. కలకత్తాలో ట్రైనీ వైద్యులు ప్రాణాలకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంతబొమ్మాళి పిహెచ్‌సి వద్ద నిరసన తెలిపిన వైద్యులు వైద్య సిబ్బంది ప్లేకార్డులతో ర్యాలీగా సంతబొమ్మాళి బస్టాండ్ వరకు వెళ్లి వియ్ వాంట్ జస్టిస్, దోషులను శిక్షించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే దర్యాప్తు చేసి నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రేజేటి సుబ్రహ్మణ్యం, వెంకటరావు, ఎంఎల్‌హెచ్‌పిలు, స్టాఫ్ నర్సులు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలపై అవగాహన



**కొత్తూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం ఇరపాడు రైతు సేవా కేంద్రంలో శనివారం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ ఫర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హిరమండలం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ ఎ.హరినాథ్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అలాగే బ్యాంకింగ్ పథకాలు, ప్రైవేట్ ఆర్థిక సంస్థల మోసాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, రిజర్వ్ బ్యాంకు అంబుడ్స్‌మన్ తదితర అంశాలపై హాజరైన సభ్యులకు అవగాహన కల్పించారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఎటిఎం కార్డు పిన్‌నెంబర్, ఆధార్‌కార్డు నెంబర్లు, ఓటిపి నెంబర్లను అపరిచిత వ్యక్తులకు నేరుగా గానీ, చరవాణిలో గానీ ఎట్టి పరిస్థితుల్లో చెప్పరాదని అవగాహన చేశారు. పైన తెలిపిన అంశాలు అపరిచిత వ్యక్తులకు తెలిపితే జరిగే అనర్థాలు గూర్చి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఎ.హరినాథ్, హిరమండలం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్‌లు పి.వెంకటేశ్వరరావు, డి.గోపి, పి.హేమలత, సచివాలయ గ్రామ, వ్యవసాయ సహాయకురాలు ఎం.కుసుమ, ఇరుపాడు గ్రామైఖ్య సంఘ సహాయకులు బి.బెనర్జీలతో పాటు సభ్యులు హాజరయ్యారు.

## హిజ్రాల సమస్యలు పరిష్కరిస్తా : మంత్రి అచ్చెన్నాయుడు





**కోటబొమ్మాళి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** హిజ్రాల సమస్యలు పరిష్కరిస్తానని రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు కలిసి హిజ్రాలు సమాజంలో తమ వర్గానికి చిన్న చూపు చేస్తున్నారని, కూటికోసం కోటి విద్యలు అన్న చందాన తమ జీవనం ఏదోలా నెట్టికొస్తున్నామని అయితే అందరి నోట తాము హేళన పాలవుతున్నామన సమాజంలో మాకంటు ఒక గుర్తంపునిచ్చేలా ప్రభుత్వం సహకరించాలని కోరారు. మేము కూడా అన్ని రంగాల్లో రాణించగలమని వారు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి మీ విషయం ముఖ్యమంత్రి వద్దకు తీసుకు వెళ్లి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బ్రహ్మకుమారిలు అచ్చెన్నాయుడుకు సోదరి భావంతో రాఖీ కట్టి ఆశీర్వదించారు. ప్రతి ఒక్కరిని సమస్య పరిష్కరిస్తామని ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో శాఖాపరంగా సమీక్షిస్తున్నానని అందరి సమస్యలు అవగతం చేసుకుంటానని అందరికీ సమ న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

## ఏసుక్రీస్తు మార్గదర్శకుడు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు మార్గదర్శకుడని ఏపీ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌డిఆర్ నక్క అన్నారు. సోంపేట ఆంధ్రా బాపిస్ట్ చర్చ్‌లో సిబిసిఎస్ఈ కన్సల్‌టేషన్ మరియు సంఘ ఐక్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ డాక్టర్ సామ్యూల్, సుధీర్, ఆల్‌ఫ్రెడ్ సుధాకర్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ దీపక్‌కుమార్, రొయ్య రాజ్ కుమార్, శామ్యూల్, వర్ధాన్ దేవదాసి, లీలా అదష్య తదితరులు పాల్గొన్నారు.

## నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**వీరఘట్టం, ఆగస్టు 17 ప్రభాతవార్త :** బోధన కళాశాలల్లో, ఆసుపత్రుల్లో పని చేసే వైద్యులకు, వైద్య విద్యార్థులకు రక్షణ కరువైందని ఇటీవల కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసినందుకు నిరసనగా మండల కేంద్రం వీరఘట్టంలో వీరఘట్టం, బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వైద్యాధికారులు, సిబ్బందితో శనివారం ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పని చేసే ప్రాంతాల్లో నిఘాతో పాటు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారంతా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం, బిటివాడ వైద్యాధికారులు పి.ఉమామహేశ్వరి, మానస, నితీషా, హెల్త్ ఎడ్యుకేటర్ ఆదిలక్ష్మి, ఎఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్ ఘటనపై రాజాంలో నిరసన తెలిపిన వైద్యులు



**రాజాం, ఆగస్టు 17 ప్రభాతవార్త :** బెంగాల్‌లో ఇటీవల వైద్యురాలుగా విధులు నిర్వహిస్తున్న ముమితపై అత్యాచారం సంఘట నపై రాజాంలో స్థానిక ఆసుపత్రి ఆవరణలో వైద్యులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు తలే రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు చేయడం కోసం వచ్చిన మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన చాలా బాధాకరమని తెలిపారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని నిర్భయ చట్టాలు పెట్టినా మహిళలపై మాత్రం అఘాయిత్యాలు, దాడులు మాత్రం ఆగడం లేదని ఆవేదన చెందారు. ఈ ఘటనకు సంబంధించి వారిని కఠినంగా శిక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు గార రవిప్రసాద్, జూనియర్, సీనియర్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్‌పై అత్యాచారాన్ని ఖండిస్తూ స్వర్ణభారతి విద్యార్థులు నిరసన



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :** కోల్‌కత్తాలో మహిళా డాక్టర్‌పై చేపట్టిన అత్యాచారానికి స్వర్ణభారతి విద్యార్థులు నిరసన తెలియజేశారు. పంజావీధి, దాసన్నపేట ఆసుపత్రి రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. విద్యాసంస్థల ఛైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### 21 వాహనాల నుంచి
## అపరాధ రుసుం విధింపు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :** రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధి జరడా జంక్షన్ వద్ద రూరల్ ఎస్సై ఎన్.లక్ష్మణరావు వాహనాల తనిఖీ నిర్వహించారు. 21 వాహనాల నుంచి 12,230 రూపాయల అపరాధ రుసుం విధించారు.

## కోరం పూర్తికాక ఛైర్మన్ ఎన్నిక మళ్లీ వాయిదా

**కోటబొమ్మాళి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** కోరం పూర్తికాక మళ్లీ వాయిదాపడ్డ మండలంలోని దంత ప్రాథమికోన్నత పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. శనివారం 8 తరగతులకు గాను 5 తరగతులలో మెంబర్లను ఎన్నుకున్నారు. మూడు తరగతుల్లో కోరం పూర్తి కాక ఎన్నుకోలేదు. మూడు తరగతులు మాత్రమే పూర్తి కాని నేపథ్యంలో మరోమారు వాయిదాకు దారి తీసింది. గతంలో జరిగిన ఘర్షణల నేపథ్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పలు చర్యలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులుగా ఎం.మన్మధరావు, జి.ఆనందరావులు హాజరైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొండు నారాయణరావు తెలిపారు. అలాగే ఎన్నికల తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన అన్నారు.

# శ్రీకాకుళం వార్త



## అధిక రేట్లుకు విక్రయిస్తున్న ఎరువులు..!
### - పట్టించుకోని వ్యవసాయాధికారులు



**ఆముదాలవలస, ఆగస్టు 17 ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు, వ్యవసాయ పరపతి సంఘాలు ద్వారా ఎరువులు అందిస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికి సామాన్య రైతుకు ఎరువులు అందడం లేదు. దీంతో సామాన్య రైతులకు ఎరువులు కొరత తప్పడం లేదు. చేసేది లేక ప్రైవేటు షాపుల్లో అదనపు ధర చెల్లించి కొనుక్కోవల్సిన పరిస్థితి ఎదురైంది. ప్రైవేటు షాప్ యజమాన్యాలతో వ్యవసాయ అధికారులు చేతులు కలపడంతో అధిక ధరలకు విక్రయిస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని చెప్పవచ్చు. పత్రికల్లో వస్తే గాని అధికారులు షాపులు తనిఖీ చేసిన పాపాన పోలేదు. రికార్డుల్లో మాత్రం తనిఖీలు చేస్తున్నట్లు పొందుపరుస్తున్నారు. ఎరువుల విక్రయాల పేరుతో పురుగు మందు అమ్ముతున్నా చూసి చూడనట్లు వ్యవసాయ అధికారులు వ్యవహరిస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల వద్ద ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సొమ్ములు చెల్లించి కొనుక్కోవాలని ప్రభుత్వం చెబుతుంటే ముందు డబ్బులు చెల్లించితే గాని ఎరువులు అందించడం జరగదని స్థానిక రైతు భరోసా కేంద్రాల ఏఈఓలు చెబుతున్నారు. సకాలంలో ఎరువులు అందుబాటులో లేకపోవడంతో రైతులు ప్రైవేటు షాపులను ఆశ్రయించే పరిస్థితి వచ్చేది కాదు. సచివాలయ పరిధిలో ఉన్న ఏఈఓలు కూడా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించే పరిస్థితులు కాన రావడం లేదు. అనుమతులు లేకుండా నాశిరకం పురుగుమందులు విక్రయాలు జరుపుతున్నారు అయినా చర్యలు కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధిక ధరలకు విక్రయిస్తున్న ప్రైవేటు షాపులపైన రైతు భరోసా కేంద్రాల ద్వారా వచ్చే ఎరువుల పంపకాల పైన దృష్టి సారిస్తే బాగుంటుంది. అధిక ధరలకు ఎరువులు విక్రయాలపై స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎం.మోహనరావు వద్ద ప్రస్తావించగా కొత్తవలస షాపుకు ఎరువులు విక్రయాలకు లైసెన్సులు మాత్రం ఇచ్చామని అధిక ధరలకు అమ్ముతున్న విషయం తనకు తెలియదని రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని సమాధానం చెప్పారు.

### భూలోకమాత విగ్రహాన్ని
## ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :** లొద్దపుట్టి గ్రామంలో భూలోకమాత దేవి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. జాతీయ రహదారి పక్కన ఉన్న విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు స్థానికురాలైన రోకళ్ల జానకి గుర్తించి గ్రామస్తులకు తెలియజేశారు. ఎన్నో దశాబ్దాలుగా కొలుస్తున్న భూలోకమాత విగ్రహం కాళ్ల భాగంలో ధ్వంసం చేయడం పట్ల స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది: 16-08-2024

ఋణగ్రహీత చిరునామా: 1. మెస్సర్స్ వారాహి నారాయణ గణపతి సిమెంట్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీమతి పడాల బేబి రెడ్డి, భర్త : పడాల రామచంద్రారెడ్డి, బురుగం గ్రామం & పంచాయితీ, కంచిలి మండలం, శ్రీకాకుళం జిల్లా.. 2. శ్రీమతి పడాల బేబి రెడ్డి, భర్త : పడాల రామచంద్రారెడ్డి, డి.నెం. 17-156, బిఎస్ కాలనీ 2, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284. 3. శ్రీ పడాల రామచంద్రారెడ్డి, తండ్రి : సూరారెడ్డి, డి.నెం. 17-156, బిఎస్ కాలనీ 2, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284.4. శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి, తండ్రి: సత్యనారాయణ రెడ్డి, డి.నెం.4-8, పల్లపు వీధి, కుటుకులూరు, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533264. 5. శ్రీ కర్రి శ్రీనివాసరెడ్డి, తండ్రి : కర్రి సత్యనారాయణ రెడ్డి, గాంధీ నగర్, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 01-11-2023**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.01-11-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.98,69,534/-** (అక్షరాల తొంభై ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.02.11.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.25.01.2024**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 31-01-2024**న **(ఈనాడు : శ్రీకాకుళం జిల్లా (తెలుగు)** మరియు **దీ హిందూ : విశాఖపట్నం అవుట్ స్టేషన్ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.01-11-2023**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తుల వివరములు**

**1. శ్రీ కర్రి శ్రీనివాసరెడ్డి మరియు శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి గార్లకు చెందిన ఆస్తి :** **ఐటమ్ నెం.1:** శ్రీకాకుళం జిల్లా, సోంపేట సబ్ రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సోంపేట పంచాయితీ, మొగలికొత్తూరు గ్రామం, ఇందిరమ్మపేట వీధి చివర, ఖాళీ స్థలం దక్షిణం వైపు సమీప డోర్ నెం.17-407 వద్ద సర్వే నెం.220/4 లోని V ని సూచిస్తున్న కొలతలు తూర్పు - పడమర 40 అ॥లు, ఉత్తరం - దక్షిణం 50 అ॥లు, 2000 చ॥అ॥లు లేదా 222.22 చ॥గ॥లు మరియు 186.66 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణం గల ప్లాట్ నెం.6 ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** బెండ్లం దామోదరం గారి ఖాళీ స్థలం, **దక్షిణం :** వూట్ల గాంధీ గారి ఖాళీ స్థలం, **పడమర :** బొండపల్లి సింహాచలం గారి ఖాళీ స్థలం, **ఉత్తరం :** రాజమార్గం (రోడ్డు). **ఐటమ్ నెం.2:** శ్రీకాకుళం జిల్లా, సోంపేట సబ్ రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సోంపేట పంచాయితీ, మొగలికొత్తూరు గ్రామం, ఇందిరమ్మపేట వీధి వెనుక వైపు, ఖాళీ స్థలం దక్షిణం వైపు సమీప డోర్ నెం.18-256 వద్ద సర్వే నెం.220/4 ని సూచిస్తున్న కొలతలు తూర్పు - పడమర 20 అ॥లు, ఉత్తరం - దక్షిణం 50 అ॥లు, 1000 చ॥అ॥లు లేదా 112 చ॥గ॥లు మరియు 93.33 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** పడాల రామచంద్రారెడ్డి, తాడి సూర్యనారాయణ రెడ్డి గార్ల ఖాళీ స్థలం, **దక్షిణం :** వూట్ల మోహన్ దాస్ గాంధీ గారి ఖాళీ స్థలం, **పడమర :** తేజేశ్వరరావు గారి ఖాళీ స్థలం, **ఉత్తరం :** రాజమార్గం (రోడ్డు).

**2. శ్రీ పడాల రామచంద్రారెడ్డి మరియు శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి గార్లకు చెందిన ఆస్తి :** శ్రీకాకుళం జిల్లా, కంచిలి మండలం, బురగం పంచాయితీ, బురగం గ్రామం వద్ద **1.** సర్వే నెం.40/5ఎ లోని ఎ.0.07 సెంట్లు లేదా 0.028 హెక్టార్లు, **2.** సర్వే నెం.40/4 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **3.** సర్వే నెం.40/11ఎ లోని ఎ.0.09 సెంట్లు లేదా 0.036 హెక్టార్లు, **4.** సర్వే నెం.40/6ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **5.** సర్వే నెం.40/10ఎ లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **6.** సర్వే నెం.40/8ఎ లోని ఎ.0.24 సెంట్లు లేదా 0.096 హెక్టార్లు, **7.** సర్వే నెం.40/9ఎ లోని ఎ.0.16 సెంట్లు లేదా 0.064 హెక్టార్లు, **8.** సర్వే నెం.40/2 లోని ఎ.0.05 సెంట్లు లేదా 0.020 హెక్టార్లు, **9.** సర్వే నెం.41/2ఎ లోని ఎ.0.12 సెంట్లు లేదా 0.048 హెక్టార్లు, **10.** సర్వే నెం.41/3ఎ1 లోని ఎ.0.11 సెంట్లు లేదా 0.044 హెక్టార్లు, **11.** సర్వే నెం.39/14ఎ లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **12.** సర్వే నెం.39/9ఎ లోని ఎ.0.07 సెంట్లు లేదా 0.028 హెక్టార్లు, **13.** సర్వే నెం.39/3 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **14.** సర్వే నెం.39/5 లోని ఎ.0.15 సెంట్లు లేదా 0.060 హెక్టార్లు, **15.** సర్వే నెం.39/12ఎ లోని ఎ.0.01 సెంట్లు లేదా 0.004 హెక్టార్లు, **16.** సర్వే నెం.40/3 లోని ఎ.0.11 సెంట్లు లేదా 0.044 హెక్టార్లు, **17.** సర్వే నెం.39/10ఎ లోని ఎ.0.03 సెంట్లు లేదా 0.012 హెక్టార్లు, **18.** సర్వే నెం.39/13ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **19.** సర్వే నెం.40/1 లోని ఎ.0.06 సెంట్లు లేదా 0.024 హెక్టార్లు, **20.** సర్వే నెం.40/7ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **మొత్తం ఎ.1.79 సెంట్లు లేదా 0.716 హెక్టార్లు లేదా 8663.6 చ॥గ॥లు లేదా 7277.42 చ॥మీ॥ల విస్తీర్ణం** గల మెట్ట భూమి యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు:** నీటి కాలువ, **దక్షిణం :** గుర్రు లక్ష్మీ నారాయణ, పైడిశెట్టి రాధారాణి & ఇతరుల మెట్ట భూమి, **పడమర :** గుర్రు చంద్రమ్మ, పైడిశెట్టి రాధారాణి & ఇతరుల మెట్ట భూమి, **ఉత్తరం:** జలాంత్రకోట రోడ్డు మరియు గుర్రు చంద్రమ్మ & ఇతరుల మెట్ట భూమి.

తేది: 17-08-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

18-8pg10exM.qxd:18-8pg10exM.qxd 1/1/02 5:51 AM Page 1



# చెన్నై సూపర్ కింగ్స్‌లో షాకింగ్ ప్లేయర్లు

## రిటైనర్స్ జాబితాలో ఆరుగురు

### కీలక నిర్ణయం తీసుకున్న చెన్నై ఫ్రాంఛైజీ



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో చెన్నై సూపర్ కింగ్స్ మరోసారి అద్భుత ప్రదర్శన చేసింది. కానీ ప్లే ఆఫ్స్‌లో చోటు కోల్పోయింది. ఇప్పుడు జట్టు తదుపరి సీజన్ కోసం సన్నాహాలు ప్రారంభించింది. ఐపీఎల్-2025కు ముందు మెగా వేలం నిర్వహించనున్న నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ తమ జట్టు నుండి చాలా మంది ఆటగాళ్లను తొలగించవలసి ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఏజట్టు అయినా కేవలం నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకోవచ్చు (జట్టులో ఉంచుకోవడం). అయితే ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నందున ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు ఫ్రాంచైజీలకు అనుమతి ఇచ్చే వీలుందనే నమ్మకంతో ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు నిర్ణయం తీసుకుంది. వీరిలో చైన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ గురించి ఇప్పటికే చర్చ నడుస్తోంది. అయితే ధోనీని ఎలాగైనా తమ వద్దే ఉంచుకోవాలని ఫ్రాంచైజీ భావిస్తోంది. అలాగే చెన్నై జట్టులో ధోనీ తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజనులో అద్భుత ప్రదర్శన చేశాడు. అతడు జట్టుకు అత్యంత ముఖ్యమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. అతనిని నిలుపుకోవడం చాలా ముఖ్యమని చెన్నై భావిస్తోంది. ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌లు ఆడిన గైక్వాడ్ 2,380 పరుగులు చేశాడు. అతను 41.75 సగటు, 136.86 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. రుతురాజ్ పేరిట 2 సెంచరీలు కూడా ఉన్నాయి. ఇక చెన్నై జట్టులోని అత్యంత ముఖ్యమైన సభ్యుల్లో రవీంద్ర జడేజా ఒకడు. అతను అద్భుతమైన ఆల్ రౌండర్ మాత్రమే కాదు, జట్టు నాయకత్వ సమూహంలో కూడా సభ్యుడిగా ఉన్నాడు అతని ఆల్ రౌండ్ సామర్థ్యం అతన్ని చెన్నైకి అవసరమైన ప్లేయర్‌గా చేసింది. ఐపిఎల్‌లో ఇతరు 240 మ్యాచ్‌ల్లో 2,959 పరుగులు చేశాడు. 160 వికెట్లు కూడా తీశాడు. అలాగే తుఫాన్ బ్యాటింగ్‌కు ప్రసిద్ధి చెందిన శివమ్‌దూబే చెన్నై తరఫున అద్భుత ప్రదర్శన చేశాడు. అతడు శక్తివంతమైన బ్యాట్స్‌మెన్ కావడంతో పాటు, జట్టు మిడిల్ ఆర్డర్‌కు బలాన్ని అందిస్తున్నాడు. ఐపిఎల్ 2024లో భారీ సిక్సర్లు కొట్టిన అతన్ని ఎలాగైనా అట్టిపెట్టుకోవాలని యాజమాన్యం పట్టుదలతో ఉంది. శివమ్ ఇప్పటి వరకూ ఐపిఎల్‌లో 65 మ్యాచ్‌లు ఆడాడు.

ఈ కాలంలో అతను 30.04 సగటు, 146.68 స్ట్రైక్ రేట్‌తో 1,502 పరుగులు చేశాడు. అతని పేరిట 101 సిక్సర్లుకూడా ఉన్నాయి. ఇక శ్రీలంకకు చెందిన మతిష పతిరన ప్రతిభావంతుడైన యువ బౌలర్. చైన్నై కోసం చాలా ముఖ్యమైన వికెట్లు పగడొట్టాడు. జట్టు బౌలింగ్ దాడిని బలోపేతం చేశాడు. పతిరానాపై ధోనీకి చాలా నమ్మకం ఉంది. పతిరన 20ఐపిఎల్ మ్యాచ్‌ల్లో 34 వికెట్లు తీశాడు. న్యూజిలాండ్ తుఫాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ రచిన్ రవీంద్ర తొలి ఓవర్లలో వేగంగా పరుగులు చేయడంలో ఫేమస్ అయిన రచిన్ తాను లాంగ్ రేజ్ హార్స్ అని నిరూపించుకున్నాడు. రచిన్ 10 ఐపిఎల్ మ్యాచ్‌ల్లో 22.2 సగటుతో 160.87 స్ట్రైక్ రేట్‌తో 222 పరుగులు చేశాడు. చెన్నై జట్టు ఎప్పుడూ టాప్ ఆర్డర్‌లో లెఫ్ట్ ఆర్మ్ బ్యాట్స్‌మెన్‌కే ప్రాధన్యతనిస్తోంది.



## ప్రో కబడ్డీలో 118ం మంది ఆటగాళ్లు అమ్మకం

**న్యూఢిల్లీ:** రెండు రోజుల పాటు జరిగిన ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ఆటగాళ్ల వేలం పాట ముగిసింది. ఈ వేలంలో మొత్తం 118 మంది ఆటగాళ్లు అమ్ముడు పోయారు. మొత్తం మీద ప్రొ కబడ్డీ లీగ్ చరిత్రలో 11వ సీజన్ కోసం నిర్వహించిన రెండు రోజుల వేలంపాటలో రికార్డు స్థాయిలో ఇద్దరు ప్లేయర్లు సచిన్ 2.15 కోట్ల రూపాయలతో తమిళ్ తలైవాస్ ఫ్రాంచైజీ, మొహ్మద్ రెజా 2.07 కోట్ల రూపాయలతో హరియాణా ఫ్రాంచైజీ అత్యధిక ధర చెల్లించి సొంతం చేసుకున్నాయి. కాగా ఈ వేలంపాట తొలి రోజు 2 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసేందుకు వెనుకాడని ఫ్రాంచైజీలు రెండో రోజు మాత్రం పెద్దగా ఎగబడ లేదు. రెండో రోజు సి, డి కేటగిరీ ఆటగాళ్ల వేలం నిర్వహించగా, ఏ ఒక్కరూ కోటి రూపాయలకు వరకూ వెళ్ల లేకపోయారు. రెయిడర్ అజిత్ కుమార్‌కు అత్యధికంగా 66 లక్షల రూపాయలు దక్కాయి. రెండో రోజు వేలంలో ఇదే పెద్ద మొత్తం కాగా, పుణేరి పల్టన్ ఆ రెయిడర్‌ను దక్కించుకుంది. జై భగవాన్‌ను 63 లక్షల రూపాయలకు బెంగుళూరు బుల్స్ కొనుగోలు చేసింది. వీరిద్దరితో పాటు, సి కేటగిరీలో మరో ఇద్దరు అర కోటి మార్క్ దాటారు. ఆల్ రౌండర్ గుర్‌దీప్‌ను 59 లక్షల రూపాయలకు, డిఫెండర్ దీపక్ రాజేందర్ సింగ్‌ను 50 లక్షల రూపాయలతో పట్నా పైరేట్స్ దక్కించుకుంది. ఇక డి కేటగిరి ఆటగాళ్ల జాబితాలో రెయిడర్ అర్జున్ రాఠికి అత్యధికంగా 41 లక్షల రూపాయలు లభించాయి. బెంగాల్ వారియర్స్ అతన్ని చేజిక్కించుకోగా, ఆ తర్వాత ఇంకెవరూ ఈ జాబితాలో కనీసం 20 లక్షల రూపాయలను అయినా పొంద లేకపోయారు. మొహ్మద్ అమన్‌ను 16.20 లక్షల రూపాయలకు పుణరి పల్టన్, రెయిడర్ స్టువర్ట్ సింగ్‌ను 14.20 లక్షల రూపాయలకు యు ముంబా జట్లు తీసుకున్నాయి.

## కఠిన వైఖరితోనే టీమిండియాలో మార్పు

### భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి



**న్యూఢిల్లీ:** తమ కఠిన వైఖరి కారణంగానే టీమిండియా స్టార్లలో మార్పు వచ్చిందని భారత్ క్రికెట్ నియంత్రణ బోర్డు (బిసిసిఐ) కార్యదర్శి జై షా స్పష్టం చేశాడు. యువ క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ దేశవాళీ టోర్నీల్లో ఆడటమే ఇందుకు నిదర్శనమన్నాడు. అందరి కంటే ముందుగా రవీంద్ర జడేజా విషయంలో తాను ఈ వైఖరి అవలంభించి నట్లు వెల్లడించాడు. సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న భారత క్రికెటర్లు ఫిట్‌గా ఉండి, జాతీయ జట్టుకు దూరంగా ఉన్న సమయంలో కచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలనే నిబంధనలను ప్రవేశపెట్టాన్నాడు. అయితే వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్, మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ బోర్డు ఆదేశాలను లెక్క చేయాలేదని వెల్లడించాడు. ఈ నేపథ్యంలోనే వీరిద్దరిని సెంట్రల్ కాంట్రాక్టు నుండి తప్పిస్తూ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంద న్నారు.



## అమెరికా వేదికగా మహిళల టి20 వరల్డ్ కప్!


### ఆతిథ్యం ఇచ్చేందుకు అమెరికా, జింబాబ్వే ఓకే

### 20న జరిగే బోర్డు డైరక్టర్ల భేటీలో ఫైనల్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీ అమెరికా వేదికగా జరిగే ఛాన్స్ ఉంది. దీనికి సంబంధించి ఇప్పటికే అమెరికా క్రికెట్ కౌన్సిల్‌కు తన అంగీకారాన్ని తెలిపింది. ఇదే సమయంలో జింబాబ్వే కూడా తమ దేశంలో మహిళల టి20 ప్రపంచ కప్ టోర్నీని నిర్వహించేందుకు అభ్యంతరం లేదని ప్రకటించింది. కాగా బంగ్లాదేశ్‌లో వచ్చే అక్టోబరులో నిర్వహించాల్సిన మహిళల టి20 వరల్డ్ కప్‌పై ఇంకా సందిగ్దత కొనసాగుతోంది. బాంగ్లాదేశ్‌లో నెలకొన్ని రాజకీయ అనిశ్చితుల దృష్ట్యా ఈ మహిళల టి 20 వరల్డ్ కప్ వేదిక మారే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఇప్పటికే ఈ టోర్నీని నిర్వహించేందుకు ప్రత్యమ్నాయ అవకాశాలను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పరిశీలిస్తోంది. అందులోభాగంగా భారత్‌లో నిర్వహించాల్సిందిగా భారత్ క్రికెట్ బోర్డును కోరడం, అందుకు అవకాశం లేదని క్రికెట్ కౌన్సిల్‌కు రిప్లై ఇవ్వడం జరిగింది. ఈ టోర్నీ జరిగే అక్టోబరు నెలలో భారత్‌లో వర్షాలు పడే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో ఐసిసి ఆఫర్‌ను భారత్ క్రికెట్ బోర్డు తిరస్కరించింది. అయితే ఈ మెగా ఈవెంట్ నిర్వహణకు అమెరికా ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. తమ నిర్ణయాన్ని ఇప్పటికే క్రికెట్ కౌన్సిల్‌కు అమెరికా క్రికెట్ బోర్డు తెలియచేసింది. మరోవైపు ఇదే సమయంలో జింబాబ్వే క్రికెట్ బోర్డు కూడా మహిళల టి20 వరల్డ్ కప్‌ను తమ దేశంలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. ఇటీవల కాలంలో రెండు వన్డే ప్రపంచ కప్ క్వాలిఫైయర్ మ్యాచ్‌లను జింబాబ్వే విజయవంతంగా నిర్వహించింది. ఈ క్రమంలో వరల్డ్ కప్ వంటి మెగా ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వాలని జింబాబ్వే యోచిస్తోంది. కాగా ఈనెల 20వ తేదీన జరుగనున్న బోర్డు డైరక్టర్ల సమావేశంలో ఈ విషయమై ఒక స్పష్టత రానుంది. అయితే మహిళల టి20 ప్రపంచ కప్ టోర్నీ నిర్వహించే విషయమై తమ నిర్ణయాన్ని వెల్లడించాడానికి కొంత సమయం కావాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఇంటర్నషనల్ క్రికెట్ కౌన్సిల్‌ను కోరింది. ఇక ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ మేరకు ఈ మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీ అక్టోబరు 3వ తేదీ నుండి 20వ తేదీ వరకూ జరగాల్సి ఉంది.

## రెండో టెస్టులో దక్షిణాఫ్రికా ఆధిపత్యం

### 144 పరుగులకే ఆలౌట్ అయిన వెస్టిండీస్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా మెరుగైన బ్యాటింగ్ ప్రదర్శన కనపరిచింది. రెండో ఇన్నింగ్స్‌లో 26 ఓవర్లలో వికెట్ నష్టానికి 93 పరుగులు చేసింది. దాంతో దక్షిణాఫ్రికా ఆధిక్యం 109 పరుగులకు చేరింది. టోనీ జోర్జి 72 బంతుల్లో 39 పరుగులు, 5 ఫోర్లతో రాణించాడు. అంతకు ముందు దక్షిణాఫ్రికాకు తొలి ఇన్నింగ్స్‌లో 16 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. సఫారీ బౌలర్ల ధాటికి వెస్టిండీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ అయింది. జేసన్ హోల్డర్ 88 బంతుల్లో 54 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తో నాటౌట్‌గా ఒంటరి పోరాటం చేసి అర్థ సెంచరీ సాధించాడు. కిసీ కార్తీ 37 బంతుల్లో 26 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్, జాసన్ హోల్డర్ 88 బంతుల్లో 54 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్, షామర్ జోసెఫ్ 27 బంతుల్లో 25 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో జట్టు స్కోరును పెంచడంలో కీలకంగా వ్యవహరించారు. వియాన్ ముల్డర్ (4/32), బర్గర్ 3/49), కేశవ్ మహరాజ్ 2/8) వెస్టిండీస్‌ను దెబ్బ తీశారు. కాగా దక్షిణాఫ్రికా కూడా తమ తొలి ఇన్నింగ్స్‌లో 97 పరుగుల వద్దే 9వ వికెట్ కోల్పోయినా డీన్ పీట్ 38 పరుగులతో నాటౌట్‌గాను, బర్గర్ 23 పరుగులతో కలిసి 63 పరుగుల చివరి వికెట్ భాగస్వామ్యంతో జట్టును ఆదుకున్నారు.

## వాణిజ్యం


## క్షీణించిన విదేశీ మారకద్రవ్య నిల్వలు..

**ముంబై, ఆగస్టు 17:** విదేశీ మారకద్రవ్య నిల్వలు ఆల్‌టైమ్‌గరిష్టస్థాయి నుంచి భారీగా క్షీణించాయి. ఆగస్టు 9తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారక నిల్వలు 4.80బిలియన్ డాలర్లు తగ్గి 670.119 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది అంతకు ముందు వారంలో 675 బిలియన్ డాలర్ల చరిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకున్న విషయం విదితమే. బ్యాంకింగ్ రంగ నియంత్రణ సంస్థ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విదేశీ మారక నిల్వల వివరాలను ప్రకటించింది. దాని ప్రకారం ఆగస్టు9, 2024 నాటికి విదేశీ మారకనిల్వలు 4.80 బిలియన్ డాలర్లు తగ్గి 670.119 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మొదటి వారంలో విదేశీ మారక నిల్వలు 675 బిలియన్ల జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకోగా, తాజాగా తగ్గాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు కూడా ఈ కాలం లో 4.079 బిలియన్ డాలర్లు తగ్గి 587.96 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఆర్‌బిఐ బంగారం నిల్వ లు కూడా తగ్గి 860 మిలియన్ డాలర్లు తగ్గి 59.23 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

ఎస్‌డిఆర్ 121 మిలియన్ డాలర్లు పెరిగి 18.28 బిలి యన్ డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధిలో నిల్వలు 18 మిలియన్ డాలర్లు పెరిగి 2.63 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. విదేశీ మారకద్రవ్య నిల్వలు క్షీణించడానికి గత కారణా లను విశ్లేషకులు అంచనా వేశారు. ఇటీవలి కాలంలో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు భారతీయ స్టాక్ మార్కెట్లో భారీగా పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు.

## లగ్జరీ కార్ల అమ్మకాలు రయ్..రయ్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌లో సూపర్ లగ్జరీ కార్ల కొనుగోళ్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతుంది. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, వరుసగా మూడో సంవత్సరంలో కూడా ఇండియాలో ఈ కార్ల అమ్మకాలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. సూపర్ లగ్జరీ కార్ల ధరల రేంజ్ దాదాపు రూ.2.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఉంటుంది. ఈ విభాగంలో 2023లో వెయ్యి యూనిట్ల అమ్మకాలు జరగ్గా, ఈ సంవత్సరం గణాంకాలు 1,200 నుంచి రూ.1300 యూనిట్ల మధ్యకు చేరుకోవచ్చని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న డేటా ప్రకారం, లంబోర్ఘిని కార్లు ఇండియాలో ఎక్కువ అమ్మకాలను నమోదు చేశాయి. దీని మోడల్స్‌లో హురాకాన్, ఉరుస్, రెవెల్టో ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న డిమాండ్ మేరకు లంబోర్ఘిని కొత్త కార్ల బుకింగ్‌లు 2026 తర్వాత మాత్రమే డెలివరీ చేసే అవకాశం ఉంది. 2023లో లంబోర్ఘిని భారతదేశంలో 103 వాహనాలను విక్రయించింది. ఇది అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 12 శాతం పెరిగింది. ఈ యేడాది ఇది మరింత పెరుగుతుంది.



అదేవిధంగా ఫెరారీ, మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్‌లకు భారత మార్కెట్‌లో బలమైన డిమాండ్ ఉంది. మెర్సిడేస్ బెంజ్, ఆటో కంపెనీలకు చెందిన హై-ఎండ్ మోడల్‌లు ఒక సంవత్సరం వరకు వెయిటింగ్ పీరియడ్‌లను కలిగి ఉన్నాయి. వీటి ధరలు రూ.2.5 కోట్ల నుంచి రూ.4.55 కోట్ల వరకు ఉంటాయి.

## ఎస్‌బిఐ, పిఎన్‌బిలకు కర్ణాటక సర్కార్ గుడ్‌న్యూస్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రెండు అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకులు ఎస్‌బిఐ, పిఎన్‌బికి కర్ణాటక ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కొద్దిరోజుల క్రితం కర్ణాటక రాష్ట్రప్రభుత్వం రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులకు షాకిచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులబ్యాంకు ఖాతాలను ఎస్‌బిఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి వెంటనే రద్దు చేయాలని, ఇతర బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేయాలని స్పష్టం చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని 15 రోజుల పాటు వాయిదా వేసింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రతినిధులు ప్రభుత్వం సమావేశం అయ్యి కాస్త సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. అందుకే నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు తెలిసింది. ఎస్‌బిఐ, పిఎన్‌బిలపై నిషేధం విధిస్తూ జారీచేసిన సర్క్యులర్‌ను 15 రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. బ్యాన్ నిర్ణయం తర్వాత, రెండు ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులు తమతో లిఖితపూర్వక ప్రతిస్పందనలను దాఖలు చేశాయని, సమస్యను పరిష్కరించడానికి 15 రోజుల సమయం కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. దీంతో ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వాయిదా వేసింది. బ్యాంకు అభ్యర్థనను పరి గణనలోకి తీసుకున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 15 రోజుల పాటు సర్క్యులర్‌ను కొనసాగించాలని ఆర్థిక శాఖ అధి కారులకు ఆదేశాలు జారీచేశారు. కర్ణాటక ప్రభుత్వం 15 రోజుల సమయం పొందడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ ఆందోళనలను పరిష్కరించడానికి, ఈ విషయానికి పరిష్కారాన్ని కనుగొనడానికి రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులకు తగినంత సమయం లభిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌బిఐ, పిఎన్‌బి వారి అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాల నుంచి నిషేధం చాలని నిర్ణయించింది. అంతేకాకుండా రెండు ప్రధాన ప్రభుత్వ బ్యాంకుల్లో రాష్ట్ర ప్రభుత్వం డిపాజిట్లన్నింటినీ ఉపసంహరించుకోవాలని కూడా నిర్ణయం తీసుకుంది. ఆర్థిక మోసం కారణంగా రెండు ప్రభుత్వ బ్యాంకులతో తమ సంబంధాలన్నింటినీ రద్దు చేసుకుంటున్నట్లు కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఓ ప్రకటన చేసింది.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.